ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-1-2023 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 337, పేజీలు : 10+4 వెల : 6.50



హిమాచల్ అసెంబ్లీ స్పీకర్‌గా కుల్‌దీప్‌సింగ్ పఠానియా
రాజకీయాలకు కర్ణాటక మాజీ సీఎం ఎస్ఎం కృష్ణ గుడ్‌బై
5లో




అమిత్ షా విమానం

## అత్యవసర ల్యాండింగ్!

**న్యూఢిల్లీ, జనవరి 5:** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రయాణిస్తున్న విమానం అత్యవసరంగా ల్యాండైంది. త్రిపుర రాజధాని అగర్తలలోని మహారాజా బిర్ బిక్రమ్ విమానాశ్రయంలో ఇది ల్యాండ్ కావాల్సింది. అయితే దట్టమైన పొగమంచు కారణంగా దారి మళ్లించారు. అనంతరం గౌహతిలోని లోక్‌ప్రియ గోపినాథ్ బోర్డోలాయ్ విమానాశ్రయంలో క్షేమంగా దిగింది. ముందుగా నిర్ణయించుకున్న ప్రకారం, అమిత్ సా బుధవారం రాత్రి అగర్తల వెళ్లాల్సి ఉంది. రాత్రి పది గంటలకు ఆయన మహారాజా విమానాశ్రయానికి చేరుకోవాలనుకున్నారని, అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వడంతో దట్టమైన పొగమంచు కారణంగా అది సాధ్యపడలేదని పోలీసు ఉన్నతాధికారి ఒకరు మీడియాకు తెలిపారు. ఈ యేడాదిలో త్రిపుర ఎన్నికలు జరుగనున్నాయి. ప్రచారంలో భాగంగా గురువారం రెండు రథయాత్రలను అమిత్ షా ప్రారంభించాల్సి ఉండగా, కార్యక్రమం యథావిధిగా జరుగుతుందని ≫2

ఫాంహౌస్ కేసులో సింగిల్ జడ్జి తీర్పుపై

# సర్కార్ వాదనలు

సిట్ దర్యాప్తు చేస్తుంటే సిబిఐ దేనికి

సిఎం మీడియాకు వివరిస్తే తప్పేంటీ?

**కోర్టుకు సమర్పించిన తర్వాతే సిఎం చేతికి ఆధారాలు**

ఎమ్మెల్యేలకు ఎర కేసులో విచారణ షురూ

రిట్ అప్పీల్‌పై విచారణ నేటికి వాయిదా



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 5:** ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు అనుమతిచ్చేలా సింగిల్ జడ్జి తీర్పు ఉందని ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో హైకోర్టులో ప్రభుత్వం వాదనలు వినిపించింది. తమ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు జరిగిన కుట్రపై ముఖ్యమంత్రి మీడియా ద్వారా దేశ ప్రజలకు వివరిస్తే తప్పెలా అవుతుందని పేర్కొంది. ప్రజలకు వివరించేందుకు రాజకీయ పార్టీ నేతగా చేసిన ప్రయత్నమే తప్ప దర్యాప్తును ప్రభావితం చేయడం కాదని ప్రభుత్వంతరఫున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది దుశ్యంత్ దవే వాదించారు. కేవలం ముఖ్యమంత్రి మీడియా సమావేశాన్ని సాకుగా చూపి కేసులో సిబిఐకి అప్పగించడం సరికాదని, ప్రభుత్వాన్ని అస్థిర పరిచే కుట్రజరుగుతుంటే పార్టీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా ఆ విషయాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ఆయనపై ఉందని చెప్పారు. సింగిల్ బెంచ్ తీర్పుపై అప్పీలు దాఖలు చేయడంతో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారం నేతృత్వంలోని ధర్మాసనం ఎదుట గురువారం సుదీర్ఘ వాదనలు జరిగాయి. ఉదయం ప్రభుత్వం తరఫున దుష్యంత్ దవే వాదనలు వినిపించారు. సింగిల్ జడ్జి ఒకేవిషయాన్ని పరస్పరం విరుద్ధంగా ప్రస్తావించారని న్యాయస్థానానికి తెలిపారు. సిఎం మీడియా సమావేశం ఏర్పాటు చేయడాన్ని అర్థంచేసుకోగలమని అంటూనే స్వయంగా.. ముఖ్యమంత్రి వీడియోలను బహిర్గతం చేశారని ప్రస్తావించారని పేర్కొన్నారు. బిజెపి దేశంలో పలు రాష్ట్రాల్లో ప్రజాస్వామ్య ప్రభుత్వాలను కూల్చివేసిందని వాదించారు. సింగిల్ జడ్జీ పిటీషన్ పరిధి దాటి తీర్పునిచ్చారని చెప్పారు. సాక్ష్యాధారాలు కోర్టుకు సమర్పించిన తర్వాతే అవి సిఎం కెసిఆర్ చేతికి వెళ్లాయని కోర్టుకు విన్నవించారు. పైలెట్ రోహిత్‌రెడ్డి సాక్ష్యాలు, ఆధారాలను సిఎం కెసిఆర్‌కు ఇచ్చి ఉంటారని కోర్టుకు చెప్పారని అయితే అలా జరగలేదని దవే న్యాయమూర్తికి వివరించారు. కమ్యూనికేషన్ గ్యాప్ ≫2



విదేశీ వర్సిటీలకు అనుమతులు

## తప్పనిసరి

భారత్‌లో విదేశీ క్యాంపస్‌లకు యుజిసి మార్గదర్శకాలు

**న్యూఢిల్లీ, జనవరి 5:** విదేశీ యూనివర్సిటీలు భారత్‌లో తమ క్యాంపస్‌లను ఏర్పాటుచేయాలంటే యూనివర్సిటీగ్రాంట్స్ కమిషన్ అనుమతులు తప్పనిసరి చేసింది. ప్రాథమికంగా అనుమతులు పదేళ్లకు ఇస్తామని ప్యానెల్‌ఛైర్‌పర్సన్ ఎం జగదీశ్‌కుమార్ గురువారం ప్రకటించారు. విదేశీ యూనివర్సిటీలు క్యాంపస్‌లతోసహా దేశంలో ఏర్పాటుచేసుకోవచ్చని, అయితే కేవలం ఫుల్‌టైమ్ ప్రోగ్రామ్‌లు భౌతికవిధానంలో అమలుచేయాలని ఆన్‌లైన్ లేదా డిస్టెన్స్ విధానంలో అనుమతులు ఇవ్వబడవని స్పష్టంచేసారు. ఈ యూనివర్సిటీలు తమసొంత ప్రవేశవిధానం అమలుచేసుకోవచ్చని, అలాగే ఫీజుల వివరాల్లో యుజిసిజోక్యం ఉండదని కుమార్ వెల్లడించారు. ఇందుకు సంబంధించి ముసాయిదా నిబంధనలను ప్రకటించారు. అయితే ఉన్నత విద్యలో నాణ్యతను కూడా పాటించాలని లేనిపక్షంలో వాటికి అనుమతులపై ప్రభావం పడుతుందని విదేశాల్లో వాటిప్రధాన కేంద్రాల్లో ఎలాంటి నాణ్యతా విద్యా బోధన అమలువుతున్నదో అదేవిధానం ఇక్కడ కూడా అమలుకావాల్సి ఉంటుందని జగదీష్‌కుమార్ తెలిపారు. ఇక నిధులు, నిధుల సమీకరణకు సంబంధించి విదేశీ కరెన్సీ నిర్వహణ చట్టం నిబంధనలకు లోబడి విదేశీ నిధులు సమీకరణకు అనుమతులు ఉంటాయన్నారు. తుది విడత నిబంధనలను ఈ నెలాఖరుకు సిద్ధం అవుతాయని, ≫2



విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు

## వారానికే పేమెంట్

**బిల్లుల చెల్లింపులో పంపిణీ సంస్థలకు కండిషన్**

జెన్‌కోలకు ఆర్థిక ఇబ్బందుల నుండి ఊరట

పకడ్బందీగా అమలుకు కేంద్రం చర్యలు

డిస్కంలపై చూపనున్న తీవ్ర ప్రభావం

ఇప్పటికే రుణ భారంతో పంపిణీ సంస్థలు

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** పవర్ ఎక్స్ఛేంజ్‌లో విద్యుత్ కొనుగోలు చేస్తున్న విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) వాటికి సంబంధించిన బిల్లులను సంబంధిత ఉత్పత్తి సంస్థలు (జెన్‌కోలు)కు ఇక వారం వారం చెల్లించాలని కేంద్రం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఇందువల్ల విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు ఊర కలుగ నుండగా, అదే సమయంలో పంపిణీ సంస్థలపై మాత్రం తీవ్ర ప్రభావం చూపనుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. అధిక దిగుమతుల కారణంగా బొగ్గు వ్యయం పెరిగిన నేపథ్యంలో సరిపడినంత నిధులను అందుబాటులో ఉంచుకునేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా విద్యుత్ ఉత్పత్తి సంస్థలను కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అప్రమత్తం చేసింది. దీనికి సంబంధించిన పేమెంట్ వ్యవస్థలకు విద్యుత్ మంత్రిత్వ శాఖ ఇప్పటికే ఎలక్ట్రిసిటీ చట్టానికి సవరణ కూడాచేసినట్లు సమాచారం. ఈ నిర్ణయం వల్ల పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలైన డిస్కంలపై మరింత ఎక్కువ ఒత్తిడి పడనుంది. ఇప్పటికే భారీ రుణభారంతో డిస్కంలుసతమతమవుతున్నాయి. డిస్కంలు ≫2



ఫుడ్ ప్రాసెసింగ్‌లో

## రూ.10 వేల కోట్ల పెట్టుబడులు

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** ప్రస్తుత 2022-23 ఆర్థికసంవత్సరంలో తెలంగాణలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో స్థిర మూలధనం 10 వేల కోట్ల రూపాయలను దాటే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈమేరకు గురువారం ఒక ప్రకటనలో ఎనిమిదేళ్ల క్రితం ఈరంగంలో స్థిర మూలధనం 4,436 కోట్ల రూపాయలు ఉండగా, గత సంవత్సరం నాటికి ఇది 53 శాతం పెరిగి 6,812 కోట్ల రూపాయలకు చేరుకుందని తెలిపింది. ప్రస్తుతం ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లలో మరో 2,396 కోట్ల రూపాయల మేర పెట్టుబడుల ప్రక్రియ పురోగతిలో ఉందని వెల్లడించింది. 2,500 కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులతో పలు మెగా ప్రాజెక్టులు అండర్ ≫2

# తెలంగాణలో 'గోద్రెజ్ ఆగ్రోవెట్'

రూ.250కోట్లతో వంటనూనె శుద్ధి ప్లాంట్లు

ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో

వందలాది మందికి ఉపాధి

మంత్రి కెటిఆర్ సమక్షంలో ఒప్పందం

రైతులకోసం 10 గోద్రెజ్ సమాధాన్ సెంటర్లు



గురువారం మంత్రి కెటిఆర్‌తో సమావేశమైన గోద్రెజ్ ఆగ్రోవెట్ ప్రతినిధులు

**హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి వచ్చింది. గోద్రెజ్ ఆగ్రోవేట్ లిమిటెడ్ తెలంగాణ రాష్ట్రంలో రూ.250కోట్ల రూపాయలను పెటుట్బడిగా పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఈ పెట్టుబడితో అంతర్జాతీయ స్థాయి వంటనూనె ప్రాసెసింగ్ ప్లాంట్‌ని తెలంగాణలో ఏర్పాటు చేస్తామని గోద్రెజ్ ఆగ్రోవేస్ ప్రకటించింది. గురువారం గోద్రెజ్ ఆగ్రోవేట్ ఎండి బలరాం సింగ్ యాదవ్ ఆధ్వర్యంలో గోద్రెజ్ ప్రతినిధి బృందం మంత్రి కె.తారకరామారావుతో సమావేశమైంది. గంటలకి 30 టన్నుల సామర్థ్యంలో ఏర్పాటు చేసే ఈ ప్లాంట్‌ను తరువాత 60 టన్నులకు పెంచుకునే అవకాశం ఉంటుందని, ఈప్లాంట్‌ను ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేయనున్నట్లు గోద్రెజ్ ఆగ్రోవేట్ తెలిపింది. ఈ ప్లాంట్ ద్వారాఖమ్మంలో, ఖమ్మంపరిసర ప్రాంతాలలో సాగవుతున్న ఫామ్ ఆయిల్ పంట ఉత్పత్తులను ప్రాసెస్ చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాలసీలు అద్భుతంగా ఉన్నాయని గోద్రెజ్ తెలిపింది. తెలంగాణలో మరింత విస్తరించాలన్న ఆలోచనలతో సంస్థ ఉందని, ఈ మేరకు తమకు అనేక ప్రణాళికులు ఉన్నాయని ఈ సందర్భంగా బలరాం సింగ్ యాదవ్ మంత్రి కెటిఆర్‌కి తెలియజేశారు.

గోద్రెజ్ ఆగ్రోవేట్ కంపెనీ ఏర్పాటు చేస్తున్న ఈ ప్లాంట్ 2025-26 సంవత్సరంలో తన కార్యకలపాలను ప్రారంభిస్తుందన్నారు. ఈ ప్యాక్టరీకి కావాల్సిన విద్యుత్ అవసరాల కోసం ప్రత్యేకంగా కో జనరేషన్ ప్లాంట్‌ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ఫ్యాక్టరీ ఏర్పాటు పాటు 10గోద్రెజ్ సమాధాన్ సెంటర్‌లను ఫామ్‌ఆయిల్ రైతుల కోసం ఏర్పాటు చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. ప్రస్తుతం కంపెనీ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని 10 మండలాల్లో తమ కార్యకలాపాలున్నట్లు తెలిపింది. ఫామ్ అయిల్ సాగు చేస్తున్న రైతులకు అవసరమైన సలహాలు సూచనలను అందించేందుకు, సాటిలైట్, డ్రోన్ ట్రాకింగ్ లాంటి వినూత్నమైన టెక్నాలజీలు, మొబైల్‌యాప్‌లాంటి అధునాతన సౌకర్యాలను వినియోగించుకోనున్నట్లు తెలిపింది. తమ కంపెనీ నిర్వహించే ఫామ్ ఆయిల్ బిజినెస్ వల్ల ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలలో 250 మంది నేరుగా, మరో 500 మంది పరోక్షంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు తెలిపింది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయరంగానికి అత్యంత రపాధాన్యత ఇస్తుందని మంత్రి కెటిఆర్ కంపెనీ ఎండి బలరాం సింగ్ యాదవ్‌కు తెలిపారు. స్వయంగా సిఎం కెసిఆర్ వ్యవసాయం చేస్తున్న రైతని, రాష్ట్రంలోని రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు వ్యవసాయ రంగాన్ని బలోపేతం కోసం అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టారన్నారు. సాంప్రదాయక పంటలతో మాత్రమే కాకుండా వాణిజ్య పంటల సాగువైపు రైతులను మళ్లించేందుకు, తెలంగాణలో సుమారు 20లక్షల ఎకరాల్లో ఫామ్ ఆయిల్ సాగును చేయాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఫామ్ అయిల్ సాగు వల్ల వంటనేనెల దిగుమతి విషయంలో దేశం స్వాలంబన దిశగా ముందుకు పోయేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ రంగంలో ఉన్న అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఆయిల్ పామ్ సాగుపైన తమ ప్రభుత్వ ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు పోతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ ప్రయత్నాల ఫలితంగా రాష్ట్రాల్లో ఎల్లో రెవల్యూషన్ సాధ్యమవుతుందన్న నమ్మకం తమకు ఉందన్నారు. గోద్రెజ్‌సంస్థ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న ఆయిల్ ఫామ్ ప్రాసెసింగ్ ప్లాంట్ పెట్టుబడిని స్వాగతించిన మంత్రికెటిఆర్, తెలంగాణ రాష్ట్ర పామాయిల్ సాగు ప్రణాళికలను దృష్టిలో ఉంచుకుని ఈ రంగంలో మరిన్ని పెట్టుబడులను పెట్టాలన్నారు.

# కామారెడ్డిలో కదం తొక్కిన రైతన్న

మాస్టర్‌ప్లాన్‌పై రైతుల ఆగ్రహం

కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత

రైతులకు, పోలీసులకు గాయాలు

రైతు ఆత్మహత్యతో ఉద్రిక్తంగా మారిన నిరసన

**నేడు కామారెడ్డి బంద్‌కు పిలుపు**

అడ్లూరు పాలకవర్గం మూకుమ్మడి రాజీనామా

మాస్టర్‌ప్లాన్ సరికాదు: ఎమ్మెల్యే రఘునందన్‌రావు



కామారెడ్డిలో గురువారం ఆందోళన చేస్తున్న రైతులు

**కామారెడ్డి, జనవరి 5, ప్రభాతవార్త:** కామారెడ్డి మున్సిపాలిటీ అమలులోకి తీసుకువచ్చిన మాస్టర్‌ప్లాన్ రైతుల్లో ఆగ్రహాన్ని నింపింది. తాను మాస్టర్‌ప్లాన్ కారణంగా యువరైతు రాములు ఆత్మహత్య చేసుకోవడంతో ఒక్కసారిగా ఆందోళన ఉధృతరూపం దాల్చింది. గురువారం తెల్లవారు జామునుంచే పెద్ద సంఖ్యలో రైతులు కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు. గత నెల రోజులుగా ఇక్కడ ధర్నా చేస్తున్నప్పటికీ రైతు ఆత్మహత్యతో భారీ సంఖ్యలో రైతులు తరలివచ్చారు. ముందు జాగ్రత్తగా పోలీసులు బారికేడ్లు ఏర్పాటుచేసి బందోబస్తు నిర్వహించారు. అయితే మధ్యాహ్నం ఒంటిగంట తరువాత ఒక్కసారిగా రైతులు కలెక్టర్ కార్యాలయంలోకి దూసుకువెళ్లేందుకు ప్రయత్నించారు. వెంటనే పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. పెద్ద సంఖ్యలో రైతులు రావడంతో వారిని నిలువరించే అవకాశం లేకుండా పోయింది. దీనితో తోపులాట జరిగింది. కొందరు రైతులు పోలీసులను తప్పించుకుని గేటు, గోడ దూకి కలెక్టర్ కార్యాలయంలోకి దూసుకువెళ్లే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో ఒక్కసారిగా యుద్ధవాతావరణం నెలకొంది. కొందరు రైతులు కిందపడి పోయారు. ఈ ఘటనలో ఇద్దరు మహిళా రైతులు తీవ్రంగా గాయపడ్డారు. ఒక కానిస్టేబుల్‌కు గాయాలు అయ్యాయి. వెంటనే వీరిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ముందుగా రైతులు చర్చి గ్రౌండ్ నుంచి ర్యాలీని ప్రారంభించారు. రైతుల ధర్నాకు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందనరావు సంఘీభావం ప్రకటించి రైతులకు మద్దతుగా నిలిచారు. ధర్నాలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నెలరోజులనుంచి రైతులు ≫2



గొర్రెల పంపిణీ స్కీంలో నేరుగా

## నగదు బదలీ

**ఒక్కొక్కరికి రూ.1.58 లక్షలు**

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** తెలంగాణలో సర్కారీ గొర్రెల కొనుగోలుకు అర్హులైన లబ్ధిదారులకు నేరుగా నగదును బదిలీ చేయనుంది. గొర్రెల పంపిణీ కింద ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. గొర్రెల యూనిట్‌కు అయ్యే మొత్తం 1.58 లక్షల రూపాయలను లబ్ధిదారుని బ్యాంకు ఖాతాల్లో జమ చేయనుంది. గతంలో ప్రభుత్వమే గొర్రెలను కొనుగోలు చేసి వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేసేది. అయితే మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిబంధనలను మార్చింది. గొర్రెల పంపిణీ పథకానికి సంబంధించిన సొమ్మును ఉప ఎన్నికకు ముందు నల్లగొండ, భువనగిరి జిల్లాల్లో నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయడంపై ఓట్లు కోసమే మార్పులు చేసిందని అప్పట్లో ప్రతిపక్షాలు విమర్శలు చేశాయి. మళ్లీ తాజాగా ఇప్పుడు నల్లగొండ, భువనగిరిజిల్లాల్లో లబ్ధిదారుల ≫2

# సిబిఐ చేతికి హైకోర్టు ఆర్డర్ కాపీ

ఏ క్షణమైనా ఎఫ్ఐఆర్ నమోదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి5:** ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో కీలక పరిణామం చోటు చేసుకున్నట్లు సమాచారం. సింగిల్ జడ్జి ఇచ్చిన హైకోర్టు ఆర్డర్ కాపీ సిబిఐ చేతికి అందింది. దీంతో సిబిఐ ఏ క్షణమైనా ఎఫ్ఐఆర్ నమోదు చేయవచ్చు. సింగిల్ బెంచ్ ఆర్డర్ కాపీని సిబిఐ న్యాయ నిపుణులు పరిశీలిస్తున్నారు. ఏ సెక్షన్స్ కింద కేసులు నమోదు చేయాలన్న అంశంపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. నేడో రేపో ఈ కేసులో సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసే అవకాశం ఉంది. మరోవైపు ఈ కేసును సిబిఐకి బదిలీ చేసిన సింగిల్ బెంచ్ ఆర్డర్‌పై స్టే ఇచ్చేందుకు హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ నిరాకరించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వాలని దుష్యంత్ దవే కోరాగా శుక్రవారం నాటి విచారణ ఇంకా ఉందని ధర్మాసనం పేర్కొంది. స్టేపై ఎలాంటి నిర్ణయం ప్రకటించలేదు. మెయినాబాద్ పోలీస్ స్టేషన్ ఎఫ్ఐఆర్‌ను హైకోర్టుకు బదిలీ చేసింది. క్రైం నెంబర్ 455/2022 ఆధారంగా సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదు చేయనుంది. మరోవైపు సింగిల్ బెంచ్ ఆర్డర్ కాపీని న్యాయనిపుణులు పరిశీలిస్తున్నారు. ఇటీవలే ఈ కేసులో హైకోర్టు ఆర్డర్ కాపీ బయటకు వచ్చింది. 26 కేసుల జడ్జిమెంట్లను కోట్ చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. కేసు సిబిఐకి ఇవ్వడానికి 45 అంశాలను హైకోర్టు ప్రస్తావించింది. సిఎం కెసిఆర్ ప్రెస్ మీట్‌ను కూడా హైకోర్టు ఆర్డర్‌లో చేర్చింది. సిట్ ఉనికినిధర్మాసనం ప్రశ్నించింది. దర్యాప్తు సంస్థ తన పరిధి దాటి వ్యవహరించిందని హైకోర్టు అభిప్రాయపడింది. కోర్టుకుఇవ్వాల్సిన డాక్యుమెంట్లను పబ్లిక్ చేశారని హైకోర్టు సింగిల్ బెంచ్ మండిపడింది. కెసిఆర్ సాక్ష్యాలు ఎవరిచ్చారో చెప్పడంలో సిట్ విఫలమైందని చెబుతూ దర్యాప్తు సమాచారం కెసిఆర్‌కు చేరవేతపై అభ్యంతరం వ్యక్తం చేసింది. సిట్ దర్యాప్తు సక్రమంగా జరిగినట్లు అనిపించట్లేదని తేల్చి చెప్పింది. సిట్ చేసిన దర్యాప్తును రద్దు చేసింది. ఎఫ్ఐఆర్ 455/2022ను సిబిఐకి బదిలీ చేసింది.


జాతీయ స్థాయిలో మూడు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు తెలంగాణకే
3లో



అండమాన్ నికోబార్ పర్యటనకు వచ్చిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌కు గురువారం పోర్ట్‌బ్లయర్‌లో స్వాగతం పలుకుతున్న రక్షణ శాఖ అధికారులు

# మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యం

## హైదరాబాద్ నగరంలో పుట్‌పాత్‌ల విస్తరణ ప్రణాళికలపై అధికారులతో మంత్రి కెటిఆర్ సమావేశం

**హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో పుట్‌పాత్‌ల నిర్మాణం, విస్తరణ ప్రణాళికల రూపకల్పనకు సంబందించి నగర పోలీసు అధికారులతో పాటు జిహెచ్‌ఎంసి, సంబంధిత ఇతర శాఖల అధికారులతో పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు సమీక్షా సమావేశం నిర్వహించారు. రోజురోజుకు అభివృద్దిలో దూసుకుపోతున్న హైదరాబాద్ లాంటి నగరాల్లో పాదచారులకు రక్షణ కల్పించడం, పుట్‌పాత్‌ల నిర్మాణం, రహదారుల విస్తరణ లాంటి సవాళ్లు నిత్యం ఎదురవుతూనే ఉన్నాయని మంత్రి కెటిఆర్ అన్నారు. ఎప్పటికప్పుడు నూతన ప్రణాళికలను అమలు చేయడంతోనే ఈ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి నగరంలో రహదారుల విస్తరణ,నూతన మౌలిక వసతుల కల్పన, పుట్‌పాత్‌ల నిర్మాణం వంటి కార్యక్రమాలకి అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని మంత్రి తెలిపారు. నగరంలో అనేక చోట్ల కొత్తగా ఫ్లైఓవర్లు, ఇతర ప్రాంతాలలో రహదారులనిర్మాణాలు పూర్తయిన నేపథ్యంలో వాటికి అనుబంధంగా ప్రస్తుతం ఉన్న రహదారులపైన పుట్‌పాత్‌ల నిర్మాణాన్ని కొనసాగిస్తూ పాదచారుల నడకకు మరింత అవకాశం కల్పించేలా తీసుకోవాల్సిన చర్యలపై తన అభిప్రాయాలను మంత్రి తెలిపారు. హైదరాబాద్ నగరంలో వాహనాల సంఖ్య కొన్ని సంవత్సరాలుగా అనేక రెట్లు పెరిగిందని ఫలితంగా రహదారులపై భారీగా ట్రాఫిక్ ఏర్పడిందన్నారు. ప్రజలకు అనువైన ప్రజా రవాణా వ్యవస్థనుబలోపేతం చేయడం ద్వారానే ఈ సవాల్‌ని ఎదుర్కొవడం సాధ్యమవుతుందన్నారు. తక్కువ దూరాలకు వాహనాలకు ఉపయోగించాల్సిన అవసరం లేకుండా నడక, సైకిల్ వంటి పద్ధతులను కొన్ని నగరాల్లో ప్రపంచ వ్యాప్తంగా ఉపయోగిస్తున్నారన్నారు.

పాదచారుల రక్షణ కోసం పోలీసు, ట్రాఫిక్ సిబ్బంది అందించాల్సిన సహకారంతో పాటు నగరంలో ఏర్పాటు చేసిన సైక్లింగ్ ట్రాక్‌లు, నూతన ప్రాంతాలలో సైక్లింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. నగరంలో ఇప్పటికే 60 జంక్షన్లను జిహెచ్‌ఎంసి అభివృద్ధి చేస్తుందన్నారు. పాదచారులే ప్రధాన కేంద్రంగా దాదాపు 12 జంక్షన్లలో మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు మంత్రి కెటిఆర్‌కి జిహెచ్‌ఎంసి అధికారులు ఈ సమావేశంలో వివరించారు. కుకట్‌పల్లి, సోమాజిగూడ, పంజాగుట్ట, కొత్తపేట, హబ్సిగూడ, ఖైరతాబాద్ వంటి అనేక ప్రాంతాల్లో నూతనంగా జంక్షన్లను అభివృద్ధి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# గొర్రెల పంపిణీ స్కీంలో నేరుగా నగదు బదలీ

>> బ్యాంకు ఖాతాల్లో గొర్రెల కొనుగోలుకు నిధులు విడుదల చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా త్వరలో 4,699 మందిలబ్ధిదారులకు ఒక్కొక్కరికి 1.58 లక్షల రూపాయల చొప్పున రానున్న పదిహేను రోజుల్లో జమ చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు 8

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి5:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 8 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,392పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 5093 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. గురువారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో8 మందికి కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# తెలంగాణలో మొత్తం 2,99,92,941 మంది ఓటర్లు

## పురుష ఓటర్లు 1,50,48,250, మహిళా ఓటర్లు 1,49,24,718

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి5:** తెలంగాణ తుది ఓటర్ల జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈసీ వెల్లడించిన వివరాల ప్రకారం.. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 2,99,92,941కి చేరింది. ఇందులో 1,50,48,250 పురుష ఓటర్లు ఉండగా, 1,49,24,718 మహిళా ఓటర్లు ఉన్నారు. రాష్ట్రం మొత్తంగా 1,951 థర్డ్ జెండర్ ఓటర్లు, 15,282 సర్వీసు ఓటర్లు ఉన్నట్టుగా వెల్లడించింది. 18 నుంచి 19 ఏళ్ల వయస్సు మధ్య 2,78,650 ఓటర్లు ఉన్నారు. ఓటర్ల తుది జాబితా ప్రకారం హైదరాబాద్ జిల్లాలో ఓటర్ల సంఖ్య 42,15,456కి చేరింది. రంగారెడ్డి జిల్లాలో ఓటర్ల సంఖ్య 31,08,068కి చేరింది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 25,24,951 మంది ఓటర్లు ఉన్నారు. అత్యధికంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 6,44,072 మంది ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. 1,42,813 మంది ఓటర్లతో అత్యల్ప ఓటర్లు ఉన్న నియోజకవర్గంగా భద్రాచలం నిలిచింది. ప్రతి ఏటా ఓటర్ల జాబితా సవరణ తర్వాత జనవరి నెలలో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను ప్రకటిస్తుంది. అందులో భాగంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ గురువారం ఓటర్ల జాబితాను విడుదల చేశారు.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:05/01/23

DAY - SINGAM SERIES Dr No:168
1st Prize Rs.100000/- 482925
2nd Prize Rs.7000/- 64594
3rd Prize Rs.3500/-
05242 07171 08533 32902 44073
45774 76314 84413 90285 99118
4th Prize Rs.200/-
0805 1729 2366 3298 4350 5430 6396
6920 8824 9874
5th Prize Rs.100/-
0269 0855 1489 1984 3819 4100 4839
7375 7395 9693
6th Prize Rs.50/-
0069 1396 3029 4539 6284 7446 8731
0110 1495 3106 4574 6358 7461 8878
0309 1542 3152 4637 6470 7491 8997
0333 1653 3205 4760 6497 7648 9265
0381 1767 3231 5099 6557 7748 9342
0388 1814 3252 5103 6573 7845 9346
0405 1894 3295 5113 6783 8069 9661
0484 2162 3434 5119 6803 8300 9694
0608 2205 3563 5497 6812 8391 9804
0691 2529 3618 5727 6858 8424 9918
0816 2667 3801 5745 6990 8510
0934 2693 3915 6056 7157 8561
1100 2700 3966 6211 7158 8618
1142 2813 4033 6229 7288 8632
1260 2858 4101 6272 7376 8676

DAY - KUIL SERIES Dr No:168
1st Prize Rs.100000/- 928564
2nd Prize Rs.7000/- 46939
3rd Prize Rs.3500/-
15544 16136 16552 34775 37329
54299 61733 65335 68082 94109
4th Prize Rs.200/-
0034 0432 0459 0529 2196 5525 7804
8517 9140 9356
5th Prize Rs.100/-
1112 2079 3314 4012 5558 6091 7054
7779 8113 9199
6th Prize Rs.50/-
0060 1376 3039 4810 6108 7425 8885
0079 1636 3059 4863 6139 7467 9078
0168 1749 3136 5013 6245 7494 9088
0187 1974 3158 5020 6271 7527 9102
0242 2233 3247 5146 6644 7833 9646
0558 2249 3254 5214 6647 7839 9728
0564 2253 3383 5315 6659 7965 9773
0696 2404 3437 5328 6693 8002 9776
0821 2485 3882 5447 6886 8159 9805
0847 2546 3989 5507 6898 8337 9921
0879 2591 4107 5585 7064 8606
0985 2634 4158 5697 7121 8716
1016 2784 4172 5826 7157 8811
1062 2792 4181 5884 7290 8830
1314 2923 4258 5977 7390 8852

### ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:05/01/23

DAY - ROSA SERIES Dr No:168
1st Prize Rs.100000/- 546273
2nd Prize Rs.7000/- 99388
3rd Prize Rs.3500/-
01215 26076 28065 42951 55500
65812 69043 69466 71223 82810
4th Prize Rs.200/-
0216 0495 1615 3807 5194 5219 5642
5850 7895 9244
5th Prize Rs.100/-
0982 2080 2557 3727 4247 5100 6399
7375 8503 8536
6th Prize Rs.50/-
0005 1338 2197 3234 5332 7073 9173
0090 1368 2224 3259 5431 7199 9345
0204 1424 2292 3489 5456 7202 9445
0265 1500 2519 3611 5650 7221 9680
0302 1539 2527 3872 5675 7298 9742
0585 1594 2528 3963 5851 7409 9840
0592 1668 2608 3999 5996 7512 9867
0781 1707 2681 4060 6003 7528 9873
0824 1747 2700 4230 6032 7822 9943
0861 1862 2788 4371 6324 8527 9960
1062 1897 2852 4464 6325 8890
1109 1898 2983 4537 6510 8892
1176 1910 3027 4653 6815 9009
1279 2040 3035 5029 6954 9036
1335 2054 3136 5075 7013 9104

DAY - DEER SERIES Dr No:168
1st Prize Rs.100000/- 459189
2nd Prize Rs.7000/- 39009
3rd Prize Rs.3500/-
17356 31156 34682 40542 54706
78292 78762 82895 87842 95458
4th Prize Rs.200/-
1635 2008 2961 3330 5822 6682 6771
8123 9219 9753
5th Prize Rs.100/-
0426 2371 2845 3633 4157 6930 8250
8469 9188 9517
6th Prize Rs.50/-
0088 1668 3068 4768 6549 8163 9522
0166 1721 3245 4816 6600 8280 9668
0247 1723 3247 5245 6605 8449 9695
0333 1779 3425 5388 6652 8479 9752
0540 2050 3450 5413 7109 8573 9810
0563 2115 3456 5433 7125 8601 9857
0673 2145 3590 5438 7161 8746 9917
0742 2389 3670 5514 7194 8852 9967
0744 2398 3695 5677 7381 8902 9973
0874 2400 3778 5681 7567 8942 9978
0938 2442 3855 5708 7715 9330
0966 2468 3887 5800 7720 9449
1428 2605 4064 5957 7737 9462
1526 2649 4065 6273 7784 9487
1652 2754 4219 6502 8127 9510

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:05/01/23

DAY - THANGAM SERIES Dr No:168
1st Prize Rs.100000/- 127841
2nd Prize Rs.7000/- 96290
3rd Prize Rs.3500/-
02457 19374 28542 32947 33597
35806 61085 62543 62826 97494
4th Prize Rs.200/-
0024 0854 1062 2611 3543 4048 4113
5384 6102 7551
5th Prize Rs.100/-
2177 2600 2945 2952 3264 3629 7850
8374 9117 9388
6th Prize Rs.50/-
0008 1340 2818 4849 6241 7963 9277
0109 1433 2883 4911 6271 8020 9368
0218 1520 2995 5103 6426 8034 9451
0223 1537 3163 5209 6482 8056 9458
0245 1881 3395 5221 6574 8058 9588
0267 1932 3527 5506 6619 8545 9640
0383 1971 4123 5525 6738 8604 9671
0538 2063 4160 5555 6754 8638 9708
0643 2078 4219 5577 7231 8653 9733
0819 2116 4225 5734 7395 8658 9790
1020 2314 4355 5757 7464 8724
1026 2495 4435 5931 7523 8929
1104 2528 4492 5932 7559 9019
1130 2670 4668 5943 7669 9023
1321 2809 4846 6113 7686 9169

DAY - VAIRAM SERIES Dr No:27
1st Prize Rs.50000/- 358632
2nd Prize Rs.7000/- 27961
3rd Prize Rs.3500/-
02556 02962 03617 50057 81525
84136 85778 87888 95633 98052
4th Prize Rs.200/-
0303 1502 3196 4888 5142 6598 7248
8469 8935 9262
5th Prize Rs.100/-
0008 0112 1021 1702 2282 2411 7349
7687 8794 8832
6th Prize Rs.50/-
0017 1768 3271 4695 5943 7942 9104
0070 1885 3281 4826 6035 8065 9205
0179 1929 3651 4938 6072 8073 9260
0248 1995 3681 4943 6250 8194 9355
0338 2028 4014 4980 6622 8227 9451
0436 2070 4058 4990 6668 8325 9536
0499 2152 4072 5104 6861 8362 9619
0753 2359 4081 5132 6887 8366 9675
0839 2404 4149 5143 6913 8372 9709
0900 2446 4269 5188 7091 8429 9774
0909 2713 4289 5269 7110 8720
1135 2720 4393 5272 7499 8744
1386 2929 4496 5349 7553 8820
1424 2933 4499 5522 7763 8968
1586 3112 4636 5727 7880 9092

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:05/01/23

DAY - NALLANERAM SERIES Dr No:168
1st Prize Rs.50000/- 475146
2nd Prize Rs.7000/- 98047
3rd Prize Rs.3500/-
05111 10310 50431 58921 60881
63402 64891 66864 84575 84979
4th Prize Rs.200/-
0788 1871 2579 4548 7250 7533 7675
8158 8504 8793
5th Prize Rs.100/-
1767 1846 2296 3873 4809 5988 7313
7764 8616 9032
6th Prize Rs.50/-
0021 1628 3414 4603 6223 7381 8980
0059 1878 3580 4701 6458 7587 9199
0204 2075 3632 4925 6486 7753 9248
0337 2085 3634 4961 6624 7759 9357
0498 2199 3861 5071 6729 8071 9426
0585 2208 3888 5145 6831 8103 9428
1010 2640 3927 5191 6849 8278 9541
1035 2766 4141 5216 6992 8288 9610
1114 2803 4204 5512 6999 8324 9692
1154 3023 4272 5653 7017 8362 9731
1374 3030 4295 5814 7064 8365
1494 3085 4327 5893 7101 8404
1584 3103 4344 6009 7208 8499
1599 3177 4389 6085 7216 8622
1607 3188 4576 6216 7292 8719

DAY - MANI SERIES Dr No:27
1st Prize Rs.50000/- 783685
2nd Prize Rs.7000/- 32005
3rd Prize Rs.3500/-
33296 36197 42177 45817 50788
55348 68266 77833 79936 90823
4th Prize Rs.200/-
0040 0831 1541 2977 3433 4111 4977
6230 8377 9689
5th Prize Rs.100/-
0784 0820 4262 7043 7241 8036 8077
8304 8599 9600
6th Prize Rs.50/-
0120 2376 3760 4702 6415 7447 8746
0219 2491 3788 4710 6529 7530 8834
0246 2571 3903 4794 6566 7651 8945
0341 2650 3926 5193 6598 7652 9090
0536 2870 4066 5272 6620 7675 9185
0840 2976 4183 5359 6774 7795 9229
1003 3039 4309 5509 6807 7824 9736
1210 3043 4321 5685 6839 7857 9860
1236 3245 4383 5835 6925 7898 9874
1307 3498 4389 5858 6990 8004 9957
1451 3542 4409 6070 7034 8172
1598 3580 4467 6235 7039 8273
1863 3588 4550 6352 7042 8314
2078 3625 4620 6375 7267 8363
2280 3701 4646 6404 7323 8587

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:05/01/23

DAY - KUMARAN SERIES Dr No:168
1st Prize Rs.50000/- 165727
2nd Prize Rs.7000/- 57600
3rd Prize Rs.3500/-
07336 09783 14933 28187 35723
42528 56568 60423 78744 79990
4th Prize Rs.200/-
2208 3102 4287 5437 5446 5982 6563
8667 9050 9138
5th Prize Rs.100/-
0662 1195 2714 2773 3396 3681 5545
6213 7345 8226
6th Prize Rs.50/-
0023 1773 3368 4753 6152 7230 8447
0087 1897 3426 4872 6236 7382 8490
0217 1969 3447 5197 6372 7473 8856
0222 2001 3696 5285 6409 7476 9265
0231 2031 3823 5403 6439 7480 9353
0277 2079 3922 5621 6539 7500 9416
0538 2267 4133 5735 6544 7534 9571
0906 2417 4168 5785 6548 7686 9602
0995 2604 4312 5806 6654 7747 9714
1067 2765 4334 5852 6661 7751 9751
1076 2937 4347 5912 6886 7767
1161 2999 4365 5966 6899 7837
1249 3017 4426 6078 6960 8070
1444 3241 4554 6079 7114 8172
1463 3366 4609 6127 7123 8307

DAY - VISHNU SERIES Dr No:168
1st Prize Rs.50000/- 853240
2nd Prize Rs.7000/- 46559
3rd Prize Rs.3500/-
06172 17551 28159 53186 71680
74439 75764 76522 77757 85368
4th Prize Rs.200/-
1199 1364 2029 3008 4819 5783 7029
7694 9254 9950
5th Prize Rs.100/-
0052 0322 2114 2147 4496 6048 6428
7213 8148 8845
6th Prize Rs.50/-
0159 1613 3090 4399 6030 8009 9156
0194 1687 3096 4473 6197 8077 9366
0255 1690 3359 4582 6230 8116 9502
0272 1726 3381 4763 6423 8161 9559
0356 1750 3445 4801 6507 8219 9678
0377 1769 3497 4853 6612 8515 9753
0383 1816 3710 4906 6739 8531 9890
0678 1990 3726 4913 6834 8536 9925
0732 2113 3847 5035 7142 8538 9942
1048 2359 3852 5745 7348 8658 9984
1123 2582 4036 5802 7450 8684
1177 2666 4068 5964 7589 8884
1240 2720 4079 5976 7668 8943
1289 2833 4330 6007 7778 9022
1300 2968 4367 6023 7826 9102

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:05/01/23

SWARNALAXMI SERIES Dr No:168
1st Prize Rs.50000/- 347143
2nd Prize Rs.7000/- 71867
3rd Prize Rs.3500/-
14723 25322 36135 36511 47620
58335 69119 71343 82708 93415
4th Prize Rs.200/-
0435 2520 2789 4441 5506 5666 6656
6869 6955 9588
5th Prize Rs.100/-
1833 1944 3057 3269 3418 5135 5581
5850 6718 8117
6th Prize Rs.50/-
0063 1347 3642 5149 6516 7820 9232
0096 1409 3774 5162 6623 8181 9254
0141 1461 3847 5210 6670 8252 9422
0247 1779 3905 5297 6713 8286 9442
0294 1919 3914 5456 6943 8536 9541
0352 2666 3992 5753 7033 8566 9574
0488 2830 4036 5764 7077 8611 9620
0520 2842 4191 5924 7092 8711 9711
0556 3089 4254 5954 7114 8782 9963
0645 3282 4419 6164 7178 8804 9993
0916 3314 4516 6240 7299 8854
0918 3341 4637 6251 7327 8911
1055 3365 4715 6325 7379 9088
1115 3440 4892 6385 7408 9122
1137 3610 5136 6396 7547 9203

DAY - LION SERIES Dr No:27
1st Prize Rs.50000/- 135619
2nd Prize Rs.7000/- 81708
3rd Prize Rs.3500/-
13362 24277 24935 35839 46768
57312 68454 79760 81444 92230
4th Prize Rs.200/-
3128 3406 4069 4134 5403 5841 6893
8346 8611 8715
5th Prize Rs.100/-
0005 1097 1292 1610 2272 3426 4696
5618 6331 7584
6th Prize Rs.50/-
0091 1482 2304 4468 5842 7331 8927
0123 1734 2415 4558 5931 7372 8934
0165 1753 2644 4921 5953 7404 9120
0446 1838 2748 4949 5982 7758 9353
0565 1854 3232 5054 6030 7764 9426
0619 1886 3448 5099 6075 7857 9480
0718 1918 3619 5102 6167 7896 9771
0840 1991 3621 5127 6222 8029 9837
0907 2005 3669 5217 6313 8199 9919
0934 2052 3731 5285 6321 8272 9972
1007 2121 3994 5370 6410 8342
1246 2127 4256 5591 6646 8588
1418 2195 4272 5771 6810 8619
1446 2214 4305 5834 6844 8645
1463 2244 4417 5838 6846 8811

# కామారెడ్డిలో కదం తొక్కిన రైతన్న

>> రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వభూములు, వ్యవసాయానికి పనికిరాని భూములు మాత్రమే పరిశ్రమలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.. కాగా రైతు రాములు మృతికి నిరసనగా అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామపంచాయితీ పాలకవర్గం మూకుమ్మడి రాజీనామాలు చేశారు. సదాశివనగర్ మండలం అడ్లూరి ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన పయ్యావుల రాములు (40)కు కామారెడ్డి పట్టణ శివారులో సుమారు మూడు ఎకరాల సాగుభూమి ఉంది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాములు ఈ భూమిని గతంలోనే అమ్మకానికి పెట్టాడు. మున్సిపల్ నూతన మాస్టర్‌ప్లాన్ ప్రతిపాదనల్లో ఆయన భూమిని పారిశ్రామికవాడలో చేర్చడం వివాదం మొదలైంది. దీనితో రాములు ఆత్మహత్య చేసుకుంటూ తన చావుకు మాస్టర్‌ప్లాన్ కారణమని పేర్కొన్నాడు. రాములు భూమితో పాటు పెద్దసంఖ్యలో రైతుల భూములను కామారెడ్డి మున్సిపాలిటీ మాస్టర్‌ప్లాన్‌లో చేర్చింది. పంటచేలను మాస్టర్‌ప్లాన్‌లో చేర్చడంతో రైతులు నెల రోజుల నుంచి ఆందోళన చేస్తున్నారు. చివరకు రాములు మృతితో నిరసన ప్రదర్శనలు ఉద్యమంరూపంలో మారాయి. మాస్టర్ ప్లాన్ రద్దు చేసి రైతుల భూములను తిరిగి అప్పగించే వరకు ఉద్యమిస్తామని రైతులు ప్రకటించారు. గురువారం ఘటనతో కామారెడ్డి పట్టణంలో ఉద్రిక్త వాతావరణ కొనసాగుతోంది. శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పోలీసు బలగాలను తరలించారు.

# అమిత్ షా విమానం అత్యవసర ల్యాండింగ్!

>> పార్టీ వర్గాలు వెల్లడించాయి. దేశ రాజధాని న్యూఢిల్లీలో చలి గుప్పిట్లో చిక్కుకుంది. గురువారం ఉష్ణోగ్రతలు అత్యంత కనిష్టానికి పడిపోయాయి. ఈ సీజన్‌లో ఉష్ణోగ్రత అత్యల్పంగా మూడు డిగ్రీలకు తగ్గిపోవడంతో రాజధాని వాసులు ఇళ్లకే పరిమితమయ్యారు. పొగమంచు కారణంగా ఎదురుగా ఏమి వస్తున్నాయో కనపడకపోవడంతో వాహనదారులు కూడా తమ వాహనాలను బయటకు తీయలేదు. మరో వారంరోజులపాటు పరిస్థితి ఇలాగేకొనసాగుతుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. పొగమంచుతో పాటుకాలుష్యం గుప్పిట చిక్కుకున్న తమను కాపాడేవాడు లేడా అంటూ దిక్కుతోచని స్థితిలో పడిపోయారు.

# ఫుడ్ ప్రాసెసింగ్‌లో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు

>> ఇంప్లిమెంటేషన్‌లో ఉన్నాయని వివరించింది. ఈ రంగంలో నాలుగేళ్లలో 2,140 యూనిట్ల ద్వారా 2,376 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టడం వల్ల 29,841 మందికి ఉద్యోగాలు లభించాయని వెల్లడించింది. ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తులకు విలువను జోడించి రైతులను బలోపేతం చేయడమే ప్రధాన ఉద్దేశ్యంగా 2021లో పాలసీని ప్రకటించడమే కాకుండాస్పెషల్ ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ ఏర్పాటు చేయడం జరిగినట్లు పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా 7,150 ఎకరాలోలన 21 ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లను ఏర్పాటు చేశామని తెలియచేసింది. నవంబరుకు 2,396 కోట్ల రూపాయల పెట్టుబడికిగాను 1,496 దరఖాస్తులు రాగా, 1,031 దరఖాస్తులకు కేటాయింపు ఉత్తర్వులను జారీ చేయడమైందని చెప్పింది. రైస్‌మిల్లులు, ఎథనాల్, డెయిరీ, ఆయిల్ ప్రాసెసింగ్ యూనిట్లలో ఎక్కువ పెట్టుబడులు వచ్చాయని పేర్కొంది. కాగా 10 లక్షల రూపాయల వరకూ ప్రోత్సాహక గ్రాంటు కింద తోడ్పాటునిస్తున్నట్లు తెలిపింది. నవంబర్ నాటికి 834 మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరయ్యాయని వెల్లడించింది. వీటితో పాటు మరో 3,132 దరఖాస్తుల అనుమతుల మంజూరు ప్రాసెస్‌లో ఉన్నట్లు ప్రభుత్వం తెలియచేసింది.

# సింగిల్ జడ్జి తీర్పుపై ప్రభుత్వ వాదనలు

>> కారణంగా కోర్టుకు సరైన సమచారం అందించలేకపోయారని చెప్పారు. సిఎం ప్రెస్ మీట్‌కు ముందే ఆ వీడియోలు పబ్లిక్ డొమైన్‌లోకి వచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. లంచ్ బ్రేక్ అనంతరం రోహిత్‌రెడ్డి తరఫున గండ్ర మోహన్‌రావు వాదనలు వినిపించారు. బిజెపిలో చేరకపోతే సిబిఐ,ఈడీని ప్రయోగిస్తామని నిందితులు ముందే హెచ్చరించారని పేర్కొన్నారు. తన క్లయింట్‌కు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండానే కింది కోర్టు తీర్పు ఇచ్చిందని ధర్మాసనానికి తెలిపారు. ఈ కేసుకు సంబంధించ సిట్ దర్యాప్తు కొనసాగుతుండగా... దాన్ని రద్దు చేసి సిబిఐకి అప్పగించడం సరికాదని అన్నారు. రామచంద్ర భారతి, సింహయాజీ, నందకుమార్ తరఫు మాజీ అడ్వకేట్ జనరల్ డీవీ సీతారామ్మూర్తి వాదనలు వినిపించారు. ధర్మాసనం వద్ద అప్పీలు విచారణకు అర్హం కాదని, రిట్ అప్పీల్ పిటీషన్ అసలు మెయింటేనబుల్ కాదని కోర్టుకు తెలిపారు. క్రిమినల్ రివిజన్ పిటీషన్‌పై రిట్ ఆప్పీల్‌కు అవకాశం లేదన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ రివిజన్ పిటీషన్‌పై సుప్రీంకోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రహస్యంగా చిత్రీకరించినట్లు చెబుతున్న వీడియోలు పబ్లిక్ డొమైన్‌లో పెట్టడం నిందితులకు చట్టపరంగా నష్టం కలిగించే అంశమేనని వాదించారు. ఫాంహౌస్ కేసుకు సంబంధించి సింగిల్ జడ్జి తీర్పుపై ప్రభుత్వ అప్పీలుపై శుక్రవారం కూడా వాదనలు కొనసాగనున్నాయి.




ఈశాన్య రాష్ట్రాల్లో కేంద్ర కేబినెట్ ఆమోదించిన ప్రాజెక్టులను న్యూఢిల్లీలో గురువారం వివరిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

# 1.25 లక్షల మంది భారతీయ విద్యార్థులకు అమెరికా వీసాలు

**వాషింగ్టన్, జనవరి 5:** భారతీయుల వీసా సమస్యలను పరిష్కరించేందుకు, ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్ వెయిటింగ్ సమయాన్ని తగ్గించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని అమెరికా తెలిపింది. గత కొన్నేళ్లతో పోలిస్తే 2022లో భారత విద్యార్థులకు అత్యదికంగా వీసాలు జారీచేసినట్లు వెల్లడించింది. ఈ మేరకు అమెరికా విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి మీడియాతో తెలిపారు. భారత్‌తో పాటు కొన్ని దేశాల్లో అమెరికా వీసాల కోసం దరఖాస్తులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండడం ఆందోళకరంగా మారింది. దీనిపై మాట్లాడుతూ పెండింగ్ వీసాలను పరిష్కరించి, ఇంటర్వ్యూ వెయిటింగ్ సమయాన్ని తగ్గించడమే మా ప్రథమ ప్రాధాన్యం. దీని కోసం అమెరికా విదేశాంగ శాఖ అన్ని చర్యలు తీసుకుంటోంది. ఇప్పుడు చాలా దేశాల్లో కొవిడ్ ఆంక్షలను సరళీకరించారు.

దీంతో అమెరికా వీసాలకు డిమాండ్ పెరిగింది. అయితే సిబ్బంది కొరత, ఇతరత్రా సవాళ్ల కారణంగా కొంతకాలంగా వీసాల జారీ ప్రక్రియ నెమ్మదించింది. దాన్ని అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నాం. వీసాల జారీ కోసం కొత్త ఉద్యోగులను నియమించుకుంటున్నాం. ఇప్పుడు వీసా జారీల ప్రక్రియ కొంత పుంజుకుందని, యేడాదిలోగా కొవిడ్ ముందు నాటి స్థితికి చేరకుంటుంది అని వెల్లడించారు. ఇక 2022లో 1,25,000 మంది భారతీయ విద్యార్థులకు వీసాలు జారీచేసినట్లు కూడా తెలిపారు. 2016 తర్వాత ఒక యేడాదిలో భారత్‌కు అత్యధిక స్టూడెంట్ వీసాలు జారీచేయడం మళ్లీ ఇప్పుడే అని తెలిపారు. కరోనా మహమ్మారి అదుపులోకి వచ్చిన తర్వాత, అమెరికాలో ఉన్నత విద్యకు భారత్ నుంచి మళ్లీ డిమాండ్ పెరిగింది. కాగా అమెరికా వెళ్లే అంతర్జాతీయ విద్యార్థుల్లో భారత్ విద్యార్థుల వాటా 20 శాతం ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి.

# మాస్టర్ ప్లాన్ సమస్య ఎందుకొచ్చింది?

## కామారెడ్డి మున్సిపల్ కమిషనర్‌పై కెటిఆర్ ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి5:** కామారెడ్డి ఇండస్ట్రీయల్ జోన్ మాస్టర్ ప్లాన్‌ను వ్యతిరేకిస్తూ జిల్లా కలెక్టరేట్ వద్ద రైతుల ఆందోళన చేయడంపై మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పందించారు. రైతుల నిరసన విషయంపై హైదరాబాద్‌లో జరుగుతున్న పట్టణ ప్రగతి సదస్సులో కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. తర్వాత మాస్టార్ ప్లాన్ సమస్య ఎందుకు వచ్చిందని మున్సిపల్ కమిషనర్‌ను కెటిఆర్ ప్రశ్నించారు. మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ స్టేజ్‌లో ఉందని ప్రజలకు ఎందుకు చెప్పలేకపోయారని మున్సిపల్ కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను ఇబ్బంది పెట్టేందుకు ఈ ప్రభుత్వం లేదని కెటిఆర్ అన్నారు. నగరాలను అభివృద్ధి చేసేందుకే మాస్టర్ ప్లాన్ అని చెప్పారు. మాస్టర్ ప్లాన్ కేవలం ముసాయిదా మాత్రమే ఇచ్చారని, ప్రజల కోణంలోనే దీనిపై తుది నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు. కామారెడ్డి ఇండస్ట్రీయల్ జోన్ మాస్టర్ ప్లాన్‌లో ఎల్లారెడ్డి, కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఎనిమిది గ్రామాలను చేర్చారు.

ఈ గ్రామాల రైతుల నుంచి భూములను సేకరించి ఇండస్ట్రీయల్ కారిడార్‌కు కేటాయించామన్నారు. దీన్ని ఆయా గ్రామాల రైతులు వ్యతిరేకిస్తున్నారు. తమకు జీవనోపాధిని కల్పించే భూములను ఇవ్వబోమని అంటున్నారు. తన భూమి పోతుందనే భయంతో రామలు అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడు, దీంతో ఈ 8 గ్రామాలకు చెందిన రైతులు ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకుని ఆందోళనకు దిగారు. తాము భూములను వదులకునే ప్రసక్తే లేదని అన్నారు. రైతులకు మద్దతుగా బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు,ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డిలు సైతం ధర్నాలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**6-1-2023 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తె పూర్వాషాఢ
పూర్ణిమ తె.03-01; ఆరుద్ర రా.11-22
శేష వర్జ్యం ఉ.08-03
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రారంభించిన పనులు వాయిదా. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సామాన్యం.

**వృషభం:** సాహిత్య సభలకు హాజరవుతారు. తీర్థ యాత్రలు చేస్తారు.

**మిథునం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కర్కాటకం:** అనాథాశ్రమాలకు మీ శక్తిమేరకు సహాయం చేస్తారు.

**సింహం:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**కన్య:** దేవాలయాలు సందర్శిస్తారు. కుటుంబంలో ఐకమత్యం లోపిస్తుంది.

**తుల:** ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి. సంయమనంతో వ్యవహరించండి.

**వృశ్చికం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. విలువైన వస్తువులు కొనుగోలు.

**ధనుస్సు:** సాహస నిర్ణయాలు తీసుకుంటారు. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**మకరం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్య సలహాలు-సూచనలు పాటించండి.

**కుంభం:** వ్యాపారులకు పోటీ ఏర్పడుతుంది. వివాదాలకు దూరంగా ఉండండి.

**మీనం:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు పూర్తి చేసుకుంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# వారానికే పేమెంట్

>> విద్యుత్ ఉత్పత్తిదారులకు ప్రొవిజనల్ బిల్లులో కనీసం 15 శాతం మేరకు ఒక వారం లోపుగా చెల్లించాల్సి ఉంటుంది. ఒక వేళ ఈ చెల్లింపులు జరగకపోయినట్లయతే అప్పులు విద్యుత్ ఉత్పత్తి చేసే సంస్థలు వారి ఉత్పత్తిలో 15 శాతాన్ని ఎలక్ట్రిసీ ఎక్స్చేంజీలకు విక్రయించుకునే వెసులు బాటు ఉంది. పవర్ ప్లాంట్లు సాధారణంగా విద్యుత్ పంపిణీ సంస్థలతో దీర్ఘకాలపు ఒప్పందాలను చేసుకుంటాయి. ఫిక్స్‌డ్ రేట్లు కొనసాగిస్తూ ఉంటాయి. అయితే బొగ్గు తదితర వాటి దిగుమతుల వల్ల వ్యయాలు పెరిగితే పవర్ ప్లాంట్లు ఆ భారాన్ని డిస్కంలకు బదిలీ చేసే వీలు ఉంది. ఇతర దేశాలతో పోల్చి చూస్తే ఇప్పటికే దేశంలో పవర్ టరీఫ్‌లు తక్కువగానే ఉన్న విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ రంగ విద్యుత్ పంపిణీ సంస్థలు ధరల పెంపు భారాన్ని విధిగా భరించాల్సి వస్తోంది. అందువల్ల టారిఫ్ ధరలు కూడా స్థిరంగానే ఉంటున్నాయి. దీనివల్ల చాలా విద్యుత్ పంపిణీ సంస్థలు రుణ ఊబిలో కూరుకుపోతున్నాయి. దీనివల్ల విద్యుత్ పంపిణీ సంస్థల నుండి విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు సరైన సమయంలో చెల్లింపులు జరగడం లేదు. ఇందువల్ల విద్యుత్ రంగంలో నగదు ప్రభావం తీవ్రంగా పడుతోంది. అంతేకాకుండా కొత్త పెట్టుబడులు రావడం లేదు. ఒక వేళ విద్యుత్ పంపిణీ సంస్థలు సరైన సమయానికి బిల్లులు చెల్లిస్తేనే దీనివల్ల విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు ఊరట కలుగుతుంది. మరోపక్క విద్యుత్ పంపిణీ సంస్థలు ఎదుర్కొంటున్న ఆర్థిక కష్టాలను పరిష్కరించేందుకు మంత్రిత్వ శాఖ చర్యలు చేపట్టిందని సంబంధిత అధికారవర్గాలు వెల్లడించాయి. విద్యుత్ పంపిణీ సంస్థలు వాటి బకాయిలను 48 నెలల వాయిదాల్లో చెల్లించే వెసులుబాటు కల్పించింది. విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు దాదాపు 90 వేల కోట్ల రూపాయల వరకూ బకాయిలను పంపిణీ సంస్థలు చెల్లించాల్సి ఉన్నట్లు అంచనా. ఈ నేపథ్యంలో కరెంటు కొనుగోలు చేసిన పంపిణీ సంస్థలు వారానికే బిల్లులు చెల్లించాల్సి ఉంటుందని, దీన్ని పటిష్టంగా అమలు చేయాల్సి ఉంటుందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు స్పష్టం చేశాయి.

# అనుమతులు తప్పనిసరి

>> సంబంధిత వర్గాలనుంచి అభిప్రాయాలు, సూచనలు సలహాలు కూడా కోరుతున్నట్లు తెలిపారు. పదేళ్లపాటు అనుమతులు ఇచ్చినతర్వాత రెన్యువల్‌కు తొమ్మిదో సంవత్సరంలోపరిశీలనచేస్తామని వాటి పనితీరు, ఇతర పూర్తి సమాచారం అందచేయాల్సి ఉంటుందని, ఇందుకు సంబంధించి యుజిసి నిబంధనలకు లోబడి వాటికి అనుమతులు రెన్యువల్‌చేయడం జరుగుతుందని తెలిపారు.

# ప్రత్యేక రాష్ట్రంతోనే ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు

● వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

**ధర్మపురి, ప్రభాతవార్త :** గత ప్రభుత్వాల పాలనలో ప్రభుత్వాసుపత్రిలో మామూలు వైద్య సేవలు సైతం లభించేవి కావని, పేద ప్రజలకు ఏ చిన్న రోగం వచ్చినా జిల్లా కేంద్రం లేదా హైదరాబాద్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డక బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని వైద్య, ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ధర్మపురి మండల కేంద్రాన్ని మంత్రి కొప్పుల ఈశ్వర్, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి గురువారం పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆక్సీజన్ సెంటర్, డయాలసిస్ సెంటర్‌ను మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి ప్రారంభించారు. అలాగే 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడానికి, 2.5 కోట్ల నిధులతో ఏర్పాటు చేయనున్న ఐసీయూ సెంటర్ ఏర్పాటుకు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన వేదికపై మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి తెరాస ఆవిర్భావం నుండి పనిచేశామని, తాను ఆరుసార్లు విజయం సాధించానని, కొప్పుల ఈశ్వర్ సైతం ఆరుసార్లు విజయం సాధించారని పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రి కొప్పుల ఈశ్వర్ నిరంతరం కృషిచేస్తున్నారని, తాను చేస్తున్న అభివృద్ధిలో ఈశ్వర్ సైతం సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. గత పాలనలో ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నీ బాధితులకు డయాలసిస్ జరగాలంటే హైదరాబాద్ వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం ప్రతి నియోజకవర్గ కేంద్రాల్లో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడంతో పాటు డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ధర్మపురిలో ప్రభుత్వ ఆసుపత్రిలో 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడంతో పాటు మాతా శిశు సంక్షేమ ఆసుపత్రిలో 50 పడకల ఆసుపత్రి త్వరలో పూర్తికానుందని, దాంతో వంద పడకల ఆసుపత్రిగా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. పుష్కరాల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ధర్మపురికి రావడం జరిగిందని, గతంలో ధర్మపురి క్షేత్రంలో కేవలం సందులు, పందులు మాత్రమే దర్శనమిచ్చేవని, ప్రస్తుతం రోడ్ల డివైడింగ్‌తో పాటు అన్ని అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, పందులు సైతం ఎక్కడా కనిపించడం లేదని, అభివృద్ధి పనులను చూసి మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను అభినందించారు. గత ప్రభుత్వాల్లో దేవాలయ నిధులను ప్రభుత్వాలు ఇతర పనులకు వాడుకునేవని, ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ నిధులతో దేవాలయ నిధులను అభివృద్ధి చేయడం జరుగుతుందని, దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సీఎం కేసీఆర్ రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధి కోసం కృషిచేస్తున్నారని, అలాగే వ్యవసాయ సాగు కోసం నిర్మించిన ప్రాజెక్టులకు సైతం దేవుళ్ల పేరు పెట్టారని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను ఉద్దేశిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతిల సంఖ్య పెంచాలని, వాటిలో నార్మల్ డెలివరీలు ఎక్కువ అయ్యేలా చర్యలు తీసుకోవాలని, అందుకు గర్భిణీలకు మొదటి నుండి కౌన్సిలింగ్ ఇవ్వాలని పేర్కొన్నారు. అంతకు ముందు మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి నిర్మాణం పనులను పరిశీలించి స్థానిక శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ నేతకాని వెంకటేష్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, జిల్లా కలెక్టర్ గుగులోతు రవి, వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్, డిఎంహెచ్‌వో శ్రీధర్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ధర్మపురి, బుగ్గారం ఎంపీపీలు చిట్టిబాబు, రాజమణి, జడ్పీటీసీ సభ్యులు అరుణ, రాజేందర్, ఎఎంసి చైర్మన్ రాజేష్, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న పాల్గొన్నారు.


వేదికపై మాట్లాడుతున్న మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

## ఇన్‌ఫార్మర్ నెపంతో గిరిజనుడి దారుణహత్య

ఘటనాస్థలంలో కె.టి.ఎ.కమిటీ పేరుతో లేఖ

**చింతూరు, జనవరి 5, ప్రభాతవార్త :** ఇన్‌ఫార్మర్ నెపంతో సోయం సుబ్బయ్య(40) అనే గిరిజనుడిని బుధవారం అర్ధరాత్రి మావోయిస్టులు దారుణంగా హతమార్చారు. ఈ ఘటన ఏఎస్ఆర్ జిల్లా చింతూరు మండలం, జబ్బిగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. మృతదేహం వద్ద మావోయిస్టులు సిపిఐ మావోయిస్టు, కుంట ఏరియా కమిటి పేరుతో పొందిలో ఉన్న లేఖను వదిలివెళ్లారు. ఆ లేఖలో 2018సం॥లో సుబ్బయ్య ఇచ్చిన సమాచారంతో కామ్రేడ్ కమాను బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని, అప్పటి సుబ్బయ్యను పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించినా మాట వినకపోవటంతో హతమార్చినట్టు మావోయిస్టులు లేఖలో పేర్కొన్నారు. మృతుడి భార్య గౌరమ్మ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం అర్ధరాత్రి సమయంలో తుపాకులతో సుమారు 10 మంది తమ ఇంటి వద్దకు వచ్చి నిద్రిస్తున్న సుబ్బయ్యను లేపి బయటకు తీసుకుని వచ్చి ఆమెను(తనను) బయటకు రాకుండా ఇంటిలోపల పెట్టి గడియపెట్టారని, తమ ఇంటి సమీపంలో మామిడి చెట్ల వద్ద సుబ్బయ్యను చితకబాధి హతమార్చినట్టు ఆమె తెలిపింది. ఘటన స్థలంలో హత్యకు ఉపయోగించిన కర్రలు సైతం అక్కడే ఉన్నాయి. ఘటన స్థలం మామిడి చెట్ల వద్ద కావటంతో గురువారం తెల్లవారేకల్ల మామిడి చెట్ల మీద ఉండే చీమలు మృతదేహం నిండా అలుముకున్నాయి. గత కొంతకాలంగా స్థబ్దగా ఉన్న ప్రాంతంలో మావోయిస్టులు ఇన్‌ఫార్మర్ నెంపంతో గిరిజనుడిని హతమార్చటంతో సరిహద్దు ప్రాంతాల్లో మళ్ళీ భయానక వాతావరణం అలుముకున్నట్టే.

## వచ్చే జనవరి 1 వరకల్లా అయోధ్య రామాలయం సిద్ధం: కేంద్రమంత్రి అమిత్‌షా

**న్యూఢిల్లీ, జనవరి 5:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్యలో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోన్న రామ మందిర నిర్మాణంపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా గురువారం కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది జనవరి 1నాటికి ఆలయం సిద్ధమవుతుందని తెలిపారు. త్రిపుర పర్యటనలో భాగంగా ఓ సభలో ప్రసంగిస్తూ అమిత్‌షా ఈ ప్రకటన చేశారు. 'రామాలయ నిర్మాణాన్ని కాంగ్రెస్ కోర్టుల్లో నాన్చింది. కానీ, సుప్రీంకోర్టు తుది తీర్పు వెల్లడించిన వెంటనే ప్రధాని మోడీ ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు' అని అమిత్‌షా అన్నారు. 2024 ప్రారంభంలోనే(మే నెల వరకెల్లా) లోక్‌సభ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్రమోడీ 2020 ఆగస్టు 5న అయోధ్యలో భూమిపూజ చేసి ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించిన విషయం తెలిసిందే.

ఆలయ నిర్మాణ పనులు సంతృప్తికరంగా సాగుతున్నాయని శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ఇటీవల వెల్లడించింది. పనుల పురోగతిని ఎప్పటికపుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపింది. ఆలయ నిర్మాణం ఈ యేడాది డిసెంబర్‌నాటికి పూర్తవుతుందని తెలిపింది. మూడు అంతస్తుల్లో ఐదు మండపాలుగా చేపడుతోన్న రామాలయ నిర్మాణానికి దాదాపు రూ.1800 కోట్లు ఖర్చవుతాయని అంచనా.

## పర్మిట్ రూంలో మద్యం తాగిన వ్యక్తి మృతి

కల్తీ మద్యమే కారణమని గ్రామస్తులు ఆరోపణ

వైన్స్‌పై చర్యలు తీసుకోవాలంటూ ఆందోళన

**అక్బర్‌పేటభూంపల్లి, జనవరి 5, ప్రభాతవార్త:** మద్యం తాగి పర్మిట్‌రూంలో పడి మృతి చెందిన సంఘటన అక్బర్‌పేటభూంపల్లి మండలం కేంద్రంలో గురువారం జరిగింది. బంధువులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అక్బర్‌పేటభూంపల్లి మండలంలోని మోతె గ్రామానికి చెందిన గొడుగు చంద్రయ్య(55) వ్యవసాయం చేసుకుంటు తన కుటుంబాన్ని పోషించుకునేవాడన్నారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, ముగ్గురు కూతుర్లు ఉన్నారన్నారు. గురువారం సాయంత్రం అక్బర్‌పేటభూంపల్లి మండల కేంద్రంలోని ఎంజెఆర్ వైన్స్‌లో మద్యం తీసుకుని వైన్స్ పరిధిలో ఉన్న ఉన్న పర్మిట్ రూంలో మద్యం సేవించి కింద పడి మృతి చెందాడన్నారు. వైన్స్‌లో కల్తీ మద్యం అమ్ముతున్నారని మృతుని బంధువులు, కుటుంబీకులు, గ్రామస్తులు ఆరోపిస్తూ కొంతసేపు వైన్స్ ముందు ఆందోళన చేపట్టారు. ఇట్టి విషయం తెలుసుకున్న దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ, మీర్‌దొడ్డి ఎస్ఐ శ్రీధర్ గౌడ్‌లు సంఘటన స్థలానికి చేరుకుని మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వైన్స్ ముందు ఆందోళన చేపట్టిన కుటుంబీకులకు, బంధువులకు, గ్రామస్తులకు దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ సర్ధి చెప్పి మృతుని కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. మృతుని భార్య ఎల్లవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టమని సిఐ కృష్ణ అన్నారు. శవపరీక్ష నిమ్మితం మృత దేహాన్ని దుబ్బాక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## అధికార పార్టీ కోసం పనిచేస్తున్న పోలీసులు

బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ



**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పోలీసులు అధికార పార్టీకి బానిసలుగా పనిచేస్తున్నారంటూ బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండి పడ్డారు. గురువారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. కామారెడ్డి జిల్లా ఘటనపై ఆమె తీవ్రస్థాయిలో స్పందించారు. రైతులు అధికారులను కూడా కలిసి వినతి పత్రాలు కూడా ఇవ్వవద్దా అంటూ ప్రశ్నించారు. రైతుల ఉసురు కల్వకుంట్ల కుటుంబానికి తగులుతుందన్నారు. రైతు బంధు ఇస్తున్నట్లు గొప్పలు చెప్తూ, రైతులను కెసిఆర్ బొంద పెడుతున్నారన్నారు. తక్షణమే మాస్టర్ ప్లాన్ విషయంలో రద్దు చేయాలని, రైతులను ఇబ్బంది పెట్టవద్దన్నారు.

## స్పోర్ట్ అథారిటీ చైర్మన్‌గా ఆంజనేయగౌడ్ బాధ్యతల స్వీకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 5:** స్పోర్ట్ అథారిటీ చైర్మన్‌గా డాక్టర్ ఆంజనేయగౌడ్ బాద్యతలు స్వీకరించారు. ఈ స్వీకరణ కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆంజనేయగౌడ్‌కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును గురువారం సాయంత్రం ప్రగతి భవన్‌లో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ స్థాయిలో మూడు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు తెలంగాణకే

అధికారులు, సిబ్బందికి మంత్రి ఎర్రబెల్లి అభినందనలు

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర జాతీయం, అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులు,న ప్రశంసలు పొందుతూనే ఉంది. ఈ క్రమంలో తాజాగా కేంద్రం ప్రకటించిన 4 స్టార్, 3 స్టార్, 2 స్టార్ రేటింగ్స్ స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో తెలంగాణ రాష్ట్రానికి మొదటిస్థానాల్లో అవార్డులు రావడంపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. కేంద్ర ప్రకటించిన 4 స్టార్ రేటింగ్ స్వచ్ఛ్ సర్వేక్షణ్ అవార్డుల్లో మొదటి మూడు మన రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్లా, కరీంనగర్ పెద్దపల్లి జిల్లాలకు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అచీవర్స్ 3 స్టార్ రేటింగ్‌లో సిద్దిపేట జిల్లా మొదటి స్థానంలో నిలువగా, జగిత్యాల జిల్లా రెండవ స్థానాన్ని సాధించిందన్నారు. ఫెర్మార్మర్ 2 స్టార్ రేటింగ్‌లోనూ భద్రాద్రి కోత్తగూడం జిల్లా మొదటి స్థానాన్ని సాధించడం మన తెలంగాణ గ్రామాల గొప్పతనం అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ అధికారిక ట్విట్టర్ ఖాతాలో ఈ అవార్డులను పోస్టు చేసి తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా అభినందించడం పట్ల దన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాల్లో స్వచ్ఛత అంశాలను పరిగణలోకి తీసుకుని జిల్లాలకు ర్యాంకులను స్టార్ రేటింగ్‌ల వారీగా విడుదల చేసిందన్నారు.

# గ్రామీణ వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్ర



దొడ్డిదారిలో పంచాయతీ నిధుల దారిమళ్లింపు ఇందులో భాగమే

దిగజారుడుతనంతో వ్యవహరిస్తున్న తెలంగాణ సర్కార్

కేంద్ర నిధుల పత్రాలను విడుదల చేసిన మంత్రి జి.కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** దేశ గ్రామీణ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు గ్రామాలలో మౌలిక వసతుల కల్పనను సునిశ్చితం చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వమే నేరుగా గ్రామాలకు ఇచ్చే నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించడం గ్రామీణ వ్యవస్థను నిర్వీర్యం చేయడమేనని కేంద్ర సాంస్కృతిక పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడరు. కేంద్రం పంచాయతీల అకౌంట్‌లలోకి నేరుగా రూ.500కోట్ల రూపాలను ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను వేసిన గంటల్లోనే దారిమళ్లించడం దారుణమన్నారు. గ్రామ పంచాయతీల్లో మౌలిక వసతులు, తాగునీరు, పారిశుధ్యం, పంచాయతీ సిబ్బంది జీతాల కోసం 15వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు కేంద్ర ప్రభుత్వం తెలంగాణాలోని అన్ని గ్రామపంచాయతీలకు జనాభా ప్రాతిపదికన నిధులు మంజూరు చేసిందన్నారు. అనేక రాష్ట్రాలు జిపిలకు ఇవ్వాల్సిన నిధులను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు జిపిలకు ఇవ్వకుండా ఇతర అవసరాలకు వాడుకుంటున్నారన్నారు. దీన్ని గ్రహించిన కేంద్ర ప్రభుత్వం నేరుగా పంచాయతీలకు నిధులిస్తోంది. ఇటీవలం కేంద్రం తెలంగాణలోని గ్రామపంచాయతీలకు రూ.5080 కోట్లు విడుదల చేస్తే, డిజిటల్ కీల ద్వారా కేవలం గంటల్లోకి దారి మళ్లించిందన్నారు. ఇంతకంటే దౌర్భాగ్యకరమైన పరిస్థితి అన్నారు. దిగజారుడుతనం మరొకటి ఉండదన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని నిందిస్తూ, అబద్దాలు ప్రచారం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం, కల్వకుంట్ల కుటుంబం అర్ధరహితమైన విమర్శలు చేస్తుందన్నారు. దేశమంతా అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతుంటే, తెలంగాణలో మాత్రం కల్వకుంట్ల రాజ్యాంగం అమలవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామి పథకం కింద తెలంగాణకు నిధులు ఇస్తే వాటిని రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి పేద ప్రజలకు కాకుండా కాంట్రాక్టర్ల పరంచేసింది. పైగా ప్రభుత్వ పెద్దలే రోడ్లు ఎక్కి నిరసన చేస్తున్నారన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులు రాష్ట్రం గుంజుకుంటే సర్పంచులు నిరసన తెలుపకుండా పోలీసులతో నిర్భందిస్తున్నారన్నారు. చివరకు సర్పంచులు కోర్టుకు వెళ్లి, కోర్టు నుంచి నిరసన చేయడానికి అనుమతి తెచ్చుకున్నారన్నారు. తెలంగాణలో 15శాతం భూములు ఆయిల్ ఫాం పంటలకు అనువుగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం 2021-22, 202223 సంవత్సరాలకు రూ.114కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల చేసిందన్నారు. ఇందుకు సంబంధించిన పత్రాలను కూడా ఈ సందర్భంగా మీడియాకు విడుదల చేసిందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని నిధులు విడుదల చేసిందో తెలుపాలన్నారు. తెలంగాణలో వస్తున్న ఆదాయాన్ని దేశమంతా వినియోగిస్తున్నారన్న కల్వకుంట్ల కుటుంబ వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. హైదరాబాద్‌లో వసూలైన డబ్బును హైదరాబాద్‌లోనే పెడుతున్నారా? గజ్వేల్, సిద్దిపేటలో వసూలైనా డబ్బులు అక్కడే ఖర్చు పెడుతున్నారా సమాధానం చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామి కింద డబ్బులు ఇచ్చి, నిబంధనల ప్రకారం రాష్ట్రం డబ్బులు ఖర్చుచేయకుండా ఆ నిధులను దారిమళ్లిస్తుందన్నారు. పథకాల సంక్షేమం నేరుగా లబ్దిదారులకు అందించే లక్ష్యంతోనే కేంద్రం డిజిటల్ విప్లవాన్ని తీసుకుని వచ్చిందన్నారు. ఇందులో భాగంగానే గ్రామపంచాయతీలకు నేరుగా నిధులు ఇస్తుందన్నారు. పేద ఎస్సీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల విషయంలోనూ రాష్ట్రం అవసరమైన పత్రాలు అందించని కారణంగా పేద ఇంజనీరింగ్ ఎస్సీ విద్యార్థులకు కేంద్రం నుంచి రావాల్సిన రూ.300కోట్ల స్కాలర్‌షిప్‌లను అందడం లేదన్నారు. ల్యాండ్, లిక్కర్, బొగ్గు, సున్నపురాయి, ఇసుక మాఫియాలతోనే తెలంగాణ దోపిడికి గురౌతుందన్నారు.

# నూతన మెడికల్ కాలేజీల్లో అదనపు నిర్మాణాలకు నిధులు

రూ. 34 కోట్లకు పరిపాలన అనుమతులు ఇచ్చిన వైద్య, ఆరోగ్య శాఖ

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన 8 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అదనపు నిర్మాణాలను చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించి అదనపు నిర్మాణాల కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ యేడాది 2022-23 విద్యా సంవత్సరంలో 8 కొత్త మెడికల్ కాలేజీలను ప్రారంభించిన విషయం తెలిసిందే.

8 మెడికల్ కాలేజీల్లో ఇప్పటికే నిర్మాణాలను పూర్తి చేయగా.. అదనపు నిర్మాణాల కోసం ఇప్పుడు కొత్తగా నిధులను మంజూరు చేశారు. రాష్ట్రంలోని 5 కొత్త మెడికల్ కాలేజీలకు అదనపు నిర్మాణాలను చేపట్టడం కోసం రూ. 34.38 కోట్ల మంజూరు వైద్య, ఆరోగ్య శాఖ గురువారం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. సిరిసిల్ల, కామారెడ్డి, వికారాబాద్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో ఏర్పాటైన కొత్త మెడికల్ కాలేజీల్లో అదనపు నిర్మాణాల కోసం నిధులను విడుదల చేయడానికి పరిపాలన అనుమతులు మంజూరు చేస్తూ వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వీ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సిరిసిల్లలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో రెండో ఫ్లోర్ పూర్తిచేసి.. 3వ ఫ్లోర్ కోసం అదనంగా రూ. 6.80 కోట్లను మంజూరు చేశారు.

కామారెడ్డిలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అదనపు నిర్మాణాల కోసం రూ. 4.53 కోట్లను, వికారాబాద్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అదనపు నిర్మాణాల కోసం రూ. 8 కోట్లను, ఖమ్మంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అదనపు నిర్మాణాలకు రూ. 8.05 కోట్లను, కరీంనగర్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అదనపు నిర్మాణాల కోసం రూ. 7 కోట్లను మొత్తం గా 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో అదనపు నిర్మాణాల కోసం రూ. 34.38 కోట్లను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# తెలంగాణ సర్వీస్ రూల్స్ రూపొందించాలి

● నాలుగు మండలాలతో విద్యా డివిజన్లను ఏర్పాటు చేయాలి
● టెన్త్ విద్యార్థులకు ఫిజికల్ సైన్స్.. బయాలజీ పరీక్షలను వేర్వేరుగా నిర్వహించాలి
● మంత్రి సబితకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నూతన రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా తెలంగాణ ఎడ్యుకేషన్ సర్వీస్ రూల్స్, సబార్డినేట్ సర్వీస్ రూల్స్‌ను రూపొందించాలని తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఎడ్యుకేషన్ సర్వీస్ రూల్స్‌ను త్వరగా రూపొందించి వాటిని అమలు పరచాలని కోరుతూ అసోసియేషన్ నేతలు గురువారం విద్యా శాఖ మంత్రి పి సబితాఇంద్రారెడ్డికి విజ్ఞప్తి చేశారు. అసోసి యేషన్ రూపొందించిన 2023 డైరీ, క్యాలెండర్లను విద్యా శాఖ మంత్రి చేతుల మీదుగా గురువారం ఆవిష్క రింప చేసినట్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి రాజ భాను చంద్రప్రకాష్, ప్రధాన కార్యదర్శి ఆర్ రాజ గంగారెడ్డి తెలిపారు. డైరీ ఆవిష్కరణలో అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి బి తుకారాం, నాయకులు జె అనురాధ, రామ చంద్రారెడ్డి, ఎస్ గిరిధర్, మురళీకృష్ణమూర్తి, రాంరెడ్డి, సురేష్, విజయేం దర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. 2023 డైరీ ఆవిష్కరణ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నూతన రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా తెలంగాణ ఎడ్యుకేషన్ సర్వీస్ రూల్స్ మరియు తెలంగాణ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ రూపొందించి అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాజభాను చంద్ర ప్రకాష్ మంత్రిని కోరారు. అలాగే నూతన మల్టీజోన్, జోన్, జిల్లాలకు అవసరమైన కొత్త పోస్టులు, క్యాడర్లు క్రియేట్ చేస్తూ విద్యాశాఖలో ఉన్న అన్ని స్థాయిల్లోని ఖాళీలను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని కోరారు. బదలీలను కూడా నిర్వహించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఉన్న 602 మండలాలను ప్రతి 4 మండలిను ఒక విద్యా డివిజన్‌గా పరిగణిస్తూ.. 150 విద్యా డివిజన్లను ఏర్పాటు చేస్తూ.. వాటికి డివిజనల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పోస్టును సృష్టించి ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలన్నారు. 602 మండలాలను ఎడ్యుకేషన్ బ్లాకులుగా పరిగణిస్తూ ప్రతి మండలానికి ఒక బ్లాక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పోస్టును సృష్టించి వాటిని కూడా ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలన్నారు. ఎస్ఎస్‌సీ పరీక్షల్లో ఫిజికల్ సైన్స్ మరియు బయాలజీకల్ సైన్స్ పరీక్షలను వేర్వేరు రోజుల్లో నిర్వహించాలన్నారు. వారాంతపు సెలవులు లేకుండా విద్యార్థులు పాఠశాలలకు రావాలనడం అశాస్త్రీయమన్నారు. ఇలా చేయడంతో విద్యార్థుల్లో తీవ్ర మానసిక అలజడి చెలరేగే ప్రమాదం ఉందన్నారు. స్పెషల్ క్లాసులకు హాజరయ్యే విద్యార్థులకు ఉదయం అల్పాహారం.. సాయంత్రి స్నాక్స్ అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థినులకు రవాణా సౌకర్యం కల్పిస్తూ.. తగిన భద్రత కల్పించాలన్నారు.



గురువారం విద్యా శాఖ మంత్రి సబితారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న స్టేట్ గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు

## హాత్ సే హాత్ జోడోపై అనుబంధ సంఘాలతో పిసిసి భేటీ

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** గాంధీభవన్‌లో పిసిసి ఆధ్వర్యంలో అనుబంధ సంఘాల చైర్మన్‌లో సమావేశాన్ని నిర్వహించారు. జనవరి 26వ తేది నుంచి దేశవ్యాప్తంగా ప్రారంభం కానున్న హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సన్నాహక సమావేశం నిర్వహించారు. టిపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐసిసి పరిశీలకులు గిరీష్ చోడెంకర్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, ఉపాధ్యక్షులు చామల కిరణ్‌రెడ్డి, సంగిశెట్టి జగదీష్‌తో పాటు అనుబంధ సంఘాల చైర్మన్‌లు పాల్గొన్నారు.

## పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డితో భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య భేటీ

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య కలిసారు. గురువారంనాడు జుబ్లిహిల్స్‌లోని రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో భేటీ కావడం ప్రధాన్యత సంతరించుకుంది. భేటీ సందర్భంగా పలు అంశాలపై చర్చించినట్లు తెలిసింది. పొదెం వీరయ్య పార్టీ మారుతారనే ప్రచారం జరిగిన నేపథ్యంలో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది.


ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌ను కలిసిన ట్రస్మా నాయకులు

## మందమర్రి టోల్‌ప్లాజా సమస్య పరిష్కరించండి

విప్ బాల్క సుమన్‌కు వినతిపత్రం

**ప్రభాతవార్త : ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో:** కొత్తగా ఏర్పడిన మందమర్రి టోల్‌ప్లాజా వద్ద ప్రైవేటు విద్యాసంస్థల బస్సులకు టోల్‌టాక్స్ కలెక్టర్ చేస్తున్నారని, 20 కిలోమీటర్ల పరిధిలోని పాఠశాలల బస్సులు లోకల్ పరిధిలోకి వస్తాయి. లోకల్ పరిధిలోకి వచ్చే అన్ని రకాల వాహనాలకు టోల్ మినహాయింపు ఇచ్చేందుకు కృషిచేయాలని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు, పెద్దపల్లి శాసనసభ్యులు దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో చెన్నూరు శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌ను మంచిర్యాల జిల్లా ట్రస్మా అధ్యక్షుడు రాపోల్ విష్ణు వర్ధన్ రావు, వారి బృంధం కలిసి వినతిపత్రం అందజేశారు. మంచిర్యాల, మందమర్రి పట్టణాల నఉంచి రోజుకు సుమారు 50 మంది విద్యాసంస్థల బస్సులు టోల్‌ప్లాజా అవతల ఉన్న గ్రామాల విద్యార్థులకు విధ్యనందిస్తున్నాయని, అతి తక్కువ ఫీజులతో ఉన్నత విద్యను అందించే ధ్యేయంతో మా బడ్జెట్ పాఠశాలలు పనిచేస్తున్నాయని, విద్యాసంస్థలకు నడిచే బస్సులు, కమర్షియల్ వెహికిల్స్ కిందికి రావని, అంతేకాకుండా విద్యార్థుల నుంచి అతి తక్కువ బస్సుఫీజు కలెక్టర్ చేస్తూ చక్కటి విద్యను అందిస్తున్నామని, కావున టోల్‌ప్లాజాకు 20 కిలోమీటర్లలోపు తిరిగే స్కూల్ బస్సులకు టోల్‌టాక్స్ మినహాయింపు ఇప్పించాలని విష్ణువర్ధన్ కోరారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియ (ఎన్‌హెచ్‌ఏఐ) వివిధ ప్రాంతాలైన నిజామాబాద్, ఇతర ప్రాంతాలలో పాఠశాల బస్సులకు మినహాయింపు ఇస్తున్నారని బాల్క సుమన్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన సుమన్ వెంటనే టోల్ ప్లాజా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వారం రోజుల్లో ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల జాతీయ అధ్యక్షులు కుల భూషణ్ శర్మ పాల్గొని దేశంలో ఉన్న విద్యారంగ సమస్యలను బాల్కసుమన్‌కి వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్‌రావు, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు యాదగిరి శేషరావు, సాదుల మధుసూదన్, రాష్ట్ర నాయకులు కస్తూరి పద్మ చరణ్, దామెర్ల సిద్ధయ్య, కోరం సంజీవరెడ్డి, జిల్లా నాయకులు రాంవేణు, కరుణాకర్‌రెడ్డి, మాధవన్, పి.తిరుపతిరెడ్డి, సి.హెచ్.విక్రమ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## చైనాలో వీధుల్లోనే శవాల దహనం

**బీజింగ్, జనవరి 5:** చైనాలో కరోనా వైరస్ కల్లోలం సృష్టిస్తోంది. ఎటు చూసినా విషాద దృశ్యాలే కనిపిస్తున్నాయి. శ్మశానాల్లో చోటు దొరకక్క వీధుల్లో, రోడ్లపైనే తమ వారిని దహనం చేస్తున్నారు. ఆసుపత్రులన్నీ పేషంట్లతో నిండిపోయాయి. శ్మశానాల ముందు కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆసుపత్రులు, క్లినిక్‌ల ముందు పేషంట్లు చికిత్స కోసం కిలోమీటర్ల మేర బారులు తీరి ఉన్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. షాంఘైలోని జనాభాలో ఇప్పటికే 70 శాతానికి పైగా మంది కోవిడ్ బారిన పడ్డారని అంతర్జాతీయ కథనాల్లో పేర్కొన్నారు. అంతర్జాతీయ ఆరోగ్య నిపుణులు రాబోయే నెలల్లో 21 లక్షల కొవిడ్ మరణాలు సంభవించవచ్చునని చెబుతున్నారు. కేసులు భారీ సంఖ్యలో వస్తుండటంతో ఆసుపత్రులు కిక్కిరిసిపోయాయి. చాలా మందికి వైద్యం అందడం లేదు. మార్చురీలు మృతదేహాలతో నిండిపోయాయి. శ్మశానాల్లో ఖాళీలు లేక రోడ్ల వెంట కూడా శవాలు పోగవుతున్నాయి. శ్మశానవాటికల వద్ద రాత్రి నుంచే క్యూ కడుతున్నారు. ఉదయం శ్మశానవాటికలు తెరవగానే తమ వారి పేర్లు నమోదు చేయించేందుకు జనం పరుగులు పెడుతున్న దృశ్యాలు కలచివేస్తున్నాయి. ఇదే అదనుగా కొన్ని శ్మశానవాటికలు దహన సంస్కారాల ఖర్చును విపరీతంగా పెంచేశాయి.

తెలంగాణ ప్రభుత్వం
గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగము
నిట్ నెం.SE/TW/HYD/69 to 82/2022-23 తేది: 03.01.2023
పనుల పేర్లు : నాగర్‌కర్నూలు జిల్లాలో BT రోడ్డు పనులు, పనులసంఖ్య: 14: మొత్తం విలువ : రూ. 393.00 లక్షలు. బిడ్ సమర్పణకు ప్రారంభం: 12.01.2023న సా. 5.00గం.లు. మరియు బిడ్ సమర్పణకు చివరి తేది: 27.01.2023న మ.3.00గం.లు. తదుపరి వివరములకు https://tender.telangana.gov.in// ఫోన్ నెం.9492770365.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీరు, హైదరాబాదు.
DIPR.No.3016-DP/CL/Advt/1/2022-23 తేది: 05.01.2023

వార్త


మానవత్వాన్ని మించిన దైవత్వం భూమి మీదనే లేదు.

-లాండర్

## పశుప్రవృత్తికి పగ్గాలెప్పుడు?

భారతదేశం అంటే సంస్కృతీసంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే ఎంతో గొప్పగా చెప్పుకుంటాం. కాని సమాజంలో పూజనీయులైన మహిళ ధన,ప్రాణ రక్షణ విషయంలో చెప్పుకోదగిన గౌరవ మర్యాదలతో ప్రవర్తించలేకపోతున్నాం. చట్టసభల్లో బిల్లును ఏనాడో అటకెక్కించారు. రేపు, మాపు అంటూ కాలం గడుపుతున్నారు. మహిళా సంక్షేమం, రక్షణ విషయంలో పెద్దపెద్ద ఉపన్యాసాలు ఇచ్చే పెద్దలే మహిళా బిల్లుకు మోకాలొడ్డుతున్నారనేది కాదనలేని వాస్తవం. అంతేకాదు రానురాను మహిళల పట్ల వ్యవహరిస్తున్న తీరులో కానీ, రక్షణ విషయంలో కానీ విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు దీనికి బలం చేకూరుస్తున్నాయి. చట్టం తనపని తాను చేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెప్తున్నారో అంతకు రెట్టింపుస్థాయిలో మహిళలపై నేరాలు పెరిగిపోతున్నాయి.వాస్తవంగా చదువుసంధ్యలు పెరిగే కొద్దీ,విజ్ఞానం ఆర్జించే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. సంస్కారం, సభ్యతలు మరింతగా పెరగాలి. దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. ఉన్నత చదువులు అభ్యసించిన కొందరు ప్రవర్తిస్తున్న తీరు సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తున్నది. ఇటీవల ఎయిర్ ఇండియాలో చోటుచేసుకున్న దారుణసంఘటన అందరిని విస్తుపోయేలా చేస్తున్నది. వందలమంది ప్రయాణిస్తున్న విమానంలో అమానవీయ సంఘటన చోటు చేసుకోవడం అత్యంత దురదృష్టకరం. ఒక మహిళపై పురుష ప్రయాణికుడు మద్యం మత్తులో కన్నుమిన్నుకానక తన ప్రైవేట్ భాగాలను ప్రదర్శిస్తూ మూత్రవిసర్జన చేశాడు. ఈ దారుణ సంఘటన గత యేడాది నవంబరు 26న న్యూయార్క్ నుంచి ఢిల్లీకి వస్తున్న విమానంలో లక్ష్మీపుత్రులు ప్రయాణించే బిజినెస్ తరగతిలోనే జరిగింది. భోజనం తర్వాత మద్యంమత్తులో ఉన్న ఆవ్యక్తి ఆ మహిళ వద్దకు వచ్చి ఆమెపై మూత్రవిసర్జన చేశాడు.మరో ప్రయాణికుడు వచ్చి దబాయించేవరకు అక్కడే నిలబడ్డాడు. ఆ తర్వాత కానీ కదలిపోలేదు. మహిళ ఫిర్యాదు చేసినా అతనిపై విమాన సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం మరొక విచిత్రం. ఆ తర్వాత ఆ మహిళ టాటాగ్రూప్ ఛైర్మన్‌కు లేఖ రాయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఎట్టకేలకు ముప్పైరోజుల పాటు ఆ వ్యక్తిని తమ విమానంలో ప్రయాణించకుండా నిషేధిస్తున్నట్లు ఎయిర్ ఇండియా బుధవారం ప్రకటించింది. తనకు ఎదురైన బాధాకరమైన ఈ పరిస్థితి పట్ల సిబ్బంది సానుకూలంగా స్పందించలేదని వారిని పదేపదే అభ్యర్థించాల్సి వచ్చిందని ఆ మహిళ ఆలేఖలో ఆవేదన వ్యక్తం చేసింది. ఇంత దురాఘతానికి పాల్పడిన ఆ వ్యక్తిపై ఎయిర్ ఇండియా చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం పలు విమర్శలకు గురవుతున్నది. ఇక మొన్నఢిల్లీలో అంజలి అనే యువతిని కారుతో ఢీకొట్టి పన్నెండు కిలోమీటర్ల వరకు ఈడ్చుకువెళ్లిన సంఘటనలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆమె శరీర భాగాలు ఒక్కొక్కటి విడిపోయి రోడ్డుపై పడినట్లు దర్యాప్తు అధికారులు చెబుతున్నారు. తలలో నుంచి మెదడు కూడా రోడ్డుపై పడిపోయినట్లు దర్యాప్తులో బయటపడింది. ఈ కేసును కేంద్రం తీవ్రంగా పరిగణించింది. ఇక ఈ సంఘటన మరువకముందే అలాంటికేసు ఉత్తర ప్రదేశ్‌లో వెలుగు చూసింది. వేగంగా వచ్చిన కారు ఒక విద్యార్థిని ఢీకొట్టి రెండువందల మీటర్లకుపైగా ఈడ్చుకు వెళ్లినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ సంఘటన జనవరి ఒకటో తేదీన జరిగినా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ విద్యార్థిని కంప్యూటర్ క్లాసుకు వెళ్లి సైకిల్‌పై వస్తుండగా కారు ఆమెను ఢీకొట్టింది. అనంతరం ఆ కారు టైర్లో చిక్కుకున్న విద్యార్థినిని అంత దూరం ఈడ్చుకువెళ్లినట్లు దర్యాప్తు అధికారులు చెబుతున్నారు. ప్రమాదంలో బాలికకు ఒక చేయి,కాలు విరిగిపోగా, ముఖం,ఛాతి భాగాల్లో గాయాలయ్యాయి. నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఇక మహిళలపై జరుగుతున్న వేధింపులు, అత్యాచారాలకు అంతేలేకుండాపోతున్నది.బయటకు చెప్పుకోలేక, పోలీసుస్టేషన్ గడప ఎక్కలేక తమలో తాము కృంగిపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు అన్నీ ఇన్నీకావు. కుల,మత,వర్గాలకు అతీతంగా సమాజాన్ని తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతుంటే మరొకపక్క మూర్తీభవించిన మూఢనమ్మకాలు కులవ్యవస్థపై ఉన్న భ్రమతో నేటికీ కన్నతల్లిదండ్రులే హత్యలకు పాల్పడుతున్నారంటే ఏమనుకోవాలి? తమ కుమార్తెను తమ అభిష్టానికి వ్యతిరేకంగా పెళ్లి చేసుకున్నాడనే కోపంతో ఆ యువకుని ఇంటికే ఏకంగా నిప్పుపెట్టిన సంఘటన తాజాగా నిన్న కరీంనగర్ జిల్లాలో చోటు చేసుకున్నది. చాలా వరకు వేధింపులు పోలీసుల రికార్డుల్లోకి ఎక్కేఅవకాశం తక్కువ. ఏ యువతీ తాను వేధింపులకు గురవుతున్నానని పోలీసు స్టేషన్ మెట్లెక్కి ఫిర్యాదు చేయడానికి సాహసించడం లేదు. అంతెందుకు విమానంలో అంత దారుణ అవమానానికి గురైన ఆ మహిళ కూడా పోలీసులకు ఫిర్యాదు చేయలేదంటే అర్థం చేసుకోవచ్చు.పోలీసులు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబుచెప్పడం సాక్ష్యాధారాలతో రుజువు చేయడం అయ్యేపనికాదు.గత్యంతరం లేని పరిస్థితుల్లో పోలీసులను ఆశ్రయిస్తున్నారు. అందుకే అవి వెలుగుచూడడం లేదు. ఎయిర్ ఇండియాలో జరిగిన విమాన సంఘటనలో కూడా ఆమె ఉత్తరం రాసింది కాబట్టి వెలుగుచూసింది. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా మహిళలపై హింసకు చరమగీతం పాడాలనే ఉద్దేశంతో ఎంతో కృషి జరుగుతున్నది.అన్ని దేశాలు ఎన్నో చట్టాలుచేశాయి. ఎన్నో పథకాలు ప్రవేశపెట్టాయి. కానీ ఫలితం ఉండడం లేదు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు చట్టాలు చేసి చేతులు దులుపుకోకుండా ఆచరణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నించాలి.అప్పుడే ఈ పశుప్రవృత్తికి పగ్గాలు వేయగలుగుతాం.

మాటల ద్వారా నీ శత్రువుని మిత్రునిగా మార్చుకోలేకపోవచ్చు. కానీ మిత్రుడిని శత్రువుగా మార్చుకోవచ్చు.



బెంజమిన్ ఫ్రాంక్లిన్

మానవత్వమే మానవుని అసలైన మతం. దయగల హృదయమే భగవన్నిలయం.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు

### గణితం తప్పనిసరి

భారతీయ మూలాలున్న బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ నూతన సంవత్సరం సందర్భంగా ఆ దేశ ప్రజలను ఉద్దేశించి చేయనున్న తొలిప్రసంగానికి సంబంధించి కొన్నివివరాలు బయటకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇందులో 18 ఏళ్ల వయస్సు వరకు విద్యార్థులు గణితాన్ని చదవడం బ్రిటన్‌లో తప్పనిసరి చేసే అవకాశాలున్నట్లు సమాచారం.విద్యావ్యవస్థకు గణితమే మూలస్తంభం.అన్ని సబ్జెక్టులు గణితంతో అనుసంధానించబడి ఉన్నాయి.ప్రస్తుత ప్రపంచంలోని ప్రతిఉద్యోగం డాటా అనలిటిక్స్, స్టాటిస్టిక్స్‌తో ముడిపడి ఉన్నాయి. అలాంటి స్కిల్స్‌లేని విద్యార్థులు ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచంతో పోటీపడలేరనడం వాస్తవం. సాంకేతికత దినదినాభివృద్ధి చెందుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో గణితం అత్యంత కీలకమైంది. బ్రిటన్‌లో ఏర్పడిన దీర్ఘకాల సమస్యలకు పరిష్కారాలు వెతుకుతున్న రిషి సునాక్ అభినందనీయులు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### దేశభక్తి ఏ ఒక్కరి సొత్తుకాదు

కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల్లో ఎంతో మంది దేశభక్తులు ఉన్నారు.దేశ స్వాతంత్య్రం కోసం పోరాటాలు చేసిన వారు దేశంకోసం ప్రాణాలు అర్పించినవారు ఆపార్టీల్లో ఉన్నారు. ఈ పార్టీలకి చెందిన వారిని బిజెపి వాళ్లు దేశద్రోహులు అంటున్నారు.వారేంమాట్లాడినా ఏంచేసినా వక్రీకరిస్తున్నారు, తప్పుపడుతున్నారు. తమకు వ్యతిరేకంగా ఉన్నారనే కారణంతోవారిని దేశద్రోహులుగా జమకడుతున్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు, బిజెపిని వ్యతిరేకిస్తున్న ఇతర పార్టీలవారు దేశద్రోహులుకారు. వారిదేశభక్తిని శంకించడం కరెక్టుకాదు. దేశభక్తి ఏ ఒక్కరి సొత్తుకాదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### లాయర్ ఫీజు బకాయిల మాటేమిటి?

కోర్టుకెళ్లిన కేసుల్లో బిల్లుల బకాయిల వివరాలు తెలపాలని ఆర్థికశాఖ స్పెషల్ చీఫ్‌సెక్రటరీ రావత్ వివిధశాఖల అధిపతులను కోరారు. ఆపైన చెల్లింపులపై కోర్టు ధిక్కార పిటిషన్లు ఎన్నో కూడా తెలపాలని కోరారు. నిజానికి అన్ని శాఖల్లోని బకాయిలు లక్ష కోట్లపైమాటే. కోర్టుకు వెళ్లిన వారికే చెల్లింపులు చేస్తారా? అసలు ప్రభుత్వం తరపున వాదించిన లాయర్ల బకాయిలుఎంత?ముఖ్యమంత్రికాన్వాయ్ వాహనాలకిరాయి నుంచి పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం వంట చేసిన వారివరకు అన్నీ బకాయిలే! రెక్కాడితే కానీ డొక్కాడని వారు చెల్లింపుల కోసం కోర్టుకు వెళ్లడం సాధ్యమా?

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### చంద్రబాబు దీనావస్థ

రాష్ట్రాన్ని నేనే అభివృద్ధి చేశానని నన్ను ముఖ్యమంత్రిని చేస్తే మరోసారి ఎ.పి.ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ప్రజలు నాకే అవకాశం ఇవ్వాలని చివరిసారిగా రాష్ట్రాన్ని పాలిస్తానని చంద్రబాబు అంటున్నారు. అనటం కాదు ప్రజలకు మొక్కుతూ లాస్ట్‌చాన్స్ అంటుఅభ్యర్థిస్తూ వేడుకుంటున్నారు. అయితే చంద్రబాబు ఇంతలా అభ్యర్థించవలసిన అవసరం లేదు. ఆయన హయాంలో రాష్ట్రం నిజంగా అభివృద్ధి చెంది ఉంటె 2024లో అధికారం చంద్రబాబుకే అందిస్తారు. ముఖ్యమంత్రి పీఠంపై ఆయన్నే కూర్చుండబెడతారు. ఎందుకంటె తమకు మేలు చేసిన వారినిప్రజలు ఎప్పటికీమరిచిపోరు.అయితే సుదీర్ఘకాలం పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పాలించి జాతీయ స్థాయిలోను చక్రం తిప్పిన చంద్రబాబునాయుడు వంటి మహానేత ప్రజలు జాలి పడి వేసే ఓట్లతో అధికారంలోకి రావాలనుకోవడం బాధాకరం.

-మిథునం, హైదరాబాద్

### మూఢనమ్మకాలను నియంత్రించాలి

దేశవ్యాప్తంగా పటిష్టమైన మూఢనమ్మకాలనియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని సైన్స్‌ప్రచారసంస్థలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తూనేఉన్నా ప్రభుత్వాల నుండి ఆశించిన విధంగా సానుకూల స్పందన రాకపోవడం దురదృష్టకరం. ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన ఈరోజుల్లోనూ మూఢనమ్మకాలు కూడా అదే విధంగా రోజురోజుకూ పెరుగుతున్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. మూఢనమ్మకాల పేరుతో హత్యలు, లైంగిక దాడులు,అత్యాచారాలు, జంతుబలులు యధేచ్ఛగా సాగుతూనే ఉన్నాయి.కుల,మతపట్టింపుల పేరుతో కొన్నిరాష్ట్రాలలో పరువు హత్యలు కూడా జరుగుతున్నా ప్రభుత్వాల నుండి ఎలాంటి సానుకూల స్పందన రావడం లేదు. ప్రజల్లో రోజురోజుకూ పెరుగుతున్న మూఢనమ్మకాలని నియంత్రణ చేయాలంటే పటిష్టమైన మూఢనమ్మకాల నియంత్రణ చట్టాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలి. మూఢనమ్మకాల గురించి పాఠ్యపుస్తకాలలో పొందుపరచాలి. వీటిపై అవగాహన తరగతులు నిర్వహించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళంజిల్లా

### నోటిఫికేషన్‌లో సవరణ అవసరం

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్‌లో జూనియర్ లెక్చరర్ పోస్టులకుగాను మొదటిపేపర్ జనరల్ స్టడీస్‌లోఇంగ్లీష్ తెలుగుపేపర్లు ఉన్నట్లుగానే, రెండో పేపర్ ఆప్షనల్ సబ్జెక్టులో కూడా ఇంగ్లీష్ తెలుగుఉండాలి. కానీ నోటిఫికేషన్‌లో కేవలంఇంగ్లీష్ మాత్రమే అనిఉంది.దీనిని సవరించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పిల్లకాకిపై ఉండేలుదెబ్బ!

**ఒక ప్రయోగాన్ని పథకాన్ని రూపొందించేటప్పుడు పాఠశాలస్థాయిలో ఉండే ఉపాధ్యాయుల కొరత, వసతుల, వనరులేమి సమస్యలను ఏమాత్రం కూడా గమనంలోకి తీసుకోకుండా రుద్దడం దురదృష్టకరం. ఏదైన ఒక విధానపరమైన నిర్ణయం తీసుకునేటప్పుడు రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలు కూడా తీసుకొని వివాదాలు లేకుండా రాష్ట్రవిద్యాశాఖ టి.ఎస్.ఎస్.సి.ఇ.ఆర్.టిలు ఇప్పటికైనా విధానాల రూపకల్పన చేస్తే భవిష్యత్తులో ఎటువంటి విమర్శలు, వివాదాలు లేకుండా విద్యావ్యవస్థ సజావుగా కొనసాగుతుంది. విద్యాశాఖ ఎస్.సి.ఇ. ఆర్.టిలు తన విధానాలను మార్చుకుంటుందా లేదా అనేది సందేహాస్పదమే.**

డాక్టర్ ఏరుకొండ నరసింహుడు

గత కొంతకాలంగా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ, రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణామండలి వివాదాస్పద నిర్ణయాలు తీసుకుంటూ అభాసుపాలవుతూ అటు విద్యార్థులను, ఇటు ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తున్నది. అటువంటి వివాదాస్పద ఉత్తర్వుల జాబితాలో చేరిన మరొకటి జి.ఓ.యం.ఎస్.నెం.33. తేదీ 28.12.2022 రోజున తాజాగా 10వ తరగతి పరీక్షల నిర్వహణపై ఇవ్వబడింది. వాస్తవానికి ఈ ఉత్తర్వు విద్యా సంవత్సరం ప్రారంభంలో ఇవ్వాల్సి ఉండగా సమ్మేటివ్ అసెస్‌మెంట్-1పరీక్షలు 11పేపర్లుగా రాసిన అనంతరం చాలా ఆలస్యంగా డిసెంబరులో మేలుకోవడమే విద్యాశాఖ అలసత్వానికి నిదర్శనం. కొవిడ్‌కు ముందు 10వ తరగతి విద్యార్థులకు 11 పేపర్లతో పరీక్షలు నిర్వహించేవారు. హిందీ మినహా మిగిలిన అన్ని సబ్జెక్టులను రెండు పేపర్లుగా విభజించి పరీక్షలు నిర్వహించేవారు. గత రెండు, మూడు సంవత్సరాలుగా కొవిడ్ మహమ్మారి కారణంగా భౌతికంగా తరగతులు సరిగా జరగకపోవడంవల్ల విద్యార్థులు ఆన్‌లైన్ తరగతులు సరిగా వినకపోవడంవల్ల విద్యార్థుల్లో తగిన అభ్యసన సామర్థ్యాలను దృష్టిలోఉంచుకొని పేపర్ల సంఖ్య తగ్గించడానికి ఉపాధ్యాయ సంఘాల ప్రాతినిధ్యం మేరకు రాష్ట్ర విద్యాశాఖ జి.ఓ.33 ద్వారా 11పేపర్లను ఆరు పేపర్లకు తగ్గించడంతోపాటుగా ఎస్.సి.ఇ.ఆర్.టి ద్వారా మోడల్ పేపర్లను కూడా విడుదల చేసింది. కాని ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ రెండు సబ్జెక్టుల పరీక్షలను ఒకేరోజు ఒక్కొక్క పేపర్‌ను ఒక గంట ముప్పై నిముషాల పాటు నిర్వహించాలని ఉత్తర్వులలో పేర్కొనడం హాస్యాస్పదంగా మారింది. వాస్తవానికి నిర్వాహణలో ఇది చాలా ఇబ్బందికరమైన విషయం.ఒక పేపరు రాసిన వెంటనే ఆ పేపరును తీసుకొని మరో పేపరును విద్యార్థికి స్వల్ప సమయం తేడాతో ఇస్తారు.రెండు పేపర్లను చదువుకోవడానికి మరో ఇరవై నిముషాల సమయం అదనంగా ఇచ్చినా మూడు గంటల ఇరవై నిముషాల పాటు ఈ రెండు పరీక్షలు ఒకే రోజు నిర్వహించబడడం వలన విద్యార్థికి చాలా అన్యాయం జరగడంతోపాటుగా, ఇటు పరీక్ష నిర్వాహకులకు చాలా ఇబ్బందికరమైన విషయం కూడా.అందుకని ఈ రెండు పరీక్షలను వేర్వేరు రోజులలో నిర్వహించాలని తెలంగాణ టీచర్స్ యూనియన్‌తోపాటు అన్ని ఉపాధ్యాయ సంఘాలు విద్యాశాఖను కోరుతున్నా పట్టించుకోవడం లేదు.గతంలో ఒక్కొక్క సబ్జెక్టు రెండు పేపర్లు ఉండగా ఇప్పుడు ఒక సబ్జెక్ట్‌లోని అన్ని పాఠాలను మొత్తం చదివి ఒకేరోజు పరీక్షను రాయాల్సి ఉంటుంది. కాబట్టి విద్యార్థి పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రోజు విడిచి రోజు పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. రెండు పేపర్ల విధానంలో పరీక్షలు ఉన్న సందర్భాలలో సంక్షిప్తరూప ప్రశ్నలు ఎక్కువగా ఉండి విద్యార్థులు తక్కువ సమయంలో ఎక్కువ మార్కులు స్కోర్ చేయడానికి అవకాశం ఉండేది. ఇప్పుడు వ్యాసరూప ప్రశ్నల సంఖ్యను పెంచడం వలన రాసే సమయంఅధికంగా పెరగడమేకాక, ఛాయిస్ విధానాన్ని తగ్గించడం వలన విద్యార్థులు అన్ని ప్రశ్నలకు జవాబులు రాయడానికి సమయం సరిపోక 10 జి.పి.ఏను సాధించడం కష్టంగా మారింది. ఆయా సబ్జెక్ట్‌లకు సంబంధించిన ప్రశ్నాపత్రాల్లోని బ్లూప్రింట్‌లో ఒకటి, రెండు సెక్షన్లలో కూడా ఛాయిస్ పెంచాలని, రెండు మార్కులు, మూడు మార్కుల ప్రశ్నలకు కనీసం 40శాతం ఛాయిస్ ఇవ్వాలని, ప్రశ్నాపత్రాల్లోని మూడవ సెక్షన్‌లో వ్యాసరూప ప్రశ్నల సంఖ్యను



తగ్గించి సంక్షిప్త ప్రశ్నలను పెంచాలని కూడా ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. జిల్లా కేంద్రాల్లోని డి.సి.ఇ.బిలకు ప్రీ ఫైనల్ ప్రశ్నాపత్రాల తయారీకోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను సమకూర్చాల్సి కూడా ఉంటుంది. దీనిపై ప్రభుత్వ ఉత్తర్వులో స్పష్టతను ఎక్కడ కూడా పొందుపరచలేదు.అదేవిధంగా ఆర్.సి.నెం. 185/ఇవిఎల్/ టి.ఎస్.ఎస్.సి.ఇ.ఆర్.టి/ 2021 తేదీ 30.12.2022 ద్వారా స్పెషల్ రివిజన్ క్లాసుల పేరిట మరో టి.ఎస్.ఎస్.సి.ఇ.ఆర్.టి వారు మరో వివాదాస్పద ఉత్తర్వును ఇచ్చారు. వారంతపు సెలవులను,సెలవుదినాలను కూడా మినహాయించకుండా ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు 10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలనే నాన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో తలపెట్టడం విద్యార్థులను, ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయడమే అనే అభిప్రాయం వ్యక్తం అవుతున్నది. గ్రామీణ ప్రాంతాల్లో పరిసరాల్లోని రెండు,మూడు గ్రామాల నుండి విద్యార్థులు తమ పరిసరాల్లోని హైస్కూల్‌కు వస్తారు. ముఖ్యంగా అమ్మాయిలను సాయంత్రం ఆరు గంటల వరకు ఉంచడం వారికి సంబంధించిన రవాణా సౌకర్యంతోపాటుగా భద్రతాపరమైన అంశాలపై జవాబుదారి ఎవ్వరనే ప్రశ్న తలెత్తుతున్నది. సాయంత్రం 5.30 వరకు పాఠశాలలో ఉంచి ఇంటి వద్ద చదువుకునే విధంగా తల్లిదండ్రులు బాధ్యతను, భాగస్వామ్యాన్ని ఎందుకుపెంచడం లేదో అర్థంకావడం లేదు. పాఠశాలలో కేవలం మధ్యాహ్నభోజన సౌకర్యం మాత్రమే ఉన్నది. ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం ఆరుగంటల వరకు విద్యార్థులకు ఉదయం టిఫిన్,సాయంత్రం స్నాక్స్ ఇవ్వడానికి విద్యాశాఖ నుండిపాఠశాలలకు ఎటువంటి నిధులు లేవు. ఆయా పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సహకారంతో గ్రామస్తుల వద్ద నుండి వీటిని సమకూర్చడానికి భిక్షాటన చేయాల్సిరావడం దురదృష్టకరం. జాయిఫుల్ లర్నింగ్‌కు, ఆర్.టి.ఐకి విరుద్ధంగా వారాంతపు, ప్రభుత్వ సెలవు దినాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ, పాఠశాల విద్యాశాఖ అధికారుల మధ్య సమన్వయ లోపం చాలా స్పష్టంగా కనబడుతున్నది. ఎస్.సి.ఇ.ఆర్.టి గతంలో ఎప్పుడూ నేరుగా ఉపాధ్యాయులకు ఆదేశాలు ఇచ్చేదికాదు. ఏ ఆదేశాలైనా పాఠశాల విద్యాశాఖ ద్వారానే వచ్చేవి. కాని ఈ మధ్యకాలంలో నేరుగా పాఠశాల విద్యాశాఖతో సంబంధం, సమన్వయం లేకుండానే పాఠశాలకు సంబంధించిన పనిదినాలపైనా, సెలవులపైనా పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన అకాడమిక్ క్యాలెండర్‌కు భిన్నంగా ఎస్.సి.ఇ.ఆర్.టి దాని పరిధిని దాటి ఆధిపత్య ధోరణితో కూడిన ఆదేశాలను జారీచేయడం వివాదాస్పదమై విమర్శలకు దారితీయడమేకాక ఎవరి ఆదేశాలను పాటించాలో ఉపాధ్యాయులలో ఒక గందరగోళపరిస్థితి నెలకొనడానికి కారణమవుతున్నది.ఎ.సి గదుల్లో కూర్చొని నిర్ణయాలు తీసుకునే అధికారులు తమ పదవులను, డిప్యూటేషన్లను పదికాలాలపాటు కాపాడుకోవడం కోసం ఈ ప్రయోగాలు చేస్తున్నారనే విమర్శ ఉండనే ఉన్నది. ఒక ప్రయోగాన్ని పథకాన్ని రూపొందించేటప్పుడు పాఠశాలస్థాయిలో ఉండే ఉపాధ్యాయుల కొరత, వసతుల, వనరులేమి సమస్యలను ఏమాత్రం కూడా గమనంలోకి తీసుకోకుండా రుద్దడం దుర దృష్టకరం. ఏదైన ఒక విధానపరమైన నిర్ణయం తీసుకునేటప్పుడు రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలు కూడా తీసుకొని వివాదాలు లేకుండా రాష్ట్రవిద్యాశాఖ టి.ఎస్.ఎస్.సి.ఇ.ఆర్.టిలు ఇప్పటికైనా విధానాల రూపకల్పన చేస్తే భవిష్యత్తులో ఎటు వంటి విమర్శలు, వివాదాలు లేకుండా విద్యావ్యవస్థ సజావుగా కొనసాగుతుంది. విద్యాశాఖ ఎస్.సి.ఇ. ఆర్.టిలు తన విధానాలను మార్చుకుంటుందా లేదా అనేది సందేహాస్పదమే.●

(రచయిత:రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ టీచర్స్ యూనియన్)

# విశ్రాంత బొగ్గు కార్మికులను ఆదుకోండి

ఆళవందార్ వేణు మాధవ్

ఒకే కుటుంబం, ఒకే గమ్యం, ఒకే లక్ష్యం అనే నినాదంతో ఉద్యోగులు, అధికారులు ఐక్యంగా కలిసి పని చేసి సింగరేణి సంస్థ వార్షిక లక్ష్యాలు సాధిస్తూ దేశంలోనే అత్యధిక వృద్ధి రేట్ పెరుగుదల సాధించడంలో ఉద్యోగుల భాగస్వామం ఎంతో ఉంది. తమ వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి ప్రాణాలను పణంగా పెట్టి గాలి, వెలుతురు లేని గనుల్లోకి వెళ్లి బొగ్గు వెలికితీసి ప్రపంచానికి వెలుగు నింపిన గని కార్మికులను సరిహద్దుల్లో పనిచేస్తున్న సైనికులతో పోల్చిన రాజకీయ నాయకులు బొగ్గు విశ్రాంత కార్మికులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కరోనా మహమ్మారి సమయంలో కూడా పని చేసి 'కోల్ వారియర్స్'అని పొగిడిన ప్రభుత్వాలు విశ్రాంత ఉద్యోగుల పట్ల చిన్నచూపు చూస్తున్నాయి. ఎన్నో పోరాటాల ఫలితంగా బొగ్గు విశ్రాంత కార్మికులకు 1998 నుంచి పెన్షన్ లభిస్తుంది. కానీ ఈ పెన్షన్ పారిశ్రామిక వినియోగధరల సూచిక ప్రకారం పెరగడం లేదు. పదవీ విరమణ పొందిన సమయంలో ఎంత పెన్షన్ నిర్ణయించారో జీవితాంతం అంతే లభిస్తుంది. వెయ్యి రూపాయల లోపు పెన్షన్ తీసుకునేవారు వేలసంఖ్యలోఉన్నారు. రాజకీయ నాయకులు (నేర ప్రవృత్తి) కలవారు చట్టసభల్లో జీవితకాలం పెన్షన్ పెంచుకునేందుకు చట్టం సవరించుకున్నారు. కేంద్ర ప్రభుత్వం మాజీ సైనికులకు పెన్షన్ చట్టం సవరించి 'వన్ ర్యాంక్- వన్ పెన్షన్' పథకం ప్రకారం పెంచింది. ఎన్నో రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రిబ్యూటరీ పెన్షన్‌పథకం రద్దుచేసి పాత పెన్షన్ స్కీం అమలు పరుస్తున్నారు. రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి వేతన ఒప్పంద సమయాల్లో వేతనసవర ణతోపాటు కరవు భత్యంతో కూడిన పెన్షన్‌సమీక్షించి సవరించుకుంటుంటే పెన్షన్‌పెరుగుతుంది. బ్యాంక్ ఉద్యోగులకు కూడా కరవు భత్యంతో కూడిన పెన్షన్ లభిస్తుంది. దేశంలో అమ్మకం అయ్యే ప్రతి టన్నుబొగ్గుపై ఇరవై రూపాయలు పెన్షన్ ఫండ్‌కు మరలింపు ప్రతిపాదన అన్ని బొగ్గుసంస్థల యాజమాన్యాలు అమలు పరిస్తే పెన్షన్ ఫండ్ పెరిగే అవకాశం కలదు. యాజమాన్యాల వద్ద బొగ్గువిశ్రాంత కార్మికులు చేసిన నేరం ఏమిటి? బొగ్గుసంస్థల యాజమాన్యాలు ద్వంద్వ నీతి పాటిస్తూ విశ్రాంత అధికారులకు 25లక్షల రూపాయలు, ఉద్యోగులకు కేవలం 8లక్షల పరిమితి కలిగిన మెడికల్ కార్డ్ జారీ చేయడం జరిగింది. ఈ కార్డులను అత్యవసర సమయంలో వినియోగించుకునేందుకు విశ్రాంత ఉద్యోగులు ఒప్పంద ఆస్పత్రులకు వెళ్లితే అక్కడ చెల్లుబాటు కావడంలేదు.రక్తపోటు, మధుమేహం,గుండె, ఊపిరితిత్తులు,మూత్రపిండాల జబ్బుతో బాధపడుతున్న విశ్రాంత ఉద్యోగులు నెలవారీ మందులు తీసుకునేందుకు వారు పదవీ విరమణ పొందిన ప్రదేశాల్లో ఉన్న సింగరేణి ఆస్పత్రుల్లో తీసుకోవడం, దూరప్రాంతాల్లో ఉన్న వారికి కష్టంతో కూడుకున్నది. సింగరేణి ఆస్పత్రిలో శస్త్రచికిత్సల కొరకు చేరితే మెడికల్ కార్డులో ఉన్నసొమ్ములో నుంచి కోతవిధిస్తున్నారు.చాలీచాలని పెన్షన్‌తో జీవిస్తున్న వారిపై గోరుచుట్టు రోకలిపోటు చందనంగా ఉంది వీరిపరిస్థితి.ఈ విశ్రాంత ఉద్యోగులకు జారీచేసిన మెడికల్ కార్డులు కేవలం తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సింగరేణి యాజమాన్యం ఒప్పందం చేసుకున్న ఆస్పత్రుల్లో చెల్లుబాటు అవుతున్నాయి.మరిఇతర రాష్ట్రాల్లో జీవిస్తున్న విశ్రాంతకార్మికుల పరిస్థితి ఏమిటి? ప్రతి ఐదుసంవత్సరాలకు ఒకసారి బొగ్గుగని కార్మికులకు వేతన ఒప్పందం జరుగుతుంది.2021 జులై 1నుంచి 11వ వేతన ఒప్పందం కొరకు కోల్‌ఇండియా, జాతీయ కార్మిక సంఘ నాయకులమధ్య ఇప్పటివరకు ఏడుసార్లు సమావేశాలు జరిగినప్పటికీ ఒప్పందంజరగలేదు.ప్రతి సమావేశంలో కేవలం కార్మికులకు మినిమం గ్యారంటీ బెనిఫిట్స్‌పై చర్చ జరుగుతుంది. ●



# ఆంధ్రాలో బిఆర్‌యస్‌వైపు తటస్థుల చూపు!

కైలసాని శివప్రసాద్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారిక గణాంకాల ప్రకారం నాలుగుకోట్ల ఏడు లక్షల మంది ఓటర్లుగా నమోదు చేసుకుని ఉన్నారు. వీరిలో వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు, మద్దతుదారులు ఎన్నికల సమయంలో వారివారి పార్టీలకు అనుకూలంగా ఓట్లు వేసుకుంటారు. అదేవిధంగా రైతులు, నిరుద్యోగులు, వివిధ రకాల కులసంఘాలు, ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాలు లాంటి అనేకరకాల సంఘాలు తమకు ఉపయోగపడే పార్టీని ఎంచుకుని ఎన్నికల్లో ఆపార్టీకి తమవర్గం చేత ఓట్లు వేయిస్తుంటారు. వీటికి భిన్నంగా ఎటువంటి వ్యక్తిగత లాభం ఆశించకుండా కేవలం రాష్ట్రాభివృద్ధినిఆశించి ఓట్లువేసే కొందరుఉంటారు. వారే తటస్తులు. ఈ తటస్తులలో అన్నివర్గాల ప్రజలు ఉంటారు. కుల, మత, బంధుప్రీతికి అతీతంగా రాష్ట్రప్రజల శ్రేయస్సుదృష్ట్యా వీళ్ల ఓట్లు వేస్తుంటారు. తటస్త ఓటర్లు 15 నుంచి 18 శాతం ఉంటారు. ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి రావాలన్నా తటస్తుల ఓట్లే కీలకం అనడంలో ఎటువంటి సందేహం లేదు. రాజకీయ పార్టీల అధినేతలు ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలు, చేసే ప్రసంగాలు ఈ తటస్తులను ఆకట్టుకునేందుకే అని కచ్చితంగా చెప్పవచ్చు. గత ఏడు దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేవలం రెండు కులాల ఆధిపత్యంలో మనుగడ సాగిస్తుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెలంగాణా నుంచి విడిపోయి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో కులాల ఆధిపత్యపోరు పరాకాష్ఠకు చేరింది. దీనితో రాష్ట్రం రావణకాష్ఠంగా మారింది. రాష్ట్రంలో ఉన్న అధికార వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష పార్టీలైన తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలకు కడిగినా పోనంతగా కుల మరకలు అంటుకుని ఉన్నాయి.జాతీయ పార్టీలైన కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతాపార్టీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజల విశ్వాసం పూర్తిగా కోల్పోయాయి.రాష్ట్రంలో ఉన్న తటస్తులు ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ కొరకు ఎంతోకాలం నుంచి ఎదురు చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సారథ్యంలోని తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఇటీవల భారత రాష్ట్ర సమితి అనే జాతీయ పార్టీగా ఆవిర్భావం జరిగిన సంగతి జగద్వితమే. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న తటస్తులు చూపు కె.సి.ఆర్ నాయకత్వంలోని బి.ఆర్.యస్‌వైపు మళ్లినట్లు స్పష్టంగా తెలుస్తుంది. బి.ఆర్.యస్ పార్టీకి సమర్థవంతమైన నాయకత్వ లక్షణాలు కలిగిన కెసిఆర్ సారథ్యమే తటస్తులు బి.ఆర్.యస్ వైపు చూడడానికి ప్రధాన కారణంగా తెలుస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కెసిఆర్ సారథ్యంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ మనుగడపై అనేక రకాల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అనుమానాలు అన్నీ రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు, ఆ రాజకీయ పార్టీలకు వత్తాసు పలికే కొందరు ఉద్యోగ సంఘ నేతలు సృష్టిస్తున్నవే కావడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శ్రేయస్సు ఆకాంక్షించే ప్రజలలో భారత రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై నామమాత్రపు వ్యతిరేకత కూడా లేదు అనేది నిర్వివాదాంశం. పోరాటయోధునిగా, కార్యసాధకునిగా రాష్ట్ర ప్రజల హృదయాలలో కె.సి.ఆర్‌కు మహోన్నత స్థానంఉంది. అదేసమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని రాజకీయ పార్టీల అధినేతలు అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలు,




పాలనా వైఫల్యాలతో ప్రజలు విసిగివేసారిపోయారు. రాష్ట్రవిభజన సమయంలో రాష్ట్రానికి చెందిన రాజకీయ పార్టీల అధినేతలు అందరూ ద్వంద్వప్రమాణాలు అనుసరించి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు అనేది నిర్వివాదాంశం.అదేవిధంగా కట్టుబట్టలతో నడిరోడ్డుపై నిలబడ్డ నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి సంజీవనిగా భావించే ప్రత్యేకహోదాను ప్యాకేజీ కొరకు తాకట్టుపెట్టిన వైనం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడిగా భావించే పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించినా కేంద్రనిధులతో పోలవరం ప్రాజెక్టునుపూర్తి చేయలేక నిర్మాణాన్ని అటకెక్కించిన వైనం, విభజన చట్టంలోని అంశాలు సాధించడంలో గత,ప్రస్తుత పాలకుల వైఫల్యం ఇప్పటికే ప్రపంచానికి తేటతెల్లమైంది. రాష్ట్రంలో ఉన్న మూడు రాజకీయ పార్టీల అధినేతలు ప్రధాని నరేంద్రమోడీ నీడలో సేద తీరాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.ఈ పరిస్థితులలో వీరు విభజన చట్ట ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన అంశాలపై ఏమాత్రం చిత్తశుద్ధితో పోరాడుతారో ప్రజలు సులభంగా అర్థం చేసుకోవచ్చు. 32మంది తెలుగు ప్రజల ప్రాణత్యాగాల ఫలితంగా ఏర్పడ్డవిశాఖ ఉక్కు కర్మాగారాన్ని కేంద్రప్రభుత్వం ప్రైవేట్‌పరం చేస్తున్నా కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకునేందుకు ప్రయత్నించకుండా చోద్యంచూస్తూ కుక్కిన పేనువలే నిమ్మకుండిపోయిన ఈ రాజకీయ పార్టీల నేతలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఎలా విశ్వసిస్తారు? ఇటువంటి పరిణామాలు అన్నీ రాష్ట్రంలోని తటస్తుల మనస్సు కెసిఆర్ నాయకత్వంవైపు మళ్లేటట్లు చేసింది.అప్పట్లో రాష్ట్రసాధన ఉద్యమ సమయంలో కెసిఆర్ ఆంధ్రప్రాంత సంస్కృతి,వంటలపై కొన్నివ్యాఖ్యలు చేసి ఉండవచ్చు. ఆ వ్యాఖ్య లు కేవలం కార్యసాధనలో భాగంగా వ్యూహాత్మకంగా చేసినవే కానీ ఆంధ్రప్రాంతం,ఆంధ్రప్రాంతప్రజలపై ద్వేషంతోకాదు అనేది కెసిఆర్ ఈ తొమ్మిది సంవత్సరాలపరిపాలన సుస్పష్టం చేస్తుంది. కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో విద్య, ఉద్యోగ,ఉపాధి, వ్యాపారం కొరకు స్థిరపడిన ఆంధ్రులు అత్యధిక భాగం బి.ఆర్.యస్ పార్టీతో, ఆపార్టీ ప్రజాప్రతినిధులతో విడదీయరాని అనుబంధం ఏర్పరచుకోవడమేదానికి నిదర్శనంగాచెప్పవచ్చు. రాష్ట్రసాధన సమయంలో తాను నమ్మిన సిద్ధాంతం కొరకు ఎన్ని కష్టాలు,విమర్శలు ఎదురైనా వెనుకంజ వేయకుండా తనపై రాష్ట్ర ప్రజలు పెట్టుకున్న ఆశలు అడియాసలు చేయకుండా తనప్రాణాన్ని సైతం పణంగాపెట్టి తనను నమ్ముకున్న ప్రజలకురాష్ట్రాన్నిసాధించి పెట్టిన ధీరోదాత్తులు కెసిఆర్. అదే కెసిఆర్ ప్రస్తుతం దేశ ప్రయోజనాలను కాపాడేందుకు నడుం బిగించారు. అందులో భాగంగానే దేశంలో రాజకీయనాయకుడు చేయనివిధంగా కెసిఆర్ కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం పోరాటం చేస్తున్నారు.ఈ పరిణామాలు పరిగణనలోకి తీసుకుని ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలోని బి.ఆర్.యస్ పార్టీ ఒక్కటే గాడిలో పెట్టగలదని తటస్తులు బలంగా విశ్వసిస్తున్నారు.కెసిఆర్ ఇప్పటికే రైతు పక్షపాతిగా ముద్రపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. దేశ వ్యాప్తంగా ఉన్న నీటివనరులపై కెసిఆర్‌కు అపార పరిజ్ఞానంఉంది. అందువలన కెసిఆర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలవరంతో పాటూ మిగిలినఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేసి తెలంగాణావలే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే అవకా శం ఉంటుంది అని భావించి ఆంధ్రప్రదేశ్‌లో బి.ఆర్.యస్‌పార్టీకి అండగా నిలబడేందుకు రాష్ట్రంలోని తటస్తులు నడుంబిగించినట్లు తెలుస్తుంది.ఇప్పటికే బి.సి, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ లాంటి బలహీనవర్గాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారం సంపాదించి పెట్టాలని వ్యూహరచన చేస్తున్న భారత రాష్ట్రసమితి పార్టీకి తటస్తులమద్దతు కూడా తోడవడంతో ఆ పార్టీ మనుగడ రాష్ట్రంలో ఏవిధంగా ఉంటుందో వేచిచూడాల్సిందే. ●

# ప్రపంచాన్ని హడలెత్తిస్తున్న కొత్త వేరియంట్లు

**జెనీవా, జనవరి 5:** ప్రపంచదేశాలను కరోనా మహమ్మారి ఇప్పటికీ హడలెత్తిస్తోంది. కొత్తకొత్త వేరియంట్లతో వైరస్ ఏక్షణంలో ఏ కొత్త వేరియంట్ బయటికి వస్తుందో తెలియని పరిస్థితి. కరోనా ఉప వేరియంట్‌గా ఒమిక్రాన్ వెలుగు లోకి వచ్చినతర్వాత అనేక ఉప వేరియంట్లు బయటపడ్డాయి. ఇపుడు ఎక్స్‌బిబి15 ప్రపంచ దేశాలను హడలెత్తిస్తోంది. కాగా ప్రపంచ వ్యాప్తంగా గురువారం నాటికి 66.68 కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.04 లక్షల మంది చనిపోయారు. రికవరీలు 63.85కోట్లమంది కరోనానుంచి రికవరీకాగా మరో 2.16 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.32 కోట్ల మందికికరోనాసోకి 19.83 లక్షల మందిచనిపోయారు. మరో 7522 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 23.78 కోట్లమంది కోలుకోగా మరో 34.79లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.18 కోట్లమందికి కరోనాసోకి మరో 15.81 లక్షలమందిచనిపోయారు. మరో 10,127 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 11.65కోట్లమంది రికవరీకాగా మరో 37.78 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 20.83 కోట్లకుపైగా నమోదుకాగా 15.14 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 19.42కోట్లకుపైగా ఉననఆనయి. మరో 1.25 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. వీరుకాకుండామరో 14, 291 మందిపరిస్థితి విష మించింది. దక్షిణ అమెరికా దేశా ల్లో మొత్తం 6.70 కోట్లమందికి వైరస్‌సోకి 13.42 లక్షలమంది చనిపోయారు. మరో 10,314 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 6.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 10.45 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనాకేసులు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2,58,368 మంది చనిపోయారు. 19 ద్వీపకల్ప దేశాల పరంగాచూస్తే 1.36 కోట్లమందికి కరోనా సోకి వారిలో 23,504 మంది చనిపోయారు. రికవరీలు 1.34 కోట్లకు పైగా నమోదు కాగా మరో 2,61,299 మంది మృత్యువుతో పోరాటం చేస్తున్నారు.

**66.68 కోట్లకు చేరిన ప్రపంచ కరోనా కేసులు**

**67.04 లక్షలకు పెరిగిన వైరస్ మృతులు**

# హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్‌గా

## కుల్‌దీప్‌సింగ్ పఠానియా ఏకగ్రీవ ఎన్నిక



**ధర్మశాల, జనవరి 5:** హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్‌గా కుల్‌దీప్‌సింగ్ పఠానియా గురువారం అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పఠానియా ముజువాణి ఓటు ద్వారా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాక ఆయనను ముఖ్యమంత్రి సుఖ్‌విందర్‌సింగ్ సుఖు, ప్రతిపక్ష నేత జైరామ్ ఠాకూర్ స్పీకర్ ఆసనం వరకు తోడ్కొని వెళ్లారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడైన కుల్‌దీప్‌సింగ్ పఠానియా ఐదుసార్లు ఎమ్మెల్యేగా సేవలందించారు. చంబా జిల్లాలోని భటియ్యాట్ నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న పఠానియా స్పీకర్ పదవికి ఆయన ఒక్కరే అభ్యర్థిగా రంగంలో ఉన్నారు. దాంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. కాగా, పఠానియా తరపున బుధవారం పార్టీ నాయకులు మూడు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. పార్టీ సీనియర్ నేతల సమక్షంలో విధానసభ కార్యదర్శి యశ్‌పాల్‌కు పఠానియా తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. విధానసభకు 1985, 1993, 2003, 2007, 2022 సంవత్సరాల్లో పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే 1993, 2003 ఎన్నికల్లో మాత్రం ఆయన స్వంతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు.



# ఢిల్లీ మాజీ మంత్రి మమ్మల్ని బెదిరించారు

## తీహార్ జైలు అధికారులఫిర్యాదు

**న్యూఢిల్లీ, జనవరి 5:** మనీలాండరింగ్ కేసులో తీహార్ జైలులో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ మాజీమంత్రి సత్యేందర్‌జైన్ జైలు అధికారులను బెదిరించినట్లు ఫిర్యాదు దాఖలైంది. మనీలాండరింగ్ కేసులో గతేడాది మే 31న సత్యేందర్‌జైన్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి జైన్ తీహార్ జైలులో ఉంటున్నారు. జైన్ తమను బెదిరిస్తు న్నారని, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారని కొందరు అధికారులు జైళ్లశాఖ డైరెక్టర్ జనరల్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదీదారుల్లో తీహార్ ప్రిజన్ ఎఐజి, సూపరింటెండెంట్ ఆఫ్ జైల్ నెంబర్ 7(ఎస్‌సిజె 7), డిప్యూటీ సూపరింటెండెంట్, అసిస్టెంట్ సూపరింటెండెంట్, తీహార్ జైలు న్యాయాధికారి ఉన్నారు. తాము జైన్‌కు షోకాజ్ నోటీస్ ఇచ్చేందుకు వెళ్లినపుడు ఆయన తమను బెదిరించారని డిప్యూటీ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ జైదేవ్ డిసెంబర్ 8న ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొ న్నారు. జైలులో అనుచితంగా ప్రవర్తించినందుకు సమాధానం చెప్పాలని ఆ నోటీస్ ఇచ్చామని అధికారులు తెలిపారు. ఇదంతా చేస్తున్నది న్యాయాధికారి అని నాకు తెలుసు. ఆయనను సిసిటివి ఫుటేజీ ఇవ్వాలని అడుగుతాను. ఎస్‌సిజె 7 రాజేశ్ చౌదరిని వదిలే ప్రసక్తే లేదు. అతని సంగతి చూస్తాను. ఉద్యోగం ఎలా చేయాలో అతనికి నేర్పిస్తాను. నాకు వ్యతిరేకంగా వ్యవహరించిన ఉద్యోగులెవ్వరినీ విడిచిపెట్టే ప్రసక్తే లేదంటూ బెదిరించారన్నారు.

### యుపి సిఎం కాషాయ దుస్తులపై వివాదం

# ఆధునికంగా కనిపించాలంటూ కాంగ్రెస్ సీనియర్ నేత హితవు



**ముంబయి, జనవరి5:** కాంగ్రెస్ సీనియర్ నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి హుస్సేన్ దల్వాయి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వస్త్రధారణపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సిఎం యోగి కాషాయ దుస్తులు ధరించడం మానే యాలని ఆయన వ్యాఖ్యా నించారు. ఆదిత్యనాథ్ తన రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించాలంటే ఆధునిక దుస్తులు ధరించడం అల వరచుకోవాలని అన్నారు. ఈ మేరకు యుపి సిఎంపై కాంగ్రెస్ నేత తీవ్ర విమర్శలు చేశారు. వచ్చే నెలలో లక్నోలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ జరగనుంది. ఈ క్రమంలో దేశ, విదేశీ పెట్టుబడిదారులను ఆక ర్షించడానికి యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ రెండు రోజుల నిమిత్తం దేశ ఆర్థిక రాజధాని ముం బైలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా దల్వాయి మాట్లాడుతూ మహారాష్ట్ర నుంచి యోగి పరిశ్రమ లను తీసుకెళ్లకుండా తన సొంత రాష్ట్రంలో కొత్త పరిశ్రమ లను ఏర్పాటు దిశగా కృషి చేస్తే బాగుంటుందని మండి పడ్డారు. పరిశ్రమ లకు మహారాష్ట్ర మంచి సదు పాయాలను కల్పించింది. కాబట్టి ఇక్కడి నుంచి పరిశ్రమలను తీసు కోకుండా రాష్ట్రంలో కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవాలి. వాటి అభివృద్ధికి అవసర మైన అనుకూల వాతా వరణాన్ని కల్పించండి. పరిశ్రమ అనేది ఆధుని కతకు ప్రతీక. యూపి సిఎం కొంత ఆధునికతను పెంపొందించుకోవాలి. ప్రతిరోజు మతం గురించి మాట్లాడకండి. కాషాయ బట్టలు ధరించడం మానేయండి. కొంచెం మాడ్రన్‌గా ఉండటానికి ప్రయత్నించండి. ఆధునిక ఆలోచనలను అలవరచుకోవాలి అంటూ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా ఉత్తరప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి, గ్లోబల్ ఇన్వెస్టర్స్, సమ్మిట్‌కు విదేశీ పెట్టుబడిదారులను ఆహ్వానించడానికి రాష్ట్రంలోని వివిధ రంగాలలో ఉన్న అవకాశాలను వారికి అందించేందుకు స్వయంగా సిఎం రంగంలోకి దిగారు. దేశంలోని ప్రముఖ వ్యాపారవేత్తలు, బ్యాంకర్లతో పాటు ప్రముఖ సినీ ప్రముఖులతో గురువారం సమావేశమవనున్నారు. అలాగే దేశ ఆర్థిక రాజధాని ముంబై నుంచి దేశీయ రోడ్‌షోలను ప్రారంభించనున్నారు.



# విలియం నా కాలర్ పట్టుకుని తోసేశాడు: ప్రిన్స్ హ్యారీ

**లండన్, జనవరి 5:** భార్య ప్రేమ, వివాహ బంధం కోసం రాచరికాన్ని వదులుకున్న ప్రిన్స్ హ్యారీ బ్రిటన్ రాజకుటుంబానికి దూరమయ్యారు. నటి మేఘన్ మెర్కెల్‌తో పెళ్లి విషయంలో ఆయనకు కుటుంబంతో అభిప్రాయభేదాలు తలెత్తిన విషయం విదితమే. అయితే ఓ సారి ఆమె గురించి హ్యారీ, ఆయన అన్న ప్రిన్స్ విలియం మధ్య పెద్ద గొడవే జరిగి అది భౌతిక దాడికి దారితీసింది. తన స్వీయ జీవిత చరిత్ర పుస్తకం స్పేర్‌లో హ్యారీ ఈ సంచలన విషయాలను బయటపెట్టారు. జనవరి 10నో స్పేర్' పుస్తకాన్ని హ్యారీ ఆవిష్కరించనున్నారు. ఈలోగా ఈ పుస్తకంలోని కొన్ని కీలక అంశాలను ఒక పత్రిక ప్రచురించింది. 2019లో ఈ ఘటన జరిగినట్లు హ్యారీ తన పుస్తకంలో పేర్కొన్నారు. లండన్‌లోని మా ఇంట్లో మేఘన్ గురించి నాకు, విలియంకు మధ్య వాగ్వాదం మొదలైంది. ఆమె మొరటు మనిషి అని విలియం ఆరోపించాడు. నాకు కోపం వచ్చింది. మీడియా చెప్పిందే గుడ్డిగా నమ్ముతున్నావా? అని అరిచాను. ఆ వాగ్వాదం కాస్తా తీవ్రంగా మారింది. విలియం నా కాలర్ పట్టుకుని లాగి నేలపైకి తోసేశాడు. దీంతో నేను శునకానికి ఆహారం వేసే గిన్నెపై పడిపోయాను. ఆ గిన్నె విరిగి ఆ ముక్కలు నా వెన్నుకు గుచ్చుకున్నాయి. ఇదంతా క్షణాల్లో జరిగింది. కిందపడ్డ నన్ను కనీసం పైకి లేపలేదు. నేను లేచి విలియంను వెళ్లిపొమ్మని అరిచాను. విలియం బయటకు వెళ్తూ, ఇదంతా మేఘన్‌కు చెప్పాల్సిన అవసరం లేదు అని అన్నాడు. నేను కూడా వెంటనే ఈ విషయాలన్నీ మేఘన్‌కు చెప్పలేదు. కానీ ఆ తర్వాత నా గాయాలను చూసి ఆమెకు ఏం జరిగిందో చెప్పమని బలవంతం చేసింది. అదంతా విని ఆమె ఆశ్చర్యపోలేదు కానీ చాలా బాధపడింది అని హ్యారీ తన గతాన్ని గుర్తుచేసుకున్నారు. అమెరికా నటి అయిన మేఘన్ మెర్కెల్‌ను హ్యారీ 2018లో ప్రేమ వివాహం చేసుకున్నారు. ముందు నుంచే మేఘన్ విషయంలో రాజకుటుంబంలో విభేదాలున్నాయి. పెళ్లి తర్వాత ఇవి మరింత తీవ్రమవడంతో 2020లో హ్యారీ-మేఘన్ దంపతులు రాచరిక విధులను వదులుకొని అమెరికాలో స్థిరపడ్డారు. మేఘన్ విషయంలో కుటుంబం చూపిన వివక్ష కారణంగానే తాను కుటుంబానికి దురమయ్యానని హ్యారీ అనేకసార్లు బహిరంగంగానే వెల్లడించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 185

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,79,319

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి5:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 185కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,79,319 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,46,055 మంది కోలుకోగా 2554మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,710కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,725కి చేరగా,79,88,168 మంది వరకు కోలుకున్నారు.1,48,417మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,667కి చేరింది.అందులో 67,55,700మంది కోలుకున్నారు. 71,561మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,144 చేరింది. అందులో 40,31,527మంది కోలుకున్నారు. 40,308మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,478కి చేరింది. అందులో 35,56.339 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ఫిలిప్పీన్స్‌లో భారత్ కబడ్డీ కోచ్ దారుణ హత్య

**మనీలా, జనవరి 5:** పిలిప్పీన్స్ రాజధాని మనీలాలో దారుణ సంఘటన వెలుగు చూసింది. భారత్‌లోని పంజాబ్, మోగా ప్రాంతానికి చెందిన కబడ్డీ కోచ్ గుర్‌ప్రీత్ సింగ్ గింద్రూ (43)ను దుండగులు కాల్చి చంపినట్లు మనీలా పోలీసులు తెలిపారు. గుర్‌ప్రీత్ నాలుగేళ్ల క్రితం పిలిప్పీన్స్ వెళ్లాడు. పని పూర్తిచేసుకుని ఇంటికి వచ్చిన క్రమంలో ఇంట్లోకి చొరబడిన కొందరు దుండ గులు కాల్పులు జరిపారు. దీంతో తలలో తూటాలు దిగి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. కబడ్డీ కోచ్‌ను దుండగులు ఎందుకు హత్యచేశారు, దాడికి గత కారణాలేంటనే విషయంపై ఎలాంటి స్పష్టత లేదు. కెనడాలోని ఒంటారియాలో మరో భారతీయుడు హత్యకు గురయ్యాడు. పంజాబ్‌కు చెందిన మోహిత్ శర్మ (28) నిర్మాణుష్య ప్రాంతంలో కారు వెనకసీటులో మృతి చెంది కని పించాడు. కొద్ది రోజులుగా విదేశాల్లో భారత సంతతి వ్యక్తులపై దాడులు, హత్యలు పెరిగి పోతున్నాయి. భారతీయులపై దాడులు పెరిగిన క్రమంలో కెనడాలో ఉన్న పౌరులు అప్రమత్తంగా ఉండాలని భారత విదేశాంగ శాఖ మార్గదర్శకాలు కూడా జారీచేసిన విషయం విదితమే.

# వందేభారత్‌పై రాళ్లదాడి బెంగాల్‌లో కాదు బీహార్‌లో :సిఎం మమతాబెనర్జీ

## ఒకదాడి బెంగాల్‌లో, మరొకటి బీహార్‌లో : రైల్వే అధికారులు



**కోల్‌కతా, జనవరి 5:** పశ్చిమబెంగాల్‌లోని హౌరా నుంచి న్యూజల్పాయిగుడి వరకు ఇటీవల ప్రారంభమైన వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌పై జరిగిన రాళ్లదాడి మరోసారి వివాదాస్పదమైంది. ఆ రైలు బీహార్‌లో ప్రయాణిస్తున్న సమయంలో రాళ్లదాడి జరిగిందని, తమ రాష్ట్రంలో కాదని బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ తాజాగా పేర్కొనడంతో మరోసారి ఈ వివాదంపై చర్చ జరుగుతోంది. తప్పుడు సమాచారంతో బెంగాల్‌కు చెడ్డపేరు తీసుకొస్తున్నవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మమత హెచ్చరించారు. ఇదే అంశంపై ఈస్టర్న్ రైల్వే అధికారులు వివరణ ఇచ్చారు. ఒక రాళ్లదాడి ఘటన బీహార్‌లో జరగ్గా, మరోదాడి బెంగాల్‌లో జరిగిందని అధికారులు వివరించారు. రైలులోని సిసి కెమెరా ఫుటేజీ ఆధారంగా.. రాళ్లు రువ్వినవారిని గర్తించినట్లు గురువారం వారు వెల్లడించారు. కాగా,వందేభారత్‌పై రాళ్లదాడి జరిగింది బెంగాల్‌లో కాదు, బీహార్‌లో అని మమత అన్నారు. ఇప్పటివరకు వందేభారత్ రైలు తమ రాష్ట్రానికి కేటాయించ నందున బీహార్ ప్రజలు గుర్రుగా ఉన్నారని, అందుకే వారు దాడి చేశారని మమత చెప్పుకొచ్చారు. బీహార్‌లోని ప్రస్తుత ప్రభుత్వం బిజెపితో లేనందున వారికి రైలు రాలేదు. కేవలం ఆ కారణంతో ఆ రాష్ట్రానికి వందేభారత్ సేవలను తిరస్కరించడం సరికాదని కూడా మమత అన్నారు. డిసెంబర్ 30న హౌరా నుంచి వందేభారత్ రైలును ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత జనవరి 2న మాల్దా పట్టణానికి 50 కిలోమీటర్ల దూరంలోని కుమార్‌గంజ్(బెంగాల్) రైల్వేస్టేషన్ సమీపంలో రాళ్లదాడి జరిగింది. ఆ దాడిలో ఓ కోచ్ గ్లాస్‌డోర్ ధ్వంసమైంది. మరుసటిరోజు రెండో రాళ్లదాడి బీహార్‌లోని కిషన్‌గంజ్ జిల్లాలో జరిగింది. ఈ ఘటనలో కోచ్ కిటికీలు ధ్వంసమయ్యాయి.

# ఇడియట్స్ అంటూ కాంట్రాక్టర్ కళ్లద్దాలు పగులగొట్టిన ఎమ్మెల్యే!

**బెంగళూరు, జనవరి5:** కర్ణాటకలోని రాయ్‌చూర్‌లో నిర్మాణ పనుల ప్రాజెక్టును తనిఖీ చేసేందుకు వచ్చిన జెడిఎస్ ఎమ్మెల్యే రాజా వెంకటప్ప సహనం కోల్పోయారు. ఈ పనుల్లో జాప్యం ఎందుకు జరుగుతోందంటూ నిర్మాణ పనుల బాధ్యులపై మండిపడ్డారు. అక్కడ ఉన్న కాంట్రాక్టర్‌ను చూస్తూ ఇడియట్స్ మీరు గుల్బర్గా నుంచి ఇక్కడికి ఎందుకు వలస వచ్చారని ప్రశ్నించారు. మన జిల్లా నుంచి ఉద్యోగానికి ఎవరూ లేరా? అంటూ తిట్టిపోశారు. మనవాళ్లు అయితే ఈ పాటికి పని పూర్తి అయిపోయేదంటూ విరుచుకుపడ్డారు. అంతేగాదు ఎమ్మెల్యే ఆ కాంట్రాక్టర్ ముఖానికి ఉన్న కళ్లద్దాలను లాక్కొని పగలగొట్టడమే కాక ఇక్కడ నుంచి తోసేస్తానని బెదిరించాడు. ఆ తర్వాత జెఇ శ్యామలప్ప అనే మరో వ్యక్తిని కూడా దుర్భాషలాడారు. వాస్తవానికి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి యేడాది దాటినా పూర్తవకపోవడంపై కవితా పట్టణం స్థానికులు ఎమ్మెల్యేను ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే జెడిఎస్ ఎమ్మెల్యే వెంకటప్ప రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్‌లపై మండిపడ్డారు. మీరంతా నా ప్రతిష్టను దిగజార్చాలనే ప్రయత్నం చేస్తున్నారంటూ వారిపై ఆరోపణలు చేశారు. చెప్పుడు మాటలు వింటూ కావాలనే జాప్యం చేస్తూ నాసిరకంగా పనులు చేస్తున్నారంటూ శారీరక దాడికి దిగారు. అందుకు సంబంధించిన దృశ్యాలు కొందరు కెమెరాలో బంధించడంతో ఈ ఘటన వెలుగు చూసింది.



# ప్రతినిధుల సభలో కొలిక్కిరాని స్పీకర్ ఎన్నిక

**న్యూయార్క్, జనవరి 5:** అమెరికా చట్టసభల్లో ప్రతినిధుల సభకు ఎన్నికకావాల్సిన స్పీకర్ పదవికి ఎన్నిక ఇప్పటికీ దిగ్బంధంలోనే కొనసాగుతోంది. రిపబ్లిన్ల ప్రతినిధిగా కాలిఫోర్నియా నుంచి వచ్చిన కెవిన్ మెక్‌కార్తీ రెండో సారి కూడా ఎన్నికకాలేకపోయారు. నాలుగు, ఐదు, ఆరు ఓట్లను నివేదించినా వాటి ఫలితాలు కూడా మెక్‌కార్తీని ఎంపికచేయ లేకపోయాయి. ప్రతినిధులసభలో 216:214 చొప్పున ఓట్లు పోల్ అయ్యాయి. దీనితో వెంటనే సభను వాయిదావేయాలని అటు డెమొక్రాట్లు, ఇటు రిపబ్లికన్లు ఒకరిపై ఒకరు నినాదాలుచేసుకున్నారు. ఇప్పటివరకూ ఎలాంటి ఎంపిక కాలేదని మెక్‌కార్తీ వెల్లడించారు. మెజార్టీసాధన దిశగా మెక్ కార్తీరాలేదు. 201 ఓట్లు మాత్రమే పోల్ అయ్యాయి. రెండోరోజు గురువారం కూడా అదేపరిస్థితి కనిపించింది. ఒక్కరోజులో ఓట్ల తేడా కనిపిస్తుందని కూబా భావించలేదని, అయితే మరిన్ని ఓట్లు రాగలవన్న ధీమాను మెక్‌కార్తీ వ్యక్తంచేసారు.

కాలిఫోర్నియా రిపబ్లికన్‌గా మెక్‌కార్తీ స్పీకర్ పదవికి పోటీలో నిలిచిన సంగతి తెలిసిందే. మెక్‌కార్తీ మద్దతుదారులు, వ్యతిరేకుల మధ్య అమెరికా కాపిటల్ భవనంలో పలు దఫాలుగా చర్చలు జరుపుతూనే ఉన్నారు. మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ కూడా మెక్‌కార్తీకి బహిరంగంగానే మద్దతు పలికారు. దేశ చరిత్రలో ఇంతటి దిగ్బంధం ఎప్పుడూ లేదని, అనిశ్చితి రాలేదని రిపబ్లికన్లు చెపుతున్నారు. అలాగే చరిత్రలో మొదటిసారి ఇద్దరు ఆఫ్రికన్ అమెరికన్ లను ప్రతినిదుల సభకు నామినేట్‌చేసారు.

# ఉత్తరాఖండ్‌లో వందలాది ఇళ్లకు పగుళ్లు భయాందోళనల్లో ప్రజలు




**జోషిమఠ్, జనవరి 5:** ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్ ప్రాంత ప్రజలు కొన్ని రోజులుగా ఊపిరిబిగపట్టుకొని జీవి స్తున్నారు. అక్కడి భూమి కుంగిపోవడంతో వందలాది ఇళ్లు పగుళ్లు పారాయి. దాంతో, వారు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. దాదాపు 60 కుటుంబాలు ఇప్పటికే అక్కడి నుంచి ఖాళీ చేశాయి. 29 కుటుం బాలను సురక్షిత ప్రాంతాలకు తరలిం చినట్లు అధికారులు తెలిపారు. మరో 500 కుటుంబాలు ఎటూపోలేక బిక్కుబిక్కుమంటూ అక్కడే గడుపుతున్నాయి. ఇళ్లలోనే కాకుండా అక్కడి రహదారులపైనా పగుళ్లు కనిపిస్తున్నాయి. జోషిమఠ్‌లోని 9 వార్డుల్లో ఈ సమస్య ఉంది. మొత్తం 3000మందిపై ప్రభావం ఉన్నదని మున్సిపాల్టీ అధికారి తెలిపారు. కొన్నిచోట్ల భూమి లోపలి నుంచి నీళ్లు ఉబికివస్తున్నట్లు కూడా విపత్తు ప్రతిస్పందన విభాగం గుర్తించింది.

# షిర్డిలో క్యూలో భక్తులకు ఎసి సౌకర్యం

**ముంబయి, జనవరి5:** షిరిడీకి వచ్చే భక్తులకు శుభవార్త చెప్పింది శ్రీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్. సాయి దర్శనం కోసం భక్తులు వేచి చూస్తే మార్గంలో ఎసి సదుపాయం కల్పించనున్నట్లు ట్రస్ట్ పేర్కొంది. రూ.109 కోట్ల వ్యయంతో భారీ కాంప్లెక్స్ నిర్మాణం సహా భక్తులకు ఉపయోగపడేలా ఇతర సౌకర్యాలు సైతం ఏర్పాటు చేస్తామని తెలిపింది. షిరిడీలోని ఆలయ ప్రాంగణంలో దర్శన కాంప్లెక్స్ నిర్మిస్తాం. రెండంతస్తుల్లో ఈ భవనం ఉంటుంది. ఈ దర్శన కాంప్లెక్స్‌లో 12 గదులు ఉంటాయి. దివ్యాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాం. భద్రత కోసం 200 సిసి టివి కెమెరాలు అమర్చుతాం అని ట్రస్ట్ అధికారి రాహుల్ జాదవ్ తెలిపారు.

# రాజకీయాలకు కర్నాటక మాజీ సిఎం ఎస్‌ఎం కృష్ణ గుడ్‌బై



**బెంగళూర్, జనవరి 5:** కర్నాటక రాజకీయాల్లో సీనియర్ నేత, మాజీ సిఎం ఎస్‌ఎం కృష్ణ క్రియాశీలక రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. 90 ఏళ్ల వయసులో ఉన్న తాను 50 ఏళ్ల వ్యక్తిగా నటించలేనని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యా నించారు. తాను రాజకీయాల నుంచి తప్పుకోవాలని నిర్ణయించినందున తనను బిజెపి నిర్లక్ష్యం చేసిందనే ప్రశ్నే ఉండదని ఆయన అన్నారు. బెంగ ళూర్‌ను ఐటి హబ్‌గా మార్చడంలో కీలక పాత్ర నిర్వహించిన వ్యక్తిగా ఎస్‌ఎం కృష్ణకు పేరుంది. సుదీర్ఘకాలంపాటు కాంగ్రెస్ నేతగా వ్యవహరించిన ఎస్‌ఎం కృష్ణ, తనను ఆ పార్టీ నిర్లక్ష్యం చేసిందన్న భావనతో 2017లో బిజెపిలో చేరారు. కాంగ్రెస్ పార్టీకి ఆ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడిగా పని చేసిన కృష్ణ 2004 వరకు ముఖ్యమంత్రిగా పని చేశారు.

# అర్ధరాత్రి మాటు వేసి మహిళా ఎస్సైపై దాడి



**భువనేశ్వర్, జనవరి5:** మహిళా సబ్ ఇన్స్‌పెక్టర్‌ను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో వెంబడించారు. విధులు నిర్వహించుకుని పోలీస్‌స్టేషన్ నుంచి ఇంటికి వెళుతున్న క్రమంలో ఇలా జరిగింది. ఈ షాకింగ్ ఘటన ఒడిషాలో చోటుచేసుకుంది. ఈ మేరకు భువనేశ్వర్‌లోని సహీద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఆమె ఫిర్యాదు చేశారు. భువనేశ్వర్‌లోని మహిళా పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఎస్సై శుభశ్రీ నాయక్ (36) రాత్రి విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వెళుతుండగా నగరంలోని రిజర్వు బ్యాంక్ సమీపంలో కొందరు దుండగులు ఆమెను వెంబడించారు. చేతిలో కత్తులు, తల్వార్లతో ఆమెను ఫాలో చేశారు. అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అసభ్యకరంగా మాట్లాడారు. ఈ క్రమంలో వారి బారి నుంచి ఎస్సై తప్పించుకున్నారు. అనంతరం ఈ ఘటనపై భువనేశ్వర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను గుర్తించేందుకు ఆ ప్రాంతంలోని సిసిటివి ఫుటేజిలను పరిశీలిస్తున్నారు. మరోవైపు ఎస్సై శుభశ్రీ డిపార్ట్‌మెంట్‌లో మంచి పేరుంది. అంతేకాకుండా కరోనా సమయంలో పలువురికి సాయం అందించారు. లాక్‌డౌన్ సమయంలో అవసరం ఉన్నవారికి భోజనం అందించారు. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి సహా పలువురు ఆమెను అభినందించారు.

# వేగం పుంజుకున్న యాసంగి

- వారం వ్యవధిలోనే రెట్టింపు
- 92 శాతం మేర సాగైన పప్పుధాన్యాలు
- వ్యవసాయ శాఖ నివేదిక వెల్లడి

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** తెలంగాణలో యాసంగి సాగు స్పీడందుకుంది. వారం రోజుల వరకూ నెమ్మదించిన సాగు, కేవలం వారం రోజుల్లో రెట్టింపు కావడం విశేషం. ఈ యాసంగి సీజను అక్టోబరులో ప్రారంభమైంది. అప్పటి నుండి గత డిసెంబరు 26వ తేదీ వరకూ మూడు నెలల కాలానికి 25.90 శాతం సాగైనట్లు వ్యవసాయ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అయితే కేవలం వారం రోజుల వ్యవధిలో ఇప్పటి వరకూ 41.80 శాతం మేర వివిధ పంటలు సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ ప్రభుత్వానికి సమర్పించిన తాజా నివేదిక వెల్లడిస్తోంది. ఈ నివేదిక ప్రకారం రాష్ట్రంలో యాసంగి సాధారణ విస్తీర్ణం 47,85,513 ఎకరాలు కాగా, సీజను ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకూ 41.80 శాతం మేర 20,00,560 ఎకరాల్లో సాగు కాగా గత నెల 28వ తేదీ నాటికి 25.90 శాతం మేర 12,39,327 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. ఈ లెక్కన మూడు నెలల్లో వేసిన విస్తీర్ణం కన్నా కేవలం వారం రోజుల వ్యవధిలోనే అన్ని పంటలూ కలిపి 7,61,233 ఎకరాల్లో విత్తడం గమనార్హం. ఈ సీజన్‌లో వరి, మొక్కజొన్న, పప్పుశనగ పంలనే ఎక్కువగా సాగు చేయడానికే రైతులు ప్రాధాన్యత ఇచ్చారు. అలాగే ఈ యాసంగి సీజనులో మొదటి సారిగా పత్తి సాగు చేశారు. ఏటా వానాకాలంలో మాత్రమే సాగయ్యే పత్తిని ఈసారి యాసంగి సీజనులో విత్తారు. ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 668 ఎకరాల్లో పత్తి సాగు చేశారు. ఇక వరి సాగు విషయానికి వస్తే 10 శాతం నుండి వారం రోజుల్లోన 31.19 శాతానికి సాగు పెరుగుదల నమోదైంది. వరి సాధారణ విస్తీర్ణం 33,59,921 ఎకరాలు కాగా ఇప్పటి వరకూ 31.19 శాతం చొప్పున 10,45,957 ఎకరాల్లో నాట్లు పడ్డాయి. అదే గత వారం రోజుల క్రితం వరకూ కేవలం 3,37,120 ఎకరాల్లో నాట్లు వేసినట్లు వ్యవసాయ శాఖ లెక్కలు చెబుతున్నాయి. అలాగే మరో ప్రధానమైన మొక్కజొన్న విషయానికి వస్తే సాధారణ విస్తీర్ణం 4,63,612 ఎకరాలు కాగా, ఇప్పటి వరకూ 58.96 శాతం మేర 2,73,364 ఎకరాల్లోను, జొన్న 53.54 శాతంగా 47,110 ఎకరాల్లో, ఉలవలు 101.64 శాతం మేర 3,18,368 ఎకరాల్లో, వేరుశెనగ 65.12 శాతం చొప్పున 1,97,198 ఎకరాల్లో సాగయ్యాయి. మొత్తంగా వరి, కంది, పెసర, జొన్న తదితర ఆహార ధాన్యాల సాధారణ విస్తీర్ణం 4329,909 ఎకరాలు కాగా ఇప్పటి వరకూ 40 శాతంగా 17,31,758 ఎకరాల్లోను, అదే గత వారం క్రితం వరకూ 22.51 శాతం మేర 9,74,505 ఎకరాల్లో అంటే వారం వ్యవధిలో 7,57,252 ఎకరాల్లో సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ లెక్కలు వెల్లడిస్తున్నాయి.



## తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర అమోఘం

### టిజిఒ డైరీ ఆవిష్కరణలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఉద్యోగుల పాత్ర ఎంతో అమోఘమైనదని రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో టీఎన్‌జీవోలు, టీజీవోలు ముందుండి పోరాడారని గుర్తు చేశారు. ఉద్యోగులు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీవో) రూపొందించిన 2023 డైరీని మంత్రి రవీంద్రభారతిలోని తన కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీవో కేంద్ర సంఘం అధ్యక్షురాలు మమత, ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ, హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు ఎంబీ కృష్ణ యాదవ్, కార్యదర్శి డాక్టర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉద్యోగులు జీతం కోసం కాకుండా ప్రజల జీవితాల కోసం ఉద్యమం చేసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నామని గుర్తు చేశారు. రాష్ట్రంలోని ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూసే బాధ్యత టీజీవో సంఘం సభ్యులపై ఉందన్నారు. టీజీవో కేంద్ర సంఘం అధ్యక్షురాలు మమత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనా విధానాలకు అనుగుణంగా ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో ఈ సంవత్సరం కూడా ఉద్యోగులుగా మనం ముందుండాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల అన్ని సమస్యలను తీర్చడానికి కేంద్ర సంఘం మీకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## సర్పంచ్‌ల సమస్యలపై 9న కాంగ్రెస్ ధర్నా

### పిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** సర్పంచ్‌ల సమస్యల మీద కాంగ్రెస్ ధర్నాకు అనుమతి కోరితే పోలీసులు నిరాకరించారని, ఇప్పుడు కోర్టు అనుమతితో ధర్నా నిర్వహిస్తున్నామని టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కోర్టు ధర్నాకు అనుమతి ఇస్తూ శాంతియుతంగా ధర్నా చేయాలని చెప్పిందన్నారు. జనవరి తొమ్మిదిన ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహిస్తా మన్నారు. రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ చైర్మన్ సిద్దేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండవ తేదిన ధర్నాని అడ్డుకోవాలని నేతలను అరెస్టులు చేశారన్నారు. ప్రభుత్వానికి భయం లేకపోతే ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. ధర్నాచౌక్ ఉన్నదే ధర్నాలు చేసుకోవడానికని అన్నారు. కాంగ్రెస్ హయాంలో ధర్నాలు అడ్డుకుంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేదా అంటూ ప్రశ్నించారు. ధర్నాకు అనుమతి ఇవ్వాలని కోర్టు తీర్పునిచ్చిందన్నారు. కోర్టు సూచనల ప్రకారం 9వ తేదీన ధర్నా నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు ధర్నాకు సంఘీభావం తెలుపాలన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి సెక్రటరీ కోట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 12 శాతం రిజర్వేషన్లు ఎక్కడ అమలు అవుతున్నాయి?

- దళితుల కంటే ముస్లింలు వెనుకబడి ఉన్నారంటూ స్పష్టం చేసిన కమిటీలు: మాజీమంత్రి షబ్బీర్‌అలీ



**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ 2004లో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు ఇచ్చిందని, ఇంత మంది మెడికల్ కౌన్సిల్‌లో రిజర్వేషన్ వచ్చిందంటే కాంగ్రెస్ వల్లనేనని మాజీ మంత్రి షబ్బీర్ అలీ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రాలలోనే ఆరు మెడికల్ కాలేజీలు ఉన్నాయన్నారు. కెసిఆర్ పాలనలో 12శాతం రిజర్వేషన్లు అంటున్నారు. అవి ఎక్కడ అమలు అవుతున్నాయో చూపాలని ప్రశ్నించారు. మైనార్టీలకు నాలుగు కళాశాలలు 560 సీట్లు ఉన్నాయన్నారు. దళితుల కంటే ముస్లింలు వెనుకబడి ఉన్నారని అని కమిటీలు చెప్పాయన్నారు. కానీ ముస్లింలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రిజర్వేషన్‌తో అభివృద్ధి చెందుతున్నాయి. కెసిఆర్ ముస్లింలకు చేసింది ఏం లేదన్నారు. పాస్ అయిన విద్యార్థులకు సర్టిఫికెట్‌ల కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్‌లు రాక యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. 22వేల మంది తెలుగు రాష్ట్రాల నుంచి డాక్టర్లు అవుతున్నారు అంటే కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అన్నారు. కామారెడ్డిలో రైతుల రోజు రోడ్ల మీద ధర్నాలు చేస్తుంటే ప్రభుత్వానికి చలనం లేదన్నారు. రాములు రైతు ఆత్మహత్య చేసుకున్నాడని, రైతులను పట్టించుకున్న నాథుడే లేదన్నారు. కలెక్టర్ కూడా స్పందించలేదన్నారు. కెటిఆర్‌కి కూడా రైతుల సమస్యల మీద లేఖ ఇచ్చారన్నారు. చనిపోయిన రైతుకు 25లక్షల నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కామారెడ్డి సిటీ సమీపరిహారం ఇవ్వాలన్నారు. తెలంగాణ కొత్త వ్యవహారాల ఇంచార్జ్ మణిక్‌రావు ఠాక్రేలో ఒకేవారంలో హైదరాబాద్‌కి వస్తారన్నారు. నిన్నటి సభకి అందరూ నేతలు వచ్చారు. చాలా రోజుల తరువాత మంచి సమావేశం జరిగిందన్నారు. సమావేశాలకు అందరూ రావడం అనేది జరిగే పని కాదని, అందరూ రావడం కుదరకపోవచ్చునన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతాయన్నారు. ఎవరికి ఉండే ప్రాధాన్యం వారికి ఉంటుందన్నారు. అందరితో చర్చలు జరిపి పార్టీలోకి ఆహ్వానిస్తామన్నారు.

## ఉపాధ్యాయుడిపై దాడిని ఖండించిన సంఘాలు

### బాధ్యులను కఠినంగా శిక్షించాలి

### పిఆర్‌టియు టిఎస్, ఎస్ఎఫ్ఐ

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** నిజామాబాద్ జిల్లాలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడిపై దాడిని విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. నిజామాబాద్ జిల్లా కోటగిరి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మల్లిఖార్జున్‌పై కొందరు దుండుగులు దాడి చేయడాన్ని పీఆర్‌టీయూ టీఎస్ తీవ్రంగా ఖండించింది. ప్రభుత్వ ఉద్యోగం నిర్వహిస్తున్న వ్యక్తిపై చట్టాన్ని గౌరవించకుండా దురుసుగా ప్రవర్తించడం సరికాదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు తెలిపారు. దాడి చేసిన వారికి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

**మతం ముసుగులో చెలరేగిపోతున్న అరాచక శక్తులు: ఎస్ఎఫ్ఐ**

నిజామాబాద్ జిల్లా కోటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న మల్లిఖార్జున్‌పై కొందరు బీజేపీ, వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ కార్యకర్తలు దాడి చేయడాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. దాడికి పాల్పడిన మతోన్మాద గుండాలని వెంటనే అరెస్టు కఠిన చర్యలు తీసుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు డిమాండ్ చేశారు. మతం ముసుగులో రాష్ట్ర వ్యాప్తంగా కొందరు పెట్రేగి వ్యవహారిస్తున్నారని మండిపడ్డారు. మతోన్మాదులు పాఠశాలల్లో చొరబడి ఉపాధ్యాయులపై దాడులకు తెగబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గణేష్ చందా ఇవ్వలేదనే కోపంతో ఉపాధ్యాయుడు మల్లిఖార్జున్ పిల్లలకు దేవుడు లేదని పాఠం చెబుతున్నాడని, సరస్వతీదేవిని నిందించాడని అభూత కల్పనలు సృష్టించి బడిలో ఆందోళన చేపట్టి ఉపాధ్యాయుడిని ఊరేగింపుగా గుడికి తీసుకెళ్లి అతని అభీష్టానికి వ్యతిరేకంగా బొట్టుపెట్టి క్షమాపణలు చెప్పించడం ద్వారా తీవ్రంగా అవమానించారని మండిపడ్డారు. ఇటువంటి అనాగరిక చర్యను పోలీసులు అడ్డుకోకపోగా.. అరాచక శక్తులకు పోలీసులు కొమ్ముకాశారని ఎస్ఎఫ్ఐ నాయకులు విమర్శించారు.



## సిఎం కనుసన్నల్లోనే సంక్రాంతి తరువాత మరో ప్రాంతీయ పార్టీ

### బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెసిఆర్ కనుసన్ననలోనే సంక్రాంతి తరువాత మరోకొత్త ప్రాంతీయ పార్టీ రాబోతుందని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ఎమ్మెల్యే ప్రభాకర్ అన్నారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లా డారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో సిఎంలు పాలనను గాలికి వదిలేశారన్నారు. విభజన సమస్యలపై కేంద్ర మీటింగ్‌కు ఏపి వాళ్లు హాజరు అయితే, తెలంగాణ వాళ్లు హాజరు కావడం లేదని, తెలంగాణ వాళ్లు హాజరు అయితే ఏపి వాళ్లు హాజరు కావడం లేదని మండిపడ్డారు. అవగాహనలో భాగంగానే కృష్ణా, గోదావరి మేనేజ్‌మెంట్ మీటింగ్‌లు ఇరు రాష్ట్రాల సిఎంలు హాజరుకావటం లేదని ఆరోపించారు. నీటి పంపకాల విషయంలో ఇద్దరు సిఎంలు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇద్దరు సిఎంల తీరుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కెసిఆర్ కనుసన్నల్లోనే కమ్యునిస్టులు బిజెపిని తిడుతున్నారన్నారు. ఠాగూర్ వెళ్లినా, ఠాక్రే వచ్చినా కాంగ్రెస్ పార్టీ కెసిఆర్ పార్టీ అవుతందా అంటూ ప్రశ్నించారు.

## జిహెచ్‌ఎంసిలో కంటోన్మెంట్ విలీనంపై కేంద్రం సానుకూల స్పందన.. కమిటీ ఏర్పాటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 5:** సికింద్రాబాద్‌లోని కంటోన్మెంట్ పరిధిలోని జనావాసాలను బోర్డు నుంచి తొలగించి జిహెచ్‌ఎంసీలో కలపాలన్న వినతులు, డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. జనావాసాలను కంటోన్మెంట్ నుంచి తొలగించి మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో చేర్చే అంశంపై కేంద్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. కేంద్ర రక్షణ శాఖ అదనపు కార్యదర్శి నేతృత్వంలో ఎనిమిది మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. రక్షణ శాఖ మరో అదనపు కార్యదర్శి, తెలంగాణ మున్సిపల్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, కంటోన్మెంట్స్ అదనపు డీజీ, దక్షిణ కమాండ్ డైరెక్టర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు, సీఈవోలు కమిటీలో సభ్యులుగా ఉన్నారు. కంటోన్మెంట్ నుంచి తొలగింపు, భూములు, స్థిరాస్తులు, బోర్డు ఉద్యోగులు, పెన్షనర్లు, నిధులు, పౌరసేవలు, చరాస్తులు, రోడ్ల నిర్వహణ, ట్రాఫిక్, రికార్డులు తదితర అంశాలపై కమిటీ అధ్యయనం చేయాల్సి ఉంటుంది. అన్ని అంశాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి నెల రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని కేంద్ర రక్షణ శాఖ ఆదేశించింది.

**కంటోన్మెంట్ బోర్డు జిహెచ్‌ఎంసిలో కలిపేందుకు కమిటీ వేయడం సంతోషకరం: రోహిన్‌రెడ్డి**

కంటోన్మెంట్‌బోర్డుని జిహెచ్‌ఎంసిలో కలపడం కోసం కమిటీ వేయడం సంతోషకరమని ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కంటోన్మెంట్ ప్రజలు రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లారని, రేవంత్‌రెడ్డి పార్లమెంటులో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దృష్టికి కంటోన్మెంట్ అంశాన్ని తీసుకుని వెళ్లారన్నారు. ఈ విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు తమ వల్లే కమిటీ వచ్చిందని చెప్పుకుంటున్నారన్నారు. నెల రోజులోపు కమిటీ నివేదిక అందించాలని కోరుతున్నామని, కొత్త కమిటీలో మేయర్‌తో పాటు ఎనిమిది మంది సభ్యులు ఉంటారన్నారు గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ జిహెచ్‌ఎంసిలో కంటోన్మెంట్ కలపడం కోసం కమిటీ ఏర్పాటుచేయడం సంతోషకరమని, మౌలిక సదుపాయాలు, ఇతర దరఖాస్తు చేసుకోవాలన్నర ఢిల్లీని నుంచి అనుమతి రావాల్సి ఉండేదన్నారు సైనిక్ స్కూల్ తెలంగాణలో ఏర్పాటు చేయాలని కేంద్రానికి రేవంత్‌రెడ్డి లేఖ రాసారన్నారు.

## కామారెడ్డి మున్సిపాలిటీ కొత్త మాస్టర్‌ప్లాన్‌ను రద్దు చేసుకోవాలి



- సిఎం కెసిఆర్‌కు పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** కామారెడ్డి మున్సిపాలిటీ కొత్త మాస్టర్ ప్లాన్ ముసాయిదాను వెంటనే రద్దు చేసుకోవాలని గత నెల రోజులుగా కామారెడ్డి, అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామాల ప్రజలు చేస్తున్న ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్త మాస్టర్ ప్లాన్ ముసాయిదాను వెంటనే రద్దు చేయాలని కోరుతూ సిఎం కెసిఆర్‌కు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాసారు. కామారెడ్డిలో రైతులు చేస్తున్న ఆందోళనలకు కాంగ్రెస్ మద్దతు ప్రకటిస్తుందన్నారు. అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో పయ్యావుల రాములు అనే రైతు ఆత్మ హత్య చేసుకోవడం అత్యంత బాధకరం అన్నారు. గ్రామ సభలు పెట్టి రైతులతో చర్చించకుండా అధికారులు రైతుల అభిప్రాయం సేకరించకుండా ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. రైతుల ఉద్యమం నెల రోజులుగా నడుస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం రైతుల పట్ల కెసిఆర్ ప్రభుత్వాన్ని ఉన్న చిన్నచూపుకు ఇది నిదర్శనం అన్నారు. రైతులు తమ డిమాండ్ల సాధన కోసం ప్రాణ సమానమైన భూములను కాపాడుకునేందుకు కలెక్టర్‌తో చర్చించేందుకు వస్తే కలెక్టర్ కనీసం రైతులతో మాట్లాడేందుకు నిరాకరించడం ప్రజల పట్ల ఈ పాలకులకు ఉన్న నియంత ధోరణికి పరాకాష్ట అన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి వెంటనే స్పందించి రైతుల ఆందోళనలను విరమింపజేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆత్మహత్య చేసుకున్న రాములు కుటుంబానికి కోటి రూపాయల పరిహారం అందించాలన్నారు. రాములు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. కామారెడ్డి మాస్టర్ ప్లాన్ ముసాయిదాను రైతుల ముందు పెట్టి ప్రజా సభలో చర్చించి ప్రజల మద్దతుతోనే అమలు చేయలన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం విఫలం అయిందన్నారు. కలెక్టరేట్ల వద్ద జరిగిన రైతు, పోలీసులకు మధ్య ఘర్షణకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.

### తెలంగాణ సెంటిమెంట్‌తో అధికారంలోకి వచ్చి..

## ఆ పదం లేకుండా చేయాలని కుట్ర

### పిసిసి సీనియర్ నేత బండి సుధాకర్‌గౌడ్

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** తెలంగాణ సెంటిమెంటును వాడుకుని వందల మంది యువకుల బలిదానాలను అడ్డం పెట్టుకుని అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ఇప్పుడు తెలంగాణ పదం లేకుండా చేయాలని కుట్రచేస్తున్నారని టిపిసిసి సీనియర్ నాయకలు బండి సుధాకర్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటు వాటి ఆవశ్యతపై బిఆర్ఎస్ వైఖరి చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తమ నిండు ప్రాణాలను బలితీసుకునేలా కెసిఆర్ యువతను రెచ్చగొట్టరన్నారు. తెలంగాణ అమరుల ఆత్మఘోశించే విధంగా సిఎం కెసిఆరన వ్యవహారిస్తున్నారన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ వీధుల్లో తాకట్టుపెడుతున్నారన్నారు. తెలంగాణలో రోజు మూడు సిబిఐ కేసులు, ఆరు ఈడి కేసులు విచారణను ఎదుర్కొంటూ తెలంగాణ పరువు తీస్తున్నాడన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చితే ఆ రోజు సోనియాగాంధీ సాహోపేతమైన నిర్ణయం తీసుకుని తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చితే ఈ రోజు కల్వకుంట చంద్రశేఖరరావు ఏ ముఖం పెట్టుకుని సిఎం కెసిఆర్ ఆంధ్రా నాయకులను బిఆర్ఎస్‌లతో చేర్చుకుంటున్నాని ప్రశ్నించారు. తెలంగాణ సమాజం మేల్కొని బిఆర్ఎస్ పార్టీ అరాచర పాలనకు చరమ గీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

## గ్రూప్-4కు 1.55 లక్షల దరఖాస్తులు

### 19 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 9168 గ్రూప్-4 ఉద్యోగాల భర్తీకి గురువారం సాయంత్రం వరకు 1.55,022 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులను గత డిసెంబర్ నెల 30 అర్ధరాత్రి నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. దరఖాస్తులను ఈ నెల 19 వరకు స్వీకరించనున్నారు. డిసెంబర్ 30న ఒక దరాఖాస్తు మాత్రమే రాగా.. డిసెంబర్ 31 నుంచి దరఖాస్తుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. వాస్తవతంగా డిసెంబర్ 23 నుంచి ప్రారంభం కావల్సిన దరఖాస్తుల ప్రక్రియ సాంకేతిక కారణాలతో వాయిదా వేసిన టీఎస్‌పీఎస్‌సీ డిసెంబర్ 30 నుంచి స్వీకరిస్తున్నారు.

రాష్ట్రంలోని 9168 గ్రూప్-4 పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్‌సీ డిసెంబర్ 1న నోటిఫికేషన్ నంబర్ 19/2022ను జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్-4 ఉద్యోగాల్లో 6859 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, 1862 వార్డ్ ఆఫీసర్ పోస్టులు, 429 జూనియర్ అకౌంటెంట్ పోస్టులు, మరో 18 జూనియర్ ఆడిటర్ పోస్టులు ఉన్నాయి.

## వామపక్షాల ఐక్యతే లక్ష్యం

- బిజెపి వ్యతిరేక పార్టీలతో కలిసి పోటీచేస్తాం
- 10 సీట్లు గెలిచి తీరుతాం
- నియోజకవర్గం సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని




సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**చర్ల, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీల అన్నింటిని ఒక్కతాటిపై తెచ్చేందుకు కసరత్తు జరుగుతుందని సీపీఐ, సీపీయం పార్టీలు ఒక్కటై మతతత్వ బిజేపీ పార్టీకి వ్యతిరేకంగా పోరాటం సాగిస్తామని వామక్షాలతో కలిసి వచ్చే పార్టీకి తమ మద్దతు ఉంటుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం చర్ల సీపీఐ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు దేశంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ దిగ్గజాలు అయిన అంబానీ, అధాని గ్రూపులకు దేశ సంపదను దోచి పెడుతుందని విమర్శించారు. పాలక ప్రభుత్వం నియంత్రత్వ ధోరణితో దేశాన్ని తమ గుప్పిట్లో ఉంచుకునేందుకు పావులు కదుపుతుందని అందులో భాగంగా తమ మాటవినని రాష్ట్రాలపై ఈడీ సీబీఐ ఇతర సంస్థలపై దాడులు చేస్తుందని దుయ్యబట్టారు. కేవలం ఆయా రాష్ట్రాలలో అధికారమే ధ్యేయంగా ముందుకు సాగుతూ ప్రభుత్వాలను ఇరకాటంలో పడవేస్తుందని, ఇటువంటి చర్యలకు వామపక్ష పార్టీలు భయపడవని అన్నారు. నయానోభయానో లొంగదీసుకుని అధికారం కోసం పాకులాడుతుందని విమర్శించారు.

తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కుటిలయత్నాతలకు పాల్పడుతుందని తమ మాటవినే నాయకులకు అగ్రపీఠం వేస్తూ మాట వినని వారిపై పలు కేసులు బనాయిస్తుందని అన్నారు. అందుకు ఇటీవల రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న పరిణా మాలే నిదర్శనం అన్నారు. మతతత్వ బిజేపీ పార్టీని ఓడించేందుకు బిఆర్ఎస్‌కి మునుగోడులో వామ పక్షాలు మద్దతు తెలిపాయని వామపక్షాల మద్దతుతో విజయం సాధ్యమైందని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజేపీ వ్యతిరేక పార్టీలకు తమ మద్దతు ఉంటుందని, అది బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీనా అనేది ఎన్నికల వేల నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అధిక శాతం బిఆర్ఎస్‌తోనే దోస్తీ ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వామపక్షాల కంచుకోట అని ఇక్కడ గెలుపు ఓటములు నిర్ణయించేది ఉభయ కమ్యూనిస్టులే అన్నారు. ఉమ్మడి జిల్లా 10 సీట్లను గెలిచే సత్తా వామపక్షాలకు ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఒక్క సత్తుపల్లిలో మాత్రం గెలుపుపై అనుమానం వ్యక్తం చేశారు.

జిల్లాలో బిజేపీ ఓటు బ్యాంకు లేదని, అయినా ఆ పార్టీ గెలుపు కోసం తహతహలాడుతుందని, అందులో భాగంగా బలమైన నాయకులకు ఎరవేస్తుందని అన్నారు. ఓటు బ్యాంకు లేని బిజేపీ అంతలా పాకులాడితే బలమైన ఓటు బ్యాంకు నాయకత్వం ఉన్న సీపీఐ, సీపీయం పార్టీలు పరిస్థితి అర్ధం చేసుకోవాలని అన్నారు. బిజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే భద్రాచలం నుండి ఆంధ్రాలో కలిసిన పిచుకలపాడు, గుండాల, కన్నాయిగూడెం గ్రామాలను తిరిగి భద్రాచలంలో కలపాలని అన్నారు. భద్రాచలం రావాలంటే సరిహద్దు గ్రామాలు ఆంధ్రాలో ఉండడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గుడుల మీద ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై బిజేపీకి చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టు ద్వారా నిర్వాసితులు అవుతున్న కోరెగడ్డ రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వద్దిపేట చెక్ డ్యాంకు ప్రత్నామాయ్యయంగా సీతమ్మసాగర్ ఎగువున సుబ్బంపేట వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణం చేపట్టి రైతులకు సాగునీరు అందించాలని అన్నారు. అదేవిధంగా తాలిపేరు ఎగువున చెక్‌డ్యాం నిర్మాణం చేపట్టి తిప్పాపురం, ఉయ్యాలమడుగు, చెలిమెల తదితర గ్రామాలకు సాగునీరు అందించాలని అన్నారు. పోడుభూముల వ్యవహారంలో ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయం చేస్తుందని సర్వేల పేరుతో కాలయాపన చేయడం తగదన్నారు. కేవలం సర్వే చేసి గిరిజనుల్లో ఆశలు రేపిన ప్రభుత్వం అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోకపోవడం విచారం అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో సీపీఐ ఉమ్మడి జిల్లాల కార్యదర్శిలు భాగం హేమంతరావు, సాబీర్‌పాషా, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్, కల్లూరి వెంకటేశ్వర్లు, అడ్డగర్ల తాతాజీ, సీపీఐ మండల కార్యదర్శి నూపా పొతయ్య, మండల సహాయ కార్యదర్శి కొంగూరి రాము తదితరులు పాల్గొన్నారు.



## బంజారాహిల్స్ అనహిత షోరూమ్‌లో కొత్త డిజైన్‌ల ప్రదర్శన

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో అనహిత షోరూమ్‌లో కొత్త డిజైనల వస్త్రాల ప్రదర్శనను గురువారం ప్రారంభించారు. 12 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మరియు అఫ్‌షీన్ డిజైనర్ 5 సంవత్సరాల నుంచి అనహితతో కలిసి పనిచేస్తూ గురువారం తమ యొక్క డిజైన్ చేసిన వస్త్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు మజీనా పాట్నీ పస్తోంజీ, చెర్‌జద్ పస్తోంజీ, డిజైనర్ అఫ్‌షీన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ నియామకాలపై బిజెవైఎం నిరసన..
# ప్రగతిభవన్ వద్ద ఉద్రిక్తత

**బిజెవైఎం కార్యకర్తలు, పోలీసు పరీక్ష అభ్యర్థుల అరెస్టును ఖండిస్తున్నా: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్**

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** ప్రగతి భవన్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీస్ నియామకాల్లో కొత్త నిబంధనల వల్ల లక్షల మంది అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందంటూ నిరసిస్తూ ప్రగతి భవన్‌ను బిజెవైఎం కార్యకర్తలు ముట్టిడించారు పోలీసు నియామకాల్లో గతంలో ఉన్న శారీరక పరీక్షల్లో మార్పులు చేయడంపై నిరసనలకు దిగారు. నిబంధనలను మార్చి, ఎవరైతే ఫిజికల్ టెస్టులో నష్టపోయారో వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సిఎం కెసిఆర్ డౌన్ డౌన్ అంటూ ప్రగతి భవన్‌లోకి చొచ్చుకుపోయేందుకు ప్రయత్నించారు. దీంతో ఆందోళనకారులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో నిరసన కారులకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగి ఉద్రిక్తతకు దారి తీసింది. దీంతో ఆందోళనకారులను అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్లకు తరలించారు. అరెస్టు చేసిన యువ మోర్చా కార్యకర్తలు, పోలీసు పరీక్ష అభ్యర్థులను వెంటనే విడుదల చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. సిఎంను కలవడానికి వెళితే వారిని పోలీసులు విచక్షణ రాహిత్యంగా ప్రవర్తించారన్నారు.

## ఆదాయంలో దూసుకుపోతున్న రవాణా

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** ఆదాయమే పరమావధిగా వ్యవహరిస్తున్న రవాణా శాఖ రాబడిలో దూసుకుపోతోంది. వాహనాల సంఖ్య పెరగడంతో పాటు, అదే సమయంలో భారీగా పెంచిన పన్నుల మోతతో అంచనాలకన్నా మించి ఆదాయాన్ని మూటగడుతోంది. ప్రధానంగా మే నెలలో వాహనాలకు సంబంధించి లైఫ్ టాక్స్‌ను భారీగా పెంచడంతో ఆ మేరకు ఆదాయం కూడా భారీగా సమకూరింది. దీంతో 2021-22 ఆర్థిక సంవత్సరంలో రాబడి లక్ష్యాల అంచనాను చేరుకోవడంలో వెనుకబడిపోయిన రవాణా శాఖ ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో మాత్రం ఆదాయాన్ని సమకూర్చుకోవడంలో పరుగులు పెడుతోంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రవాణా శాఖ రాబడి లక్ష్యం 5 వేల కోట్ల రూపాయలుగా బడ్జెట్ అంచనాల్లో పేర్కొనగా, ఆ ఏడాది కేవలం 3,953 కోట్ల రూపాయలే సమకూరాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రవాణా శాఖ ద్వారా 4,953 కోట్ల రూపాయలను ఆర్జించే లక్ష్యంతో ఉండగా, ఇంకా మూడు నెలలు ఉండగానే 4,811 కోట్ల రూపాయల మేర సంపాదించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అంతానికి అంటే మార్చి నెలాఖరు నాటికి రవాణా శాఖ ద్వారా దాదాపు 6 వేల కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరుతుందని అధికారవర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

## దర్శకుడు రాజమౌళికి ఫిలిం క్రిటిక్స్ సర్కిల్ అవార్డు

### సినిమా యూనిటే నా కుటుంబం: రాజమౌళి



**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** టాలీవుడ్ దర్శకుడు రాజమౌళికి ఆర్ఆర్ఆర్ చిత్రానికి గాను ఉత్తమ దర్శకునిగా న్యూయార్క్ ఫిలిం క్రిటిక్స్ సర్కిల్ అవార్డు లభించింది. న్యూయార్క్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రాజమౌళి రాజమౌళి భావో ద్వేగాలతో మాట్లాడారు. తన దృష్టిలో సినిమా పవిత్రమైన దేవాలయం వంటిదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయులను దృష్టిలో ఉంచుకుని తాను సినిమాలు చేస్తానని, కానీ ఆర్ఆర్ఆర్ చిత్రాన్ని విదేశీయులు కూడా ఆస్వాదించడం చూస్తున్నానని తెలిపారు. సినిమా యూనిట్ కుటుంబం వంటిదని చాలా మంది చెబుతుంటారని, కానీ తన సినిమా యూనిట్ నిజంగానే తన కుటుంబం అని పేర్కొన్నారు. బాల్యంలో థియేటర్‌కు వెళ్లి సినిమా చూసిన అనుభూతులు ఇంకా పదిలంగా ఉన్నాయన తెలిపారు. ఇంతటి ప్రతిష్టాత్మక వేదికపై అందరి ముందు నిల్చుని మాట్లాడడం కంగారు, అదొక అనుభూతిని మిగిల్చిందన్నారు. తాను ఎలాంటి విజయం సాధించినా, అవార్డు అందుకున్నా తన కుటుంబానికి కృతజ్ఞతలు చెప్పుకుంటానన్నారు. ఈ అవార్డుల ప్రదానోత్సవానికి కుటుంబ సభ్యులతో కలిసి హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ఆర్ఆర్ చిత్ర బృందానికి, హీరోలు రామచరణ్, ఎన్టీఆర్‌లకు ధన్యవాతాలు తెలిపారు.

## రైతు వేదికలకు నిధుల విడుదల

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** తెంగాణలోని రైతు వేదికల నిర్వహణకు ఎట్టకేలకు నిధులు విడుదలయ్యాయి. ఒక్కో రైతు వేదికకు 45 వేల రూపాయల చొప్పున దాదాపు 11 కోట్ల రూపాయలను విడుదల చేయడంతో పాటు, మార్గదర్శకాలను జారీ చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. దీంతో వీటి నిర్వహణకు మార్గం సుగమమైంది. రైతు వేదిక భవనాల వద్ద కనీస వసతులు కల్పించేందుకు ఒక్కో వేదికకు నెలకు 9 వేల రూపాయల చొప్పున ఖర్చు చేసేందుకు అవకాశం కల్పించింది. మొదటి విడతలో ఐదు నెలలకు సరిపడే విధంగా ఒక్కో వేదికకు 45 వేల రూపాయల చొప్పున మంజూరు చేసింది. రైతుల వేదికలను నిర్మించినా వాటి నిర్వహణకు ఇంతవరకూ నిధులు మంజూరు చేయకపోవడంతో అవి నిరుపయోగంగా మిగిలిపోయాయి. కాగా వ్యవసాయ సేవలను రైతుకు మరింత చేరువ చేసేందుకు గాను క్లస్టర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రతీ ఐదు వేల ఎకరాలకు ఒక వ్యవసాయ విస్తరణాధికారిని నియమించి వారి సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు 572 కోట్ల రూపాయలను ఖర్చు చేసి రాష్ట్ర వ్యాప్తంగా 2,601 రైతు వేదికలను నిర్మించింది. ఈ మేరకు 2020 అక్టోబరు 31వ తేదీన సిద్దిపేట్ జిల్లా కొడకండ్లలో మొదటి రైతు వేదికను సీఎం కేసీఆర్ ప్రారంభించినా, తదుపరి నిధులు మంజూరు చేయ లేదు. ఫలితంగా తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, ఇంటర్‌నెట్ సౌకర్యం, స్టేషనరీ, జిరాక్స్ తదితర ఖర్చులకు నిధులు లేకపోవడంతో రైతులకు అవి ఉపయోగం లేకుండా పోయాయి. ఈ విధంగా నిర్వహణకు నిధులు లేకకపోవడంతో రెండేళ్లు దాటినా వీటికి వేసిన తాళాలు తెరుచుకోక అప్పటి నుండి అవి నిరుపయోగంగా మిగిలిపోయాయి.

# విబిఐటి విద్యార్థినుల ఫోటోల మార్ఫింగ్ కలకలం

**ఆలస్యంగా వెలుగులోకి ఘటన**

**హాకర్లను పట్టుకునేందుకు బృందాలు: సిఐ**

**కళాశాల వద్ద విద్యార్థి సంఘాల ధర్నా.. పలువురి అరెస్ట్**

**ఘట్‌కేసర్, జనవరి 5, ప్రభాతవార్త:** ఓ కళాశాల బిటెక్ విద్యార్థినుల పోటోలను మార్ఫింగ్ చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈఘటన కలకలం సృష్టించింది. సీఐ అశోక్‌రెడ్డి కథనం ప్రకారం..ఘట్‌కేసర్ మండలం అవుషాపూర్‌లోని విజ్ఞాన భారతి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థినుల పోటోలను గుర్తుతెలియని అగంతులు మార్ఫింగ్ చేసి వారికి నూడ్‌పోటోలను పంపించి బ్లాక్‌మెయిల్ చేశారు. విద్యార్థినుల వాట్సప్ డీపీలను సేకరించి అసభ్యకరంగా చేసి వారి నంబర్లకు పంపిస్తుండటంతో హాస్టల్‌లో ఉంటున్న బాధితులు బయట చెప్పుకోకుండా ఆందోళనకు గురయ్యారు. నవంబర్ 9న ఈసీఈ మొదటి సంవత్సరం విద్యార్థినికి గుర్తుతెలియని నంబర్ నుంచి పోన్‌కాల్ రాగా ఆమె రెస్పాండ్ కావడంతో తర్వాత గుర్తుతెలియని వ్యక్తి ఆమె ద్వారా నంబర్లు సేకరించి స్నేహితురాళ్లకు 8 వేర్వేరు నంబర్లతో అసభ్యకరమైన మెసేజ్‌లు గ్రూపు చేసి పంపించాడు. ఈవిషయంపై బాధిత విద్యార్థులు కళాశాల యాజమాన్యంకు తెలియజేయగా బయటకు రాకుండా గోప్యంగా ఉంచారు. ఈక్రమంలో మార్ఫింగ్ పోటోలతో మెజేజ్‌లు వచ్చిన విద్యార్థినులు హాస్టల్ నిర్వాహకులకు తెలియజేశారు. పోటోల మార్ఫింగ్ విషయం వ్యవహారం ఆలస్యంగా బయటకు వచ్చింది. బాధిత విద్యార్థినులు 100 డయల్, షీటీమ్‌ల ద్వారా ఘటనపై సమాచారం ఇవ్వడంతో కళాశాల హాస్టల్ వార్డెన్ దండ హేమంత్‌రెడ్డి బుధవారం రాత్రి ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి తెలిపారు. విద్యార్థినుల పోటోలు మార్ఫింగ్ చేసిన హాకర్స్‌ను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టామని ఆయన పేర్కొన్నారు. వార్డెన్ తప్ప విద్యార్థినులు ఎవరు ఫిర్యాదు చేయలేదని ఆయన స ్పష్టం చేశారు. కాగా ఈఘటనపై గురువారం యూత్‌కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యుఐ కార్యకర్తలు, విద్యార్థినుల తల్లిద ండ్రులు కళాశాల గేటు ముందు ఆందోళనకు దిగారు. యాజమాన్యం నిర్లక్ష్యంతోనే ఈఘటన జరిగిందని వారు ఆరోపిస్తూ బైఠాయించి ధర్నా చేశారు. కళాశాల యాజమాన్యంకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. హాకర్స్ మార్ఫింగ్ పోటోలు పంపించగా బాధితులు యాజమాన్యానికి తెలియజేసినా ఏలాంటి చర్యలు తీసుకోకపోవడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై కళాశాల యజమాన్య ం మాత్రం స్పందించడం లేదని వాపోయారు. గత కొన్ని రోజులుగా జరుగుతున్న మార్ఫింగ్‌పై వీబీఐటీ కళాశాల యాజమాన్యం, పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. మల్కాజ్‌గిరి ఏసీపీ నరేశ్‌రెడ్డి, ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డిలు ఆందోళన కారులను నియ ంత్రించేందుకు ప్రయత్ని ంచారు. దీంతో వారిని అదుపులోకి తీసుకొని డీసీఎంలో మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.



అవుషాపూర్‌లోని విజ్ఞానభారతి కళాశాల ముందు ధర్నా చేస్తున్న యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు

ధర్నాలో యూత్ కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షులు కొత్త సుశాంత్‌గౌడ్, జాతీయ ప్రధానకార్యదర్శి సామ రాంమోహన్‌రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, మండల అధ్యక్షులు నానావత్ శివాజీనాయక్, నాయకులు బీరప్ప, గణేశ్‌నాయక్, అనిల్, రాజశేఖర్‌రెడ్డి, వినోద్, ఓంప్రకాష్, మిత్రారెడ్డి, ప్రదీప్, వినయ్, సాయిచరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మార్ఫింగ్ ఘనపై ఏబీవీపీ నాయకులు బుధవారం రాత్రి ఫిర్యాదు చేయడానికి ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌కు రాగా ఫిర్యాదు స్వీకరించడానికి నిరాకరించారని రాష్ట్రకార్యవర్గసభ్యులు శ్యామ్‌కిరణ్ ఆరోపించారు.

# తెలంగాణలో జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలు భేష్

**జార్ఖండ్ ప్రెస్ అడ్వయిజరీ కమిటీ అసెంబ్లీ సందర్శన**

**అసెంబ్లీ పనితీరును వివరించిన**

**సెక్రటరీ వి. నరసింహాచార్యులు**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 5:** వివిధ రాష్ట్రాల అధ్యయన పర్యటనలో భాగంగా ఆనంద్ మోహన్(కోఆర్డినేటర్) అధ్వర్యంలో 16 మంది సభ్యులతో కూడిన జార్కండ్ అసెంబ్లీ ప్రెస్ అడ్వయిజరీ కమిటీ గురువారం తెలంగాణ శాసనసభను సందర్శించింది. అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు కమిటీ సభ్యులకు స్వాగతం పలికారు. శాసనసభా మందిరం, కమిటీ హాల్స్, ఆఫీసర్స్ వెయిటింగ్ లాంజ్, మినిస్టర్ ఛాంబర్స్, విడియో కాన్ఫరెన్స్ రూమ్, లైబ్రరీలను సందర్శించి కమిటీ హర్షం వ్యక్తం చేసింది. అనంతరం కమిటీ హాల్ నెం.1లో తెలంగాణ అసెంబ్లీ మీడియా అడ్వయిజరీ కమిటీతో సమావేశమైంది. తెలంగాణ అసెంబ్లీ మీడియా అడ్వయిజరీ కమిటీ విధి విధానాలు, కమిటీకి కల్పిస్తున్న సదుపాయాలు, గ్యాలరీ, లాబీ పాసుల జారీ విషయాలు అసెంబ్లీ కార్యదర్శి జార్ఖండ్ కమిటీకి తెలిపారు. జార్కండ్ అసెంబ్లీ స్పీకర్ ప్రెస్ అడ్వయిజరీ కమిటీకి ఎక్స్ అఫీషియో చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల ఆయన తెలంగాణ పర్యటనకు రాలేకపోయారు. తదుపరి జరిగే పాండిచ్చేరి పర్యటనలో ఆయన పాల్గొంటారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం చేపడుతున్న పథకాలు తెలుసుకున్న జార్కండ్ కమిటీ సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేసింది. అనంతరం జార్కండ్ కమిటీ తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణను కలిశారు. జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు మీడియా అకాడమీ ద్వారా చేపడుతున్నదనివారికి అల్లం నారాయణ వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా జర్నలిస్టుల సంక్షేమానికి రూ.100 కోట్లతో జర్నలిస్టుల సంక్షేమ నిధి ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఇప్పటి వరకు గత ఆరు సంవత్సరాలలో రూ.42 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. ఈ డబ్బును ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి దానిపై వచ్చిన వడ్డీతో ఇప్పటి వరకు 456 మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున ప్రతి నెల రూ.3000 పెన్షన్ ఐదు సంవత్సరాల పాటు అందేస్తుందని వివరించారు. జార్ఖండ్ కమిటీ శుక్రవారం యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి దర్శనం చేసుకోనుంది.

## పిఎల్‌ఎఫ్‌లో సింగరేణి థర్మల్ కేంద్రానికి అగ్రస్థానం

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** అత్యధిక ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్ఎఫ్) సాధించడంలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం అగ్ర స్థానంలో నిలిచింది. దేశంలోని అత్యుత్తమ థర్మల్ విద్యుత్ కేంద్రాలలో 91.15 శాతం పీఎల్ఎఫ్‌తో సింగరేణి కేంద్రం నెంబర్ వన్ స్థానం దక్కించుకుంది. దీన్ని పురస్కరించుకుని సంస్థ సిఎండి శ్రీధర్ హర్షం వ్యక్తం చేశారు.

## కొత్త జీవన్ శాంతిని సవరించిన ఎల్ఐసి

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** కొత్త జీవన్ శాంతి (ప్లాన్ నెంబర్ 858) పాలసీని సవరిస్తూ ఎల్ఐసీ నిర్ణయించింది. ఈ నిర్ణయం గురువారం నుండి అమల్లోకి వచ్చిందని ఒక ప్రకటనలో తెలిపింది. యాన్యుటీకి సంబంధించి రేటన్లు సవరించింది. మెరుగుపరచబడిన యాన్యుటీ రేట్లతో అమ్మకానికి అందుబాటులోకి తీసుకొచ్చినట్ల వెల్లడించింది. అధిక కొనుగోలు ధరకు ప్రోత్సాహకం కూడా పెంచబడిందని, ఇది 3 రూపాయల నుండి 9.75 రూపాయల వరకూ ఉంటుందని పేర్కొంది. ఎంపిక చేసిన కొనుగోలు ధర, వాయిదా వ్యవధి ఆధారంగా 1,000 రూపాయలుగా కొనుగోలు ధర ఉంటుందని తెలియచేసింది. అంతేకాకుండా స్వయం ఉపాధి కోసం జాయింట్ లైఫ్ డిఫర్డ్ యాన్యుటీ ప్లాన్‌గా రూపొందించబడిందని వివరించింది. వాయిదా వ్యవధి తర్వాత భవిష్యత్‌లో ఆదాయం కోసం ప్లాన్ చేయానుకునే వారికి ఇది మంచి ఉపయోగపడుతుందని చెప్పింది. పెట్టుబడి కోసం మిగులు డబ్బు ఉన్న వ్యక్తులకు కూడా అనుకూలంగా ఉంటుందని స్పష్టం చేసింది. యాన్యుటీ ప్లాన్‌కు సంబంధించి యువత ప్రొఫిషనల్స్ తమ పదవీవిరమణ కోసం ప్రారంభ దశ నుండి ప్లాన్ చేసుకోవచ్చని పేర్కొంది. మరిన్ని వివరాల కోసం ఎల్ఐసీ శాఖను లేదా వెబ్‌సైట్‌ను సంప్రదించాలని ప్రకటనలో తెలిపింది.

# పుర ప్రగతికి రూ.16వేల కోట్ల వ్యయం

**● తెలంగాణలో అభివృద్ధి తెలుసుకోవాలంటే ఇతర రాష్ట్రాలను పరిశీలించి రావాలి**

**● యేటా ఫిబ్రవరి 24న పట్టణ ప్రగతి దినోత్సవం: మంత్రి కెటిఆర్**

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పట్టణాల సమగ్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ దిశగా నిబద్దతతో కూడిన ప్రయత్నాన్ని ఎనిమది సంవత్సరాలుగా కొనసాగిస్తున్నారని పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, అన్ని పురపాలికల మున్సిపల్ కమిషనర్లతో హైదరాబాద్‌లో నిర్వహించిన వర్క్‌షాప్‌ను ప్రారంభించిన మంత్రి కెటిఆర్ అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా పట్టణాల అభివృద్ధిపై కెటిఆర్ దిశానిర్దేశనం చేశారు. పురపాలక



శాఖ, దాని అనుబంధ విభాగాల హైదరాబాద్ కాకుండామిగితా పట్టణాలలో వివిధ అభివృద్ధి పనులు కోసం ఎనిమిది సంవత్సరాలుగా సుమారు 16 వేల కోట్ల రూపాయలను ఖర్చుచేసినట్లు మంత్రి కెటిఆర్ తెలిపారు. పట్టణాల అభివృద్ధి కోసం చిన్న రాష్ట్రమైన తెలంగాణ ఇంత భారీగా నిధులు కేటాయించడం గొప్ప విషయం అన్నారు. దేశంలో మరే రాష్ట్రం తెలంగాణ మాదిరిగా నిధులను కేటాయించడం లేదన్నారు. ఒకవైపు పరిపాలన సంస్కరణలు, నూతన చట్టాలు, నిరంతరం నిధుల వంటి అనేక పద్దతుల్లో పట్టణాలను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. తమపై అత్యంత సులువగా రాజకీయాలు విమర్శలు చేస్తున్న ప్రతిపక్షాలు, కేంద్రం ప్రకటించిన అత్యుత్తమ జిల్లా ర్యాంకులతోనే మరోసారి నిరూపితమైందన్నారు. పురపాలక పట్టణాల్లో తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఎవరు కాదనలేరని అన్నారు. తెలంగాణ ఎంత అభివృద్ధి జరిగిందో తెలుసుకోవాలంటే ఇతర రాష్ట్రాలను పరిశీలించి రావాలని సూచించారు. అప్పుడే మాత్రమే తెలంగాణలో జరిగిన మౌలిక వసతుల కల్పన స్పష్టంగా అర్థమవుతుందన్నారు.
తెలంగాణ పురాపాలక శాఖను దేశంలోనే అత్యుత్తమ శాఖగా తీర్చిదిద్దాలనే లక్ష్యం తనకున్నదన్నదని అన్నారు. ఈ దిశగా ఉద్యోగులంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు. తాము పనిచేస్తున్న సంస్థల్లో విభాగంలో ఏదో ఒక మార్పును తీసుకువచ్చామన్న సంతృప్తిని రిటైర్‌మెంట్ రోజు పొందినప్పుడే జీవితంలో అసలైన విజయం సాధించినట్లు అవుతుందన్నారు. పురపాలక శాఖలోన ఉద్యోగాల భర్తీ ప్రక్రియ సైతం త్వరలోనే పూర్తిఅవుతుందన్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి వార్డుకొక అధికారిని తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయబోతున్నామన్నారు. నిర్ణీతమైన గడువులోగా భవనాలను ఆన్‌లైన్ అనుమతులు ఇస్తున్న రాష్ట్రంలో దేశంలో ఇంకేది లేదన్నారు. అన్ని గర్వంగా ఉందని, టిఎస్‌బి పాస్ అద్భుతమైన సంగ్రరణ అన్నారు. దీన్ని మరింత మెరుగుపరిచేందుకు బలోపేతం చేసేందుకు సలహాలు సూచనలు మున్సిపల్ కమిషనర్లు ఇవ్వాలన్నారు. టిఎస్‌బి పాస్ ద్వారా హైదరాబాద్ నగరాన్ని మినహాయించి దాదాపు 1,78, 000 దరఖాస్తులకు అనుమతులను పురపాలక శాఖ ఇచ్చిందన్నారు.
ప్రతి పట్టణంలోనఇంటిగ్రేటెడ్ మార్కెట్లు, మిషన్ భగీరథ, వైకుంఠతామాల నిర్మాణం, గ్రీన్ బడ్జెట్ అమలు చేయడం, అధునాతన ధోబిఘాట్ల ఏర్పాటు, డంపింగ్ యార్డుల బయోమైనింగ్, మానవ వ్యర్థాల శుద్ది, నిర్వహణ ప్లాంట్ల ఏర్పాట, ప్రతి పట్టణానికి మాస్టర్ ప్లాన్ల తయారీ, డిజిటల్ డోర్ నెంబర్ కేటాయింపు వంటి కీలకమైన అంశాలను రోజువారి ఏజెండాలో ఉంచుకుని సాధ్యమైనంత త్వరగా ఆయా అంశాల్లో సమగ్రమైన అభివృద్ధి జరిగేలా అధికారులు కృషి చేయాలి.
రాష్ట్రంలో 144 పురపాలక పట్టణాలు ఉంటే ఇందులో 42 ఓడిఎఫ్ ప్లస్ ప్లస్ హోదా సాధించడం అద్భుతమైన విషయం అన్నారు. వ్యర్థాల శుద్ది నిర్వహణలో అంతిమంగా జిరో వేస్ట్ మేనేజ్‌మెంట్ ఆచరణ వైపు దృష్టి సారించాల్సిన బృహత్తర లక్ష్యాన్ని నిర్ణయించుకుని ముందుకుపోవాలన్నారు. ఫిబ్రవరి 24వ తేదిన పట్టణ ప్రగతి దినోత్సవ నిర్వహణ అన్నారు. రాష్ట్రంలో పురపాలక పట్టణాలు అనుసరిస్తున్న ఆదర్శ విధానాలు, ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులకు పట్టణ దినోత్సవం రోజు వివిధ కేటాగిరిల వారీగా అవార్డులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు.

# బిఆర్ఎస్‌పై ఉన్న వ్యతిరేకతే బిజెపి గెలుపునకు నాంది

**● ఎంపి ధర్మపురి అరవింద్**



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ధర్మపురి అరవింద్

**మెదక్ రూరల్, జనవరి 5, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతే బిజెపి అధికారంలోకి రావడానికి మార్గం అవుతుందని మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎంపి ధర్మపురి అరవింద్ అన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని ద్వారకా గార్డెన్‌లో బిజెపి నియోజకవర్గ నాయకుల, కార్యకర్తల సమావేశంలో మెదక్ నియోజకవర్గ పాలక్‌గా నియమితులైన తరువాత మొట్ట మొదటిసారిగా జరిగిన సమావేశంలో మాట్లాడారు. మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే తమ హామీలను నిలబెట్టుకోకపోవడం వల్లే ప్రజల్లో తీవ్రవ్యతిరేక ఉందని, ఆ వ్యతిరేకతే బిజెపికి బలం అని అన్నారు. నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ వంద రోజుల్లో తెరిపిస్తానన్న మాట, మెదక్ పట్టణాన్ని సుందర వనంగా తీర్చిదిద్దుతానని, మెదక్ పట్టణంలోని మల్లెం చెరువు, గోసముద్రాలను మినీట్యాంక్‌బండ్‌గా తీర్చి దిద్దుతానని ఇలా ఎమ్మెల్యేగా గెలవడానికి ముందు ఇచ్చిన హామీలను మరవడమే స్థానిక ఎమ్మెల్యే పతనానికి నాంది అవుతుందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో నూరుశాతం భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు.
బిఆర్ఎస్ నాయకుల్లోనే కాకుండా కార్యకర్తలు, సర్పంచుల్లో కేసీఆర్ నేతృత్వంలో తీవ్ర వ్యతిరేక ఉందని, ఇది నివురు గప్పిన నిప్పోలే కార్యకర్తల వ్యతిరేకత బయట పడుతుందని, అప్పుడు కేసీఆర్ ప్రభుత్వం అబాసుల పాలవుతుందన్నారు. సిద్ధిపేట, సిరిసిల్ల, గజ్వేల్ నియోజకవర్గాల్లోనే అభివృద్ధి కనిపిస్తుందని, రాష్ట్రమంతటా లక్షా 70 వేల డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇచ్చామని తెలుపుతున్నా అందులో 20 శాతం కూడా పూర్తి కాలేదని, ఆ 20 శాతంలో కూడా ఆ మూడు నియోజకవర్గాల్లోనే ఎక్కువగా ఉన్నాయన్నారు.
తెలంగాణ రాష్ట్రం వస్తే అభివృద్ధి చెందుతుందని భావించిన ప్రజలకు నిరాశే మిగిలిందన్నారు. భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ. నడ్డా ఆదేశాల మేరకు తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లో ఈ నెల 7న జరిపే నియోజకవర్గ బలాబలాల సమీక్ష విషయంలో 119 నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలుగా బిజెపి పదాధికా రులు నియమింపబడ్డారని, 7న జరిపే నియోజకవర్గాల సమీక్షలో నిజంగా భారతీయ జనతా పార్టీకి ప్రజల్లో ఉన్న బలం నిర్ధారణ అవుతుందన్నారు. కుటుంబ పాలన కాకుండా భారతీయ జనతా పార్టీలోని నాయకులు, కార్యకర్తలు దేశం కోసం, ధర్మం కోసం పని చేస్తారని ఆయన అన్నారు.
జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభివృద్ధిని కుంటు పరి చిందని, ప్రకటనలు, ఫ్లెక్సీల రాజకీయాలతోనే కాలం గడుపుతున్నారని, రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేస్తుందన్నారు. జిల్లా నాయకులు తాళ్లపల్లి రాజశేఖర్ మాట్లాడుతూ కార్యకర్తలందరూ కలిసిగట్టుగా బిజెపి పార్టీలో పనిచేస్తూ భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న పథకాలను శక్తి కేంద్రాల ద్వారా ఇంటింటికీ ప్రచారం ద్వారా ప్రజల్లో బిజెపిపై అవగాహన కల్పించాలన్నారు.
రానున్న రోజుల్లో తప్పకుండా రాష్ట్రంలో పార్టీ అధకారంలోకి వస్తుందని, మెదక్ నియోజకర్గంలో అత్యంత మెజారిటీతో బిజెపి అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలవనున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి మల్లారెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ ఎక్కలదేవి మధు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బెండె వీణ, నాయకులు నందు జనార్ధన్‌రెడ్డి, కరణం పరిణిత, అశ్విని, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు ఉదయ్ కిరణ్, శ్రీపాల్, మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, కిసాన్ మోర్చా నాయకులు మల్లేశం, మండలాల అధ్యక్షుడు ఆకుల ప్రభాకర్, వడ్ల సంతోష్, రాజు, రంజిత్‌రెడ్డి, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నా శాఖలో అవినీతి జీరో!

### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

**బెంగళూర్, జనవరి 5:** తన శాఖలో అవినీతి జీరో అని కేంద్ర రవాణాశాఖమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. తన మంత్రిత్వశాఖ ద్వారా భారీ నిధులతో పనులు చేపట్టినప్పటికీ అవినీతి జరగలేదని ఆయన అన్నారు. జాతీయ రహదారుల వ్యయంలో పెరుగుదల ఉండదని, కాంట్రాక్టర్లు తనను కలిసేందుకు అనుమతించనని గడ్కరీ స్పష్టం చేశారు. గురువారం కర్నాటకలోని బెంగళూర్..మైసూర్ హైవే పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'యేటా రూ.5 లక్షల కోట్లతో ప్రాజెక్టులు చేపడుతున్నాం. ఇప్పటివరకూ రూ.50 లక్షల కోట్ల విలువైన పనులు చేశాం. నన్ను కలవడానికి కాంట్రాక్టర్లను అనుమతించను. జాతీయ రహదారుల పనుల్లో అవినీతి జీరో' అని గడ్కరీ వ్యాఖ్యానించారు.

## అఫ్గానిస్థాన్‌లో తీవ్ర భూకంపం

### రిక్టర్ స్కేల్ 5.9గా నమోదు.. ఢిల్లీలోనూ ప్రకంపనలు

**న్యూఢిల్లీ, జనవరి 5:** అఫ్ఘానిస్థాన్‌లో గురువారం రాత్రి తీవ్ర భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 5.9గా నమోదైంది. దీని ప్రభావంతో జమ్మూకాశ్మీర్, ఢిల్లీ పరిసర ప్రాంతాల్లోనూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయని జాతీయ భూకంప అధ్యయన కేంద్రం తెలిపింది. రాత్రి 7..55 సమయంలో అఫ్ఘానిస్థాన్‌లోని ఫైజాబాద్ వద్ద 5.9 తీవ్రతతో భూప్రకంపనలు నమోదయ్యాయి. 200 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రాన్ని గుర్తించారు. ఢిల్లీలో జనవరి 1న అర్ధరాత్రి భూప్రకంపనలు సంభవించాయి. అప్పుడు ఢిల్లీలో భూకంప తీవ్రత 3.8గా నమోదైంది. హర్యానాలోని ఝజ్జర్‌లో 5 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రాన్ని గుర్తించారు. ఐదు రోజుల వ్యవధిలోనే ఢిల్లీలో మరోసారి భూమి కంపించడంతో దేశ రాజధానివాసుల్లో ఆందోళన నెలకొంది. గతేడాది నవంబర్ 12న కూడా ఢిల్లీలో భూమి కంపించింది.

# సెట్‌లోకి శ్రీలీల జాయిన్



మాసీవ్ బ్లాక్‌బస్టర్ అఖండ చిత్రాన్ని అందించిన బ్లాక్‌బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను ప్రస్తుతం రామ్ పోతినేని హీరోగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బోయపాటిరాపో'ని డైరెక్టు చేస్తున్నారు. అన్నికమర్షియల్ ఎలిమెంట్స్‌తో కూడిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై ఉన్న అంచ నాలను అందుకునేలా బోయపాటి చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. హీరో రామ్‌కి జోడీగా టాలీవుడ్ అందాల భామ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రం అత్యున్నత సాంకేతిక నిర్మాణ ప్రమాణాలతో భారీ స్థాయిలో తెరకెక్కు తోంది.. గురువారం ఈచిత్రం షూటింగ్‌లో శ్రీలీల జాయిన్ అయ్యింది.. దర్శకుడు బోయపాటి , రామ్, శ్రీలీలకి సంబంధించిన సన్నివే శాలను చిత్రీకరిస్తున్నారు.. హైదరాబాద్‌లో షూటింగ్ జరుగు తోంది.. బోయపాటి శ్రీను, రామ్‌ని మాస్ క్యారెక్టర్‌లో చూపించనున్నారు. ఈచిత్రంలో కొందరు ప్రముఖ నటీనటులు, ముఖ్య పాత్రల్లో కన్పించనున్నారు. అత్యున్నత సాంకేతిక నిపుణులు ఈచిత్రం కోసం పనిచేస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీకన్ బ్యానర్‌పై శ్రీనివాస్ చిట్టూరి నిర్మిస్తున్నారు. ఈచిత్రాన్ని పవన్‌ఉమార్ సమర్పి స్తున్నారు.. థమన్ సంగీతం అందిస్తున్నారు.. హిందీతోపాటు అన్ని సౌత్ ఇండియన్ భాషల్లో ఈచిత్రం విడుదల కానుంది.

# 'కళ్యాణం కమనీయం' ట్రైలర్

యువ హీరో సంతోష్ శోభన్ నటిస్తున్న తాజా చిత్రం కళ్యాణం కమనీయం.. ఈసినిమాలో కోలీవుడ్ తార ప్రియభవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రాన్ని యూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మిస్తోంది.. పెళ్లి నేపథ్యంలో సాగే ఆహ్లాదకర కథతో నూతన దర్శకుడు అనిల్‌కుమార్ ఆళ్ల రూపొందిస్తున్నారు.. ఈసినిమా సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల కానుంది..



సకుటుంబంగాచూసే ఆహ్లాదకర చిత్రంగా ఈసినిమాపై భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి.. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను స్టార్ హీరోయిన్ అనుష్క విడుదల చేశారు. ఈ ట్రైలర్‌ను పరిశీలిస్తే.. శివ, శ్రుతి ప్రేమ బంధం నుంచి వైవాహిక జీవితంలోకి అడుగుపెడతారు. పెళ్లైన కొత్తలో సంతోషంగా లైఫ్ లీడ్ చేస్తారు. శివకు ఉద్యోగం లేకపోవటం శ్రుతికి ఇబ్బందికరంగా మారుతుంది.. భార్యను సంతోషపెట్టటానికి ఉద్యోగ ప్రయత్నాలుచేస్తుంటాడు శివ. ఆ ప్రయత్నాలు ఎలాంటి పరిస్థితులకు తీసుకెళ్లాయి.. శివ ఉద్యోగం సంపాదించి శ్రుతిని హాయపీగా ఉంచాడా?లేదా? అనేది ట్రైలర్‌లో ఆసక్తిరేకెత్తించింది. ఇప్పటికే ఈచిత్రం నుంచి వచ్చిన మోషన్‌పోస్టర్, ఓమనసా.. హో ఎగిరే .. లిరికల్ సాంగ్స్‌కు మంచి ఆదరణ లభించింది..



# దీపికాపడుకొనే పుట్టిన రోజు సందర్భంగా..
# స్పెషల్ పోస్టర్

రెబల్‌స్టార్ ప్రభాస్ సైన్స్‌ఫిక్షన్ చిత్రం 'ప్రాజెక్టు కె' క్రియేటివ్ డైరెక్టర్ నాగ్ అశ్విన దర్శకత్వంలో భారీగా రూపొందుతోంది.. దీపికా పడుకొనే హీరోయిన్‌గానటిస్తోంది. ఈచిత్రంలో బిగ్‌బి అమితాబ్ బచ్చన్ ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు.. ప్రభాస్, అమితాబ్ బచ్చన్ పుట్టినరోజుల సందర్భంగా ప్రీలుక్ పోస్టర్‌లను ఇదివరకే విడుదలచేశారు. తాజాగా దీపికా పడుకొనే పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన టీం చిత్రంలోని ఆమె ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది.. సిల్హౌట్ ఇమేజ్ దీపిక ఒక కొండపై నిలబడి ఉన్నట్టుగాచూడవచ్చు... సూర్యకిరణాలు ఆమెశరీరంపై పడటం గమనించవచ్చు... పోస్టర్‌పై 'ఏ హోప్ ఇన్ ఇది డార్క్' అనే ట్యాగ్‌లైన్ పాత్ర యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తోంది.. ప్రాజెక్టు–కె భారతీయసినిమాల్లో అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రం. దర్శకుడు నాగ్‌అశ్విన్ స్క్రిప్టు, ఇతర ప్రీప్రొడక్షన్ ఫార్మాలిటీస్‌పై కూడ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఇటీవలే చక్రవం తయారీనిచూపించిన బిటిఎస్ వీడియోకు అద్భుతమైన స్పందన వచ్చింది.. చిత్రం బృందం సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించటానికి ఎంత కృషిచేస్తుందో ఈ వీడియో తెలియజేస్తోంది.. విజయవంతంగా 50 ఏళ్ల సినీ ప్రయాణం పూర్తిచేసుకుంటున్న టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ అశ్వినీదత్ నిర్మాణంలో ఈ గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.



# కెమెరాల ముందు సిగ్గుపడుతూ

అతిలోక సుందరి' దివంగత శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ ఇపుడు బాలీవుడ్‌లోవరుసగా సినిమాలుచేస్తూ వస్తోంది.. కాగా ఈ ఏడాదిలోనే ఆమె తెలుగు తెరకు పరిచయం కానుందనే టాక్ విన్పిస్తోంది. ఇదిలా ఉంటే కొంతకాలంగా ఆమె శేఖర్‌తో ప్రేమలో ఉందంటూ బాలీవుడ్‌లో టాక్ ఉంది.. ఈ మధ్య వీరిద్దరూ ఎక్కడా తారస పడలేదు.అయితే తాజాగా రియా ఇంటికి ఒకే కారులో జాన్వీ, శేఖర్ కలిసివచ్చారు. ఆ సమయంలో ఫొటోగ్రాఫర్స్ ఫొటోలు తీసేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ఆమె తన ముఖాన్ని దాచుకునేందుకు ప్రయత్నించింది. అంతేకాదు ఆమె శేఖర్ వైపు చూస్తూ సిగ్గుపడిందని అంటున్నారు.ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

న్యూ ఫొటో లుక్ వేదిక



# సతీసమేతంగా గోల్డెన్ గ్లోబ్ అవార్డుల వేడుకకు



మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్, ఉపాసన దంపతులు తాజాగా ఎయిర్ పోర్టులో కన్పించారు. బ్లాక్ కలర్ దుస్తులపై ఓస్పెషల్ జాకెట్‌లో చరణ్ ఉన్నారు.స్కిన్ టైట్ బ్లాక్ ప్యాంట్‌పై డార్క్ బ్లూ షోల్డర్ టీ షర్ట్‌తో ఉపాసన ఉన్నారు. మరి వీరి ప్రయాణం ఎక్కడికా అంటే అమెరికా వరకూ అని తెలిసింది..ఇదిలా ఉండగా గ్లోబల్ బ్లాక్ బస్టర్ ఆర్‌ఆర్‌ఆర్ 80వ గోల్డెన్ గ్లోబ్ అవార్డ్స్‌కు నామినేట్ అయిన సంగతి తెలిసిందే. ఈచిత్రం ఉత్తమ చిత్రం (ఇంగ్లీషేతర) మరియు ఉత్తమ ఒరిజినల్ సాంగ్ (నాటు నాటు) విభాగం సహా పలు కేటగిరీల్లో అనేక చిత్రాలతో పోటీపడుతోంది.. తాజాగా గోల్డెన్ గ్లోబ్ అవార్డుల ఈవెంట్‌లోపాల్గొనేందుకు చిత్ర హీరో రామ్‌చరణ్ సతీసమేతంగా లాస్ ఏం జిల్స్ వెళ్లారు.. భారతీయ కాలమానం ప్రకారం జనవరి 11న ఈ వేడుక జరగనుంది.. జనవరి 9న ప్రపంచలోనే అతిపెద్ద ఐమాక్స్ స్క్రీన్ (టిసిఎల్ చైనీస్ థియేటర్స్)లోఆర్‌ఆర్‌ఆర్ స్పెషల్ స్క్రీనింగ్ కానుంది.. ఈ షోకు కూడ రామ్‌చరణ్, ఉపాసన హాజరుకానున్నారని తెలిసింది.. ముందుగా చైనాకు వెళ్లి ఆ తర్వాత అమెరికా ప్రయాణం ఉంటుందని తెలిసింది.. కాగా ఈ షోకు యంగ్‌టైగర్ ఎన్టీఆర్ కూడ హాజరుకానున్నారు. ప్రస్తుతం తారక్ తన సతీమణి ప్రణతితోకలిసి అమెరికాలో ఉన్నసంగతి తెలిసిందే.

# 3 డిఫరెంట్ లుక్స్‌తో 'అమిగోస్'



బింబిసార చిత్రంతో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుని బాక్సాఫీసు వద్ద సత్తా చాటిన నందమూరి హీరో కళ్యాణ్‌రామ్. ఆయన మరో డిఫరెంట్ సినిమాతో తెలుగుప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమ వుతున్నారు. కెరీర్‌ప్రారంభం నుంచి వైవిధ్య మైన చిత్రాలు, విలక్షణమైన పాత్రలతో మెప్పించటానికి కళ్యాణ్‌రామ్ ఆసక్తి చూపిస్తుంటారు.. తనదైన పంథాలో నందమూరి కల్యాణ్‌రామ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం అమిగోస్.. డెబ్యూ డైరెక్టర్ రాజేందర్‌రెడ్డితో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పైరూపొందుతున్న ఈచిత్రం టైటిల్ వినగానే అందరినీ ఆకట్టుకుంది.. అమిగోస్ అంటే ఫ్రెండ్‌ను పిలిచే స్పానిష్ పదం. .రాజేందర్‌రెడ్డి ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రంలో కళ్యాణ్‌రామ్ మూడు డిఫరెంట్ షేడ్స్ లో కన్పించబో తున్నారు. రీసెంట్‌గానే రెండు లుక్స్ విడుదలచేశారు. ఓ లుక్‌లో మెలివేసిన మీసాలతో స్టైలిష్ లుక్‌లోకన్పించే ఎంట్రె ప్రెన్యూరర్ సిద్ధార్థ్ పాత్ర అది.. తర్వాత మంజునాద్ అనే అమాయకంగా కన్పించే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పాత్ర. ఈరెండు లుక్స్‌కు ఫ్యాన్స్, ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది.. తాజాగా మూడో లుక్‌ను విడుదల చేశారు.. గత రెండు లుక్స్ కంటే ఈ లుక్ మరింత స్టైలిష్‌గాఉంది.. కానీ ఈ పాత్రను అజ్ఞాత వ్యక్తి పాత్ర అని చెప్పారు.. అసలు ఈ మూడు లుక్స్‌కు ఉన్న సంబంధం ఏంటి?అనేది తెలుసుకోవాలంటే ఫిబ్రవరి 10న రిలీజ్ కానున్నఅమిగోస్ చిత్రాన్ని చూడాల్సిందే అంటున్నారు మేకర్స్..కాగా భారీ అంచనాలను మరింత పెంచేలా ఈచిత్రానికి సంబంధించిన టీజర్‌ను ఈనెల 8న ఉదయం 11.07 గంటలకు విడుదల అవుతుందని, అలాగే ఈచిత్రం ఈనెల 10న భారీస్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోందని తెలిపారు. ఈచిత్రంలో కళ్యాణ్‌రామ్ సరసన ఆషికా రంగనాథ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది.. ఈచిత్రానికి జిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు.

# బాలకృష్ణగారు దేవుడు లాంటి మనిషి..

**గాడ్ ఆఫ్ మాసస్ నటసింహ నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా , బ్లాక్‌బస్టర్ దర్శకుడు గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం వీరసింహారెడ్డి.. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్నిమైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని,వై.రవిశంకర్ భారీగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 12న సంక్రాంతి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈసందర్భంగా ఈచిత్రంలో విలన్ పాత్రలో నటించిన ప్రముఖ కన్నడ స్టార్ దునియా విజయ్‌తో ఇంటర్వ్యూ విశేషాలు...**



**'వీరసింహారెడ్డి'తో మీ ప్రయాణం ఎలా మొదలైంది?**

దర్శకుడు గోపీచంద్ మలినేని ఇందులో నా పాత్ర గురించి చెప్పారు. ఆయనచెప్పినపుడే చాలా థ్రిల్ అన్పించింది. బాలకృష్ణగారి సినిమాలోఅవకాశం రావటమే గొప్ప విషయం.. వీరసింహారెడ్డి కథలో విలన్‌పాత్ర ఒక పిల్లర్‌లా ఉంటుంది.. ప్రేక్షకులకు గుర్తుండిపోయే పాత్ర.. ఇంత మంచి పాత్రలో బాలకృష్ణగారి సినిమాలో నటించే అవకాశం రావటం నా అదృష్టం.

**ఈపాత్ర కోసం మిమ్మల్ని సంప్రదించినపుడు మిమ్మల్నే ఎందుకు ఎంచుకుం టున్నారని దర్శకుడిని అడిగారా?**

అడిగాను.. గోపీచంద్‌గారు బ్రిలియంట్ డైరెక్టర్. ఆయన నా వర్క్‌నిచూశారు.. ఈ పాత్రకు నేను అయితే సరిపోతానని ఆయనకి అన్పించింది.. ఇది లక్,గుడ్ టైం.

**ఇందులో మీ లుక్ ఎలా ఉంటుంది?**

చాలా మొరటుగా ఉంటుంది. స్క్రీన్‌పై చాలా మార్పు కన్పిస్తుంది.. ఇందులో నా పాత్ర పేరు ముసలిమడుగు ప్రతాప్‌రెడ్డి

**బాలకృష్ణతో మీ కెమిస్ట్రీ ఎలా ఉంటుంది?**

బాలకృష్ణగారు గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనిషి.. ఆయనసినిమాలు చూస్తూ పెరిగాను.. అలాంటిది, ఆయనతో కలిసి నటించటం మాటల్లో చెప్పలేని అనుభూతి.. తొలిసారి ఆయన్ని సెట్‌లో చూసినపుడు నన్నునేను నమ్మలేకపోయాను.

**బాలకృష్ణ సినిమాల్లో ఫైట్స్ పవర్‌ఫుల్‌గా ఉంటాయి.. మరి వీరసింహారెడ్డిలో ఎంత పవర్‌ఫుల్‌గా ఉంటాయి?**

చాలా పవర్‌ఫుల్‌గా ఉంటాయి.. వేరే ఎనర్జీ ఉంటుంది.. ప్రేక్షకుల ఆ ఎనర్జీని థియేటర్‌లో ఫీలవుతారు. ఇందులో బాలకృష్ణగారితో కలిసి పనిచేయటం జీవితంలో మర్చిపోలేను.బాలకృష్ణగారిని ఆన్‌స్క్రీన్,ఆఫ్‌స్క్రీన్ చూస్తున్నపుడు దేవుడు లాంటి మనిషి అన్పించింది.

**వీరసింహారెడ్డి సక్సెస్ తర్వాత విలన్‌గా పాత్రను కొనసాగిస్తారా?**

మంచి పాత్రలు వస్తే విలన్‌గా చేయటానికి సిద్ధమే. ఒక నటుడిగా అన్ని పాత్రలు చేయాలని ఉంటుంది.

**మీరు దర్శకుడు కూడ కదా.. నటనలో దర్శకత్వ నైపుణ్యత ఎంతవరకూ ఉపయోగపడుతుంది?**

నటన, దర్శకత్వం రెండు వేర్వేరు. దర్శకుడిగా నటుల నుంచి యాక్టింగ్ రాబట్టుకోవాలి.. నటుడిగా ఉన్నపుడు నా పని నటించటమే.. నటుడిగా చేస్తున్నపుడు నా దృష్టి అంతా కేవలం నటనపైనే ఉంటుంది.. దర్శకుడు నా నుండి ఏం కోరుకుంటున్నారో దానిపైనే ఫోకస్ ఉంటుంది.

**కొత్తగా చేస్తున్న ప్రాజెక్టులు?**

'భీమా' అనే ఒక ప్రాజెక్టు జరుగుతోంది.. తెలుగులోకూడ కొందరు సంప్రదించారు.. పాత్ర బలంగా ఉంటే తప్పకుండా చేస్తాను.

# దర్శకుడు శంకర్ లాంచ్ చేసిన 'రివెంజ్' ట్రైలర్

ఆది అక్షర ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై బాబు పెదపూడి హీరోగా నటిస్తూ నిర్మించిన చిత్రం రివెంజ్.. నేహాదేశ్ పాండే హీరోయిన్‌గా నటిస్తోంది.. రెట్టడి శ్రీనివాస్ దర్శకుడు.. ఈచిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను గురువారం ప్రసాద్ ల్యాబ్స్‌లో విడుదల చేశారు. ముఖ్యఅతిథులుగా ప్రముఖ దర్శకుడు ఎన్.శంకర్ చే ట్రైలర్‌నువిడుదలచేశారు.అనంతరం ఆయన మాట్లాడారు. హీరో, నిర్మాత బాబుగారితో నాకు 12 ఏళ్ల అనుబంధం ఉందన్నారు.సినిమా అంటే విపరీతమైన ప్యాషన్



ఉన్న వ్యక్తి.. దర్శకుడు శ్రీనివాస్ఒక మంచి కథతో ఈసినిమాను రూపొందించారన్న విషయం ట్రైలర్‌ను చూశాక అర్థమైందన్నారు.ఈసినిమా విజయవంతం కావాలని కరుకుంటున్నానని అన్నారు. హీరో, నిర్తా బాబు పెదపూడి మాట్లాడుతూ, మా ఫ్యామిలీ సపోర్ట్‌తో అబ్రాడ్‌వెళ్లానని, కానీ నాకు మొదటి నుంచి సినిమాలంటే ఇష్టమన్నారు.. అబ్రాడ్‌లో ఉంటూనే త్రివిక్రమ్ గారి అతడు , దశరథి శ్రీ సినిమాల్లో మంచి క్యారెక్టర్లుచేశానని అన్నారు. దర్శకుడు ఈచిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారని అనానరు. కార్యక్రమంలో దర్శకుడు రెట్టడి శ్రీనివాస్, వ్యాపారవేత్త, రాజకీయవేత్త ప్రభాకర్, నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ శోభారాణి, అరోహి, అశోక్‌రెడ్డి, చరణ్ సాయి, మోహన్ గౌడ్, మాణిక్‌రెడ్డి పాల్గొన్నారు.

# అడవుల్ని పునరుద్ధరించడం వాలి అవసరం



సరోజినీ మోండల్‌కి తన పిల్లల గురించే బెంగ. మూడేళ్ల క్రితం ఆమె భర్త శంభు సుందర్‌బన్ మడ అడవులకు వెళ్లాడు. అక్కడ బెంగాల్ టైగర్ల సంచారం పెరిగింది. పీతల కోసం వెళ్లిన శంభు పులి నోటికి చిక్కాడు. గాయాలతో బయటపడ్డా కొద్ది సేపటికే చనిపోయాడు. సరోజిని పరిస్థితి అంతే! పని అటవీ ప్రాంతానికి వెళ్లిన తన భర్తపై పులి దాడి చేసింది. శవం కూడా దొరకలేదు. 2016 నుంచి ఆ ప్రాంతంలో పులుల దాడుల కారణంగా చనిపోయిన వారి సంఖ్య దాదాపు 750. ఇది అధికారక సంఖ్యే. ఆ లెక్కలోకి రానివారు ఇంకెంతమందో!

పశ్చిమ్ బంగాలోని సుందర్‌బన్ డెల్టా ప్రాంతం. గ్లోబల్ వార్మింగ్ కారణంగా నీటిశాతం తగ్గి నేల పొడిబారుతోంది. దీంతో పీతలు పట్టడానికని చాలామంది మగవారు వెళుతుంటారు. వాళ్లకది ప్రధాన ఆదాయ వనరు కూడా. ఈ క్రమంలోనే పులిబారిన పడుతున్నారు. ఇలా చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం రూ. 2 లక్షలు పరిహారం అందిస్తోంది. అయితే వాళ్లు చనిపోయినట్లుగా ధ్రువీకరించే ఆధారాలు చూపించడమే కష్టమవుతోంది. కారణం.. ఇన్ని వందల మంది చనిపోయినా మృతదేహాలు దొరికింది ముగ్గురివే. పైగా ఆ ఇచ్చే మొత్తం వాళ్లకు సరిపోవు కూడా. కుటుంబంలో మరొకరిని అలా ఎక్కడ పోగొట్టుకుంటామో అన్నది వాళ్ల భయం. అలాగని పులులను మాత్రం వారు నిందించరు వాళ్లు. ఎందుకంటే.. ఏళ్ల క్రితం వంట చెరకు, కలప కోసమని మడ అడవుల్ని విపరీతంగా నికేశారు. వరుస సైక్లోన్‌లు కూడా ఇక్కడి వృక్ష, జంతుజాలాలు తగ్గిపోవడానికి కారణమయ్యాయి. అందుకే ఆహారం దొరక్క పులులు మానవాళిపై దాడిచేస్తున్నాయి. కాబట్టి, వాటిని నిందించి ఫలితం లేదనుకున్నారు అక్కడి మహిళలు, బదులూ పరిష్కారం చూపాలనుకున్నారు.

**ఇంతకీ ఏం చేస్తున్నారు?** ...... 'అడవుల్ని పునరుద్ధరించడం'.. వీరికి దొరికిన పరిష్కారం. కొన్ని ఎన్‌జిఓలూ వీరికి తోడయ్యాయి. అయిదు కోట్ల మొక్కల్ని నాటాలని సంకల్పించారు. ఆ రాష్ట్ర ప్రభుత్వమూ దీన్నో ప్రాజెక్టుగా తీసుకొచ్చింది. 'మా శక్తికొద్దీ మొక్కలు పెంచుకుంటూ వెళితే పులులూ అడవుల్లోనే ఉండిపోతాయి. అప్పుడు మా మగవాళ్లకు ప్రాణహాని ఉండదు' అని ఆనందంగా చెబుతున్నారు అక్కడి మహిళలు. విత్తనాలను కుండీల్లో విత్తి, మొక్కలు కాస్త పెద్దయ్యాక నాటుతున్నారు. ఇప్పటికే నాటే ప్రక్రియ మొదలైంది. త్వరలోనే ఇవి పెరిగి, తమ జీవితాలకు రక్షగా మారతాయన్నది వాళ్ల ఆశ. అది నెరవేరాలని మనమూ కోరుకుందామా?



# 21వ పాశురం



ఏత్తకలంగళ్ ఎదిర్ పొంగి మీదళిప్ప
మాత్తాదే పాల్ శోరియుం వళ్లల్ పెరుం బశుక్కళ్
ఆత్తప్పడైత్తాన్ మగనే అఱివురాయ్
ఊత్తముడై యాయ్ పెరియాయ్, ఉలగినిల్
తోత్తమాయ్ నిన్ఱ శుడరే తుయిలెళాయ్
మాత్తారునక్కు వలితులైన్దున్ వాశఱ్కణ్
ఆత్తాతు వన్దున్న డిపణియు మాపోలే
పోత్తియాం వన్దోం పుగళ్‌న్దేలో రెమ్బావాయ్॥

ఇరవై ఒకటవ పాట

పిండకుండగనె పెనుకుండలందు

## తిరుప్పావై

కుంభవృష్టిగ పాలు కురిసి కురిసి
అవని అంతయు తడసి ఆకశంబున కెగసి
పాల సముద్రము ముంచి పలుదెసల పరుగుతీసి
అద్భుతంబుగ తోచు పాడి పశువులున్న
ఆనందగోపుని గారాలపుత్రలెమ్మ
ఆశ్రితుల రక్షకై అవతరించినవాడ
దేదీప్యమానమై వెలుగువాడ
నాల్గువేదాలు చదివి నిన్నరయలేరు
వేదవేదాంగులైన నిన్ ఎరుగలేరు
తామసాదులు వచ్చి నీ పాదములజొచ్చి
శరణు శరణంచు వేడిరి బిక్కచచ్చి
మేల్కొనుము మేల్కొనుము మేల్కొనగరాదా!
నీకు మంగళం మంగళం పాడవచ్చితిమి
ఇహాపరంబెరుగమని వేడవచ్చితిమి.

**భావం:** నందగోపాలుని వద్ద మంచి స్వభావము గల పెద్ద ఆవులు ఎన్నో కలవు. అవి పుష్కలంగా పాలిస్తాయి. అటువంటి నందగోపాలుని కుమారుడా మేలుకో! "అప్రమేయా, తేజస్వరూపా, నీ శత్రువులు బలముడిగి నీ వాకిట నీ పాదములను స్తుతిస్తున్నారు. మేము కూడా నీకు మంగళం పాడుటకు వచ్చియున్నాము. మేలుకో!" అని వెలుపలి గోపికలు కృష్ణుణ్ణి కోరుతున్నారు.

**ఫలం:** వేదార్థ జ్ఞానం. ❒

## చెలి చిట్కా



జిడ్డు చర్మతత్వం ఉన్నవారు వేడి నీళ్లతో ముఖం కడుక్కోవడం మంచిది కాదు. చల్లటి నీటితో శుభ్రపరచుకొంటే చర్మం కాంతిమంతంగా తయారవుతుంది. ❒

# ముత్యాల ముగ్గు



17 చుక్కలు
17 వరుసలు



కాసర సింధు
జంగారెడ్డి గూడెం
ప.గో.జిల్లా



15 చుక్కలు
1 వరకు
మధ్య చుక్కలు



ఆర్.సావిత్రి
బొంమురు
తూ.గోదావరి జిల్లా

**ముగ్గులకు ఆహ్వానం:** మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్ రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్-500080. మెయిల్ : cheli@vaartha.com

# పాలిచ్చే తల్లులు ఇవి తెలుసుకోండి !



తల్లిపాల నుంచి పాపాయికి వివిధ రకాల పోషకాలు అందుతాయన్న సంగతి తెలిసిందే. అదేవిధంగా పాలివ్వడం వల్ల ఇటు తల్లులకూ అనేక రకాల ప్రయోజనాలుంటాయి. బిడ్డకు ఎక్కువ కాలం పాటు పాలివ్వడం వల్ల వివిధ రకాల క్యాన్సర్లు వచ్చే అవకాశం కూడా చాలావరకు తగ్గుతుందని నిపుణులు చెబుతుంటారు. అయితే ఈ క్రమంలో పాలిచ్చే తల్లులు కొన్ని విషయాలు గుర్తుంచుకోవాలని సూచిస్తున్నారు.

- బిడ్డకు పాలివ్వడం వల్ల పాపాయే కాదు. తల్లి కూడా పలు అనారోగ్యాలకు దూరంగా ఉండచ్చన్న విషయం తెలిసిందే. అంతేకాదు. బ్రెస్ట్ ఫీడింగ్ రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలను చాలా వరకు తగ్గిస్తుందని పలు అధ్యయనాల్లో కూడా తేలింది. ఎంత ఎక్కువ కాలం పాటు పాలిస్తే రిస్క్ అంత తగ్గుతుందంటున్నారు నిపుణులు.
- అలాగని పాలిస్తే రాదు కదా అన్న నిర్లక్ష్యం కూడా పనికి రాదంటున్నారు నిపుణులు. ఎందుకంటే పాలిచ్చే తల్లుల్లో చాలా అరుదుగా ఈ మహమ్మారి బారిన పడే అవకాశం ఉండదట! ఈ క్రమంలో తరచూ ఇంట్లోనే వక్షోజాల్ని పరీక్షించుకోవడం, ఏదైనా అనుమానం కలిగితే వెంటనే డాక్టర్‌ని సంప్రదించడం చాలా ముఖ్యమని సూచిస్తున్నారు.
- అయితే పాలిచ్చే తల్లులు తమ సందేహాన్ని నివృత్తి చేసుకోవడానికి మమోగ్రామ్ (రొమ్ము క్యాన్సర్‌ను నిర్ధారించే పరీక్ష) చేయించుకోవచ్చా, లేదా అని అనుమానపడుతుంటారు. ఈ క్రమంలో ముందుగా డాక్టర్‌ని సంప్రదించి వారి సలహాలు పాటించాలి.
- అదేవిధంగా రొమ్ము క్యాన్సర్ చికిత్స తర్వాత శరీరంలో, ఆరోగ్యం విషయంలో చాలా మార్పులొస్తాయి. కాబట్టి ఈ సమయంలో బిడ్డకు పాలివ్వాలనుకుంటే ముందుగా డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది. తద్వారా మీకు జరిగిన చికిత్సను బట్టి ఈ విషయంలో తగిన సలహా ఇస్తారు.
- సాధారణంగా బిడ్డకు ఎక్కువ కాలంపాటు పాలివ్వడం వల్ల రొమ్ము క్యాన్సరే కాదు.. ఎండోమెట్రియల్, ఒవేరియన్ క్యాన్సర్లు వచ్చే అవకాశం కూడా చాలావరకు తగ్గుతుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే ప్రతి విషయంలోనూ కొన్ని పరిమితులుంటాయి. క్యాన్సర్ సోకడం అనేది ఎన్నో అంశాల పైన ఆధారపడి ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో వీటి విషయంలో జాగ్రత్తగా ఉంటూ, ఏమాత్రం అనుమానం వచ్చినా అశ్రద్ధ చేయకుండా వెంటనే సంబంధిత నిపుణులను సంప్రదించడం మంచిది. ❒

# మోముకి మేలు బ్రౌన్‌షుగర్



మోము మెరిసి పోవాలని ఎన్నెన్నో క్రీములు కొంటుంటాం. వాటికి బదులు ఈ సారి వంటింట్లో ఉండే బ్రౌన్ షుగర్‌ని వాడి చూడండి.

**స్క్రబ్ చేస్తే..** సాధారణంగా బ్రౌన్‌షుగర్ చర్మం మృదువుగా మారేందుకు స్క్రబ్‌లా వాడుతుంటాం. ఇందులో గ్లైకాలిక్ యాసిడ్, కొద్ది మొత్తంలో హైడ్రాక్సీ యాసిడ్లు ఉంటాయి. ఇవి చర్మం లోపలకి చొచ్చుకెళ్లి శుభ్రపరుస్తాయి. మృతకణాలను తొలగిస్తాయి. కొత్త కణాల ఉత్పత్తికి సాయపడతాయి. పావుకప్పు పెసర పిండిలో రెండు చెంచాల బ్రౌన్ షుగర్, కొద్దిగా కొబ్బరి పాలు చేర్చి కలపాలి. ఈ మిశ్రమం తో నలుగు పెట్టు కోవాలి. ఇలా వారానికి 2,3 సార్లైనా చేస్తే మేలు.

**కళ తెచ్చేందుకు...** ముఖాన్ని కాంతిమంతంగా మార్చుకోవడానికి తగిన సమయం లేదనుకునే వారు..టొమాటో ముక్కకు బ్రౌన్‌షుగర్‌ని అద్ది రుద్దుకోవాలి. ఇలా రెండు మూడు నిమిషాలు సవ్య, అపసవ్య దిశల్లో మృదువుగా చేస్తేచాలు. నీటితో శుభ్రం చేసుకుని చూస్తే.. టాన్ తగ్గి చర్మం వన్నెలీనుతుంది.

**మచ్చలు తొలగిస్తుంది..** బ్రౌన్‌షుగర్ చర్మ ఛాయని మెరుగు పరుస్తుంది. మచ్చలు పోయేలా చేస్తుంది. నువ్వుల నూనెలో చెంచా బ్రౌన్‌షుగర్‌ని కలిపి రాసుకోవాలి. ఆపై మృదువుగా కనీసం పది నిమిషాలైనా రుద్దాలి. ఇలా ఓ 15 రోజులు క్రమం తప్పక చేస్తే మంచి ఫలితం ఉంటుంది. మొటిమలు కూడా తగ్గుతాయి. ❒

# వీటితో కేన్సర్ దూరం





ఉల్లిగడ్డలు, అరటి, వెల్లుల్లి వంటి ప్రీబయాటిక్స్‌తో కేన్సర్ పెరుగుదలను నిరోధించవచ్చని తాజా అధ్యయనం వెల్లడించింది. ఎలుకలపై చేసిన ప్రయోగంలో పై పదార్థాల కారణంగా ప్రీబయాటిక్స్ వల్ల వ్యాధి నిరోధక వ్యవస్థను బలోపేతం అయిన విషయాన్ని పరిశోధకులు గుర్తించారు. శరీరంలోని కేన్సర్ కణాల పురోగతిని ఇవి నియంత్రించినట్టు కనుగొన్నారు. కణితి నిరోధక ఇమ్యూనిటీని పెంచడం ద్వారా ప్రీబయాటిక్స్ క్యేన్సర్ వృద్ధిని అడ్డుకుంటాయని తొలిసారిగా పై పదార్థాలను చేర్చుకోవడం వల్ల శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని వారు అంటున్నారు. ఇక ప్రీబయాటిక్స్ జీర్ణవ్యవస్థలో మంచి బాక్టీరియాకు దోహదకారిగా ఉంటాయని ఎముకల బలం పుంజుకునేందుకు అవసరమైన కాల్షియమ్‌ను శరీరం సంగ్రహించేందుకు అనుకూలంగానూ పనిచే స్తాయని కూడా వారంటున్నారు. ❑

# ప్రొటీన్ కోసం గుడ్డే తినాలా?

గుడ్డు ప్రొటీన్ల సమ్మిళితం, మరి చాలా మందికి గుడ్డు వాసనే పడదు. వారేం తినాలి? గుడ్డును మించిన పోషకాలు నిండిన ఆహారపదార్థాలెన్నో మన చుట్టూ ఉన్నాయి.

**సోయాబీన్:** శాచురేటెడె కొవ్వు శాతం తక్కువగా ఉంటుంది వీటిలో. విటమిన్ సి, ప్రొటీన్, ఫోలేట్ అధికంగా లభస్తాయి. ఒక కప్పు వండిన సోయాబీన్‌తో మీరు 28 గ్రాముల ప్రొటీన్ పొందవచ్చు.

**గుమ్మడి గింజలు :** చాలా మంది వీటిని చిన్నచూపు చూస్తారు కానీ.. వీటిలో పుష్కలంగా ప్రొటీన్ ఉంటుంది. కేవలం 30 గ్రాము గింజలు తింటే చాలు 9 గ్రాముల ప్రొటీన్ అందుతుంది.



**వేరుశనగ గింజలు :** ఫోలిక్ ఆమ్లం, విటమిన్ ఇ పుష్కలంగా ఉంటాయి. గుప్పెడు గింజలు తింటే 7 గ్రాముల ప్రొటీన్ లభిస్తుంది.

**శనగలు :** ఒక కప్పు ఉడకబెట్టిన శనగలను తింటే 12 గ్రాముల ప్రొటీన్ శరీరానికి అందుతుంది. వీటితో ఇనుము, ఫాస్ఫేట్, కాల్షియం, మెగ్నిసియం, జింక్, విటమిన్-కె కూడా లభిస్తాయి. ❑

# తామర కాడలతో పకోడీలు!



వాతావరణం కాస్త చల్లబడిందంటే చాలు. వెంటనే ఆలూనో, మిర్చీనో, సెనగపిండిలో ముంచి బజ్జీలో, పకోడీలో వేస్తాం, ఉత్తరాదిన మాత్రం ఇలాంటి సందర్భాల్లో వేయించిన కమల్‌కక్‌డీని ఇష్టంగా తింటారు. అదేంటి అనుకుంటున్నారా? తామరపూల కాడలు ఉంటాయిగా.. అవే ఈ కమల్‌కక్‌డీలు. వీటిని సన్నని స్లైసుల్లా తరిగి చిప్స్‌లా వేయించుకుంటారు. లేదంటే సెనగపిండిలో ముంచి బజ్జీల్లా వేస్తారు. పోషకాలు పుష్కలంగా ఉండే వీటితో చాలా మంది పచ్చళ్లు పెట్టుకోవడం, కూరలు వండుకోవడం సాధారణం అక్కడ. కశ్మీర్, పంజాబ్ ప్రాంతాల ప్రత్యేకం ఈ వంట. ❒



### తండ్రి కట్టించిన స్టేడియంలోనే

# అభిమన్యు సెంచరీ

**డెహ్రాడూన్:** క్రికెట్‌పై ఉన్న వీరాభిమానంతో తన సొంతసొమ్ముతో భూమిని కొని క్రికెట్ అకాడమి స్టేడియం కట్టించి తన అభిమానం చాటుకున్నాడు యువ క్రికెటర్ అభిమన్యు ఈశ్వరన్‌తండ్రి రంగనాథన్‌పరమేశ్వరన్. అంతే కాకుండా తర్వాత జన్మించిన తన కొడుక్కి స్టేడియంపేరు అభిమన్యు పేరునే పెట్టుకున్నాడు. తీరా తండ్రి కట్టించిన స్టేడియంలోనే రంజీమ్యాచ్ ఆడి సెంచరీచేసి తండ్రిపేరు నిలబెట్టాడు. తమిళనాడుకు చెందిన రంగనాథన్ ఛార్టర్డ్ అకౌంటెంట్. క్రికెట్ తాను ఆడలేకపోయినా కొడుకును తీర్చిదిద్దాలని భావించి తానే సొంతంగా అకాడమీ, స్టేడియంలు నిర్మించారు. అదేస్టేడియంలో రంజీ ఆడేస్థాయికి అభిమన్యు ఎదిగాడు. బెంగాల్ రంజీ జట్టులోకీలకభూమిడుగా మారాడు.



బంగ్లాదేశ్‌తో వన్డేసిరీస్ ఆడకముందే ఇండియా ఏ తరపున బంగ్లాలోపర్యటించాడు. రెండుసెంచరీలుచేసి సత్తాచూపించాడు. బెంగాల్‌తరపున రంజీ ఆడుతున్న అభిమన్యు ఉత్తరాఖండ్ మ్యాచ్‌లో సెంచరీచేసాడు. తాను కట్టించిన స్టేడియంలో తన కొడుకు సెంచరీ చేయడం రంగనాథన్‌కు ఎంతో ఆనందం కలిగించింది. అభిమన్యు పుట్టిపెరిగింది డెహ్రాడూన్‌లో. పదేళ్ల వయసులోనే క్రికెటర్‌గా రాణించడానికి కోల్‌కత్తాకు మకాం మార్చాడు. తర్వాత అభిమన్యును అండదండలందించి తీర్చిదిద్దాడు. తనపేరిటనిర్మించిన స్టేడియంలోసెంచరీ చేయడం ఒక్కటేకాదు అభిమన్యు ఫ్యామిలీ ఫ్రెండ్ ప్రభుజీత్‌సింగ్ మ్యాచ్‌కు ఒక్కరోజు ముందే గుండెపోటుతో చనిపోయాడు. సింగ్‌ను అభిమన్యు మామా అని పిలుస్తాడు. తన స్నేహితుడి అంత్యక్రియలరోజే సెంచరీచేసిన కొడుకు ఈ సెంచరీని తన మామూకి అంకితం ఇచ్చాడని రంగనాథన్ తెలిపాడు. మొత్తంగా తాను సాకారంచేసుకోలేని కలను తన కొడుకురూపంలో నెరవేర్చుకునేందుకు ఏకంగా కోట్లు ఖర్చుపెట్టిన తండ్రిగా రంగనాథన్ పేరు ఇపుడు వైరల్ అవుతోంది.



చివరి బంతికి శుభ్‌మన్‌గిల్ పెవిలియన్‌చేర్చాడు. తర్వాత బంతికే రాహుల్‌త్రిపాఠి 8ని మధుశంక ఔటేసేయడంతో భారత్ 21పరుగులకే మూడు వికెట్లు నష్టపోయింది. ఈ దశలో హార్దిక్ పాండ్య (12) సూర్యకుమార్ యాదవ్‌తోకలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దేప్రయత్నంచేసాడు. కానీ ఐదో ఓవర్‌లో కీపర్‌కు క్యాచ్ ఇచ్చి హార్దిక్ ఔట్ అయ్యాడు. దీనితో పవర్‌ప్లే ముగిసేనాటికి భారత్ 39 పరుగులకే నాలుగు వికెట్లుకోల్పోయి కష్టాల్లోపడింది. దీపక్ హుడా 12 బంతుల్లో 9 మాత్రమేచేయగలిగాడు. సగానికిపైగా వికెట్లను 9.1 ఓవర్లకే నష్టపోయింది. ఈదశలో అక్షర్‌పటేల్, సూర్యకుమార్ యాదవ్ శ్రీలంకబౌలర్లపై ఎదురుదాడికి దిగారు. అక్షర్‌పటేల్ సిక్సర్లతోనే చీల్చేసాడు. హసరంగవేసిన ఇన్నింగ్స్ 14వ ఓవర్‌లో అక్షర్‌పటేల్ హ్యాట్రిక్‌సిక్స్ బాదాడు.

# రెండో టి20లో పోరాడి ఓడిన భారత్

## 17 పరుగుల తేడాతో శ్రీలంక గెలుపు

**పూణె:** శ్రీలంకతో జరిగిన రెండో వన్డేలో భారత్ చివరివరకూ పోరాడి ఓడింది. దీనితో టి20 మూడుమ్యాచ్‌ల సిరీస్ సమం అయింది. గురువారం పూణె మ్యాచ్‌లో 207 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 190 పరుగులకే పరిమితం అయింది. ఒకదశలో 9.1ఓవర్లలో 57 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిన టీమిండియాను అక్షర్‌పటేల్ 31 బంతుల్లో 65, సూర్యకుమార్ యాదవ్ 36 బంతుల్లో 51 పరుగులతో ఆదుకున్నారు. లంక బౌలర్లపై ఎదురుదాడికి దిగిన వీరిద్దరూ 40 బంతుల్లోనే 91 పరుగులుజోడించడంతో భారత్‌రేసులోకి వచ్చింది. సూర్య ఔట్ అయ్యే సమయానికి భారత్ 15.5 ఓవర్లలో 148/6తో నిలిచింది. యువ ఆటగాడు శివమ్‌మావి 18వ ఓవర్‌లో 6.4.6బాదడంతో చివరి రెండు ఓవర్లలో భారత్ విజయానికి 33 పరుగులు అవసరం అయ్యాయి. 19వ ఓవర్‌లో రజిత 12 పరుగులు ఇవ్వడంతో చివరి ఓవర్‌లో టీమిండియా విజయానికి 21 పరుగులు అవసరం అయ్యాయి. 19 ఓవర్లు ముగిసేసరికే భారత్‌తోపాటు లంక కూడా 186/6గా నిలిచింది. చివరి ఓవర్‌లో అక్షర్‌పటేల్ సిక్సర్‌కు యత్నించి ఔటవ్వడంతో భారత్ విజయానికి 17 పరుగుల దూరంలో నిలిచింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు పేలవ ఆరంభం లభించింది. ఇన్నింగ్స్ రెండో ఓవర్ తొలి బంతికే ఇషాన్‌కిషన్‌ను ఔటేచేసిన కసున్‌రజిత

సూర్యకుమార్ యాదవ్‌కూడా ఓ సిక్స్ బాదడంతో ఆఓవర్‌లో 26 పరుగులువచ్చాయి. ఆదే దూకుడు సాగించిన అక్షర్ 20 బంతుల్లోనే అర్ధసెంచరీపూర్తిచేసుకున్నాడు. దీంతో 11:15 ఓవర్లమధ్యభారత్ 75 పరుగులురాబట్టడంతో మ్యాచ్ ఆసక్తిని పెంచింది. మరో ఎండ్‌లో బ్యాటింగ్‌చేసిన సూర్యకూడా అక్షర్‌తోపాటు దూకుడుపెంచాడు. 15.1 ఓవర్‌లో సిక్స్‌బాది 33 బంతుల్లో అర్ధసెంచరీపూర్తిచేసాడు. అదే ఓవర్‌లో మరోసిక్స్‌కు యత్నించి ఔట్ అయ్యాడు. సూర్యస్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన శివమ్‌మావి 26 పరుగులుచేసాడు. దీనితో చివరి ఓవర్‌వరకూ భారత్ పోరాడింది. టాస్‌ఓడి ముందు బ్యాటింగ్‌చేసిన శ్రీలంక 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 206 పరుగులుచేసింది. ఓపెనర్లు నిస్సంక, కుశాల్‌మెండిస్‌లు 52 తొలివికెట్‌కు 8.1 ఓవర్లలోనే 80 పరుగులుచేసారు. మెండిస్‌ను ఔటేచేసిన చాహల్‌భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. కాసేపటికే రాజపక్సేను ఉమ్రాన్ బౌల్డ్‌చేసాడు. ధనంజయ డిసిల్వా నిరాశపరిచాడు. కాని అసలంక 19 బంతుల్లో 37 పరుగులుచేసి దూకుడుగా ఆడాడు. చివరిలో కెప్టెన్ షనక 22 బంతుల్లో 56 నాటౌట్‌గా నిలిచాడు. దీనితో శ్రీలంక 200 పరుగుల దాటేసింది. షనక విధ్వంసంతో చివరి మూడు ఓవర్లలోనే లంక 59 పరుగులురాబట్టింది. 2010 జనవరి తర్వాత శ్రీలంక భారత్‌పై టి20ల్లో 200కిపైగా పరుగులుచేయడం ఇదే తొలిసారి. ఈ మ్యాచ్‌లో భారత బౌలర్లు ఏడు నోబాల్స్‌వేయడం పెద్దమైనస్‌గా నిలిచింది.

# రెండేళ్ల 'ఆసియాకప్' క్యాలెండర్

## ప్రణాళిక విడుదల చేసిన ఎసిసి ఛైర్మన్ జైషా



**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్ 2021లో భారత్‌పాక్ మధ్య జరిగిన హై ఓల్టేజి మ్యాచ్‌టోర్నీ మొత్తానికి హైలైట్‌గా నిలిచింది. చివరిలో విరాట్‌కోహ్లీకొట్టిన రెండు సిక్స్‌లను క్రికెట్ అభిమానులు ఎవ్వరూ మరిచిపోలేరు. టీమిండియా ప్రపంచకప్ ఫైనల్‌చేరితే మరోసారి భారత్‌పాక్‌పోరును చూడవచ్చని ఆశించిన అభిమానులకు నిరాశే ఎదురయింది. ఈ ఏడాది మరోసారి దాయాదులమధ్య మ్యాచ్ జరుగనున్నది. 2023 సెప్టెంబరులో ఆసియాకప్ నిర్వహణకు అంతా సిద్ధంచేస్తున్నారు. 50 ఓవర్ల ఫార్మాట్‌లో టోర్నీ ఉంటుందని ఎసియన్ క్రికెట్ కౌన్సిల్‌ప్రకటించింది. ఈ టోర్నీ తేదీలను ప్రకటించాల్సి ఉండగా మ్యాచ్‌లను ఎక్కడ నిర్వహిస్తారనే విషయంలో ఇంకా స్పష్టత రాలేదు. లవాస్తవానికి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉండగా ఇరుదేశాలమధ్య ఉద్రిక్తతలనేపథ్యంలో పాక్‌లో ఆడేందుకు బిసిసిఐ సుముఖంగా లేదు. దీనితో ఆసియాకప్‌ను తటస్థ వేదికకకు మార్చే అవకాశం ఉంది. అసలు విషయం ఏంటంటే ఆసియాకప్ 2023లో భారత్, పాకిస్థాన్‌లు ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. అంటే మరోసారి దాయాదుల సమరం ఖాయం. ఇరుజట్లు సెమీస్‌లో మరోసారి పోటీపడతాయి. కుదిరితే ఫైనల్‌లోనూ ఇరుజట్లు పోటీపడే ఛాన్స్ ఉంది. తర్వాత వన్డే వరల్డ్‌కప్‌లోనూ దాయాదుల మధ్యపోరు జరుగుతుంది. ఈఏడాది భారత్ పాకిస్థాన్‌లు కనీసం రెండుసార్లు గరిష్ఠంగా ఐదారుసార్లు ముఖాముఖీ తలపడుతున్నాయి. రెండుగ్రూపులుగా తలపడతాయి. భారత్ పాక్‌తోపాటు క్వాలిఫయర్ వన్ నఒకగ్రూప్‌లో ఉండగా డిఫెండింగ్ ఛాంపియన్ శ్రీలంక బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌లు మరోగ్రూపులో ఉన్నాయి. ఆసియాకప్ 2023లో 13 మ్యాచ్‌లుంటాయి. ఇందుకు సంబంధించి రెండేళ్ల క్యాలెండర్‌ను ఎసిసి అధ్యక్షుడు జైషా విడుదలచేసారు. పురుషుల ఛాలెంజర్స్ కప్‌తో 2023 ప్రారంభం అవుతుంది. ఇందులో పది జట్లు పాల్గొంటాయి. వాటిలో ఎనిమిది జట్లు బహ్రెయిన్, సౌదీ అరేబియా, భూటాన్, చైనా మైన్మార్, మాల్దీవులు, థాయిలాండ్, ఇరాన్‌లుకాగా మరో రెండు జట్లను ప్రకటించాల్సి ఉంటుంది. మార్చినెలలో పురుషుల అండర్16 రీజినల్‌టోర్నమెంట్ జరుగుతుంది. వీటిలో ఎనిమిది జట్లు ఉంటాయి. తర్వాత పురుషుల ప్రీమియర్‌కప్‌నిర్వహిస్తారు. జూన్‌లో వమిళల టి20 ఎమర్జింగ్‌టీమ్‌ల ఆసియకప్‌నిర్వహిస్తారు. ఇందులో ఇండియా ఎ, పాకిస్థాన్ ఎ, థాయిలాండ్, హాంకాంగ్, శ్రీలంక, బంగ్లాదేశ్, యుఎఇ, మలేసియా జట్లు ఉంటాయి. తర్వాల పురుషుల ఎమర్జింగ్ టీమ్స్‌లో ఆసియాకప్ గ్రూప్‌లో భారత్‌ఎ, పాకిస్థాన్ ఎ, శ్రీలంక ఎ, క్వాలిఫయర్ వన్‌లు ఉంటాయి. రెండోగ్రూపులో ఆఫ్ఘనిస్తాన్‌ఎ, బంగ్లాదేశ్‌ఎ, క్వాలిఫర్2, క్వాలిఫయర్3లు ఉంటాయి. ఆసియాకప్‌లో భారత్ పాకిస్థాన్‌తోపాటు ప్రీమియర్‌కప్‌లో తొలిస్థానంలో నిలిచిన జట్టు ఒకగ్రూపులో ఉంటాయి. 2024 సెప్టెంబరులో మహిళల టి20 ఆసియాకప్, అక్టోబరులో పురుషుల అండర్19 ఆసియాకప్‌లుంటాయి.

# వార్నర్‌కు ఢిల్లీ కేపిటల్స్ కెప్టెన్సీ!



**న్యూఢిల్లీ:** రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి ముంబయి ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ రిషబ్‌పంత్‌స్థానంలో ఆస్ట్రేలియా స్టార్‌క్రికెటర్ డేవిడ్ వార్నర్‌కు అవకాశాలు మెండుగా ఉన్నాయి. కెప్టెన్సీ ప్రతిపాదనను ఢిల్లీ ఫ్రాంఛైజీ వార్నర్‌ముందుంచబోతున్నట్లు ప్రచారం. సన్‌రైజర్స్‌కు కెప్టెన్‌గా పనిచేసిన వార్నర్‌కు కెప్టెన్సీ అనుభవం ఉంది. ఆజట్టుకు ఐపిఎల్‌ట్రోఫీనికూడా తెచ్చాడు. దీనితో ఆతడికే నాయకత్వం అప్పగించేందుకు నిర్ణయించింది. 2015 నుంచి 2017వరకూ సన్‌రైజర్స్ కెప్టెన్‌గా వ్యవహరించిన డేవిడ్ వార్నర్ బాల్ ట్యాంపరింగ్‌వివాదంకారణంగా 2018లో ఐపిఎల్‌కుదూరం అయ్యాడు. 2019, 2018 సీజన్లలో కేన్ విలియమ్సన్ సన్‌రైజర్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. 2020లో తిరిగి వార్నర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగించిన ఆరెంజ్ ఆర్మీ 2021 సీజన్‌మధ్యలో ఆతడిని కెప్టెన్సీనుంచి తప్పించింది. రెండో భాగంలో తుదిజట్టులోనూ ఆతడికి చోటు దక్కలేదు. కేన్‌విలియమ్సన్; ఉమ్రాన్‌మాలిక్, అబ్దుల్‌సమద్‌లను రిటైన్‌చేసుకున్న వార్నర్‌ను వేలానికి వదిలేసింది. దీనితో ఢిల్లీకేపిటల్స్ ఆతడిని కొనుగోలుచేసింది. పంత్ ఈ సీజన్‌కు దూరం అయితే ఢిల్లీకేపిటల్స్‌కు పెద్దదెబ్బే. పంత్‌కెప్టెన్‌మాత్రమే కాదు. ఫస్ట్‌ఛాయిస్ వికెట్‌కీపర్ కూడా. మిడిలార్డర్‌లో పంత్‌లాంటి ఆటగాడు అవసరమని ఢిల్లీకేపిటల్స్ భావిస్తోంది. జట్టులో సమతూకంకోసం సర్ఫరాజ్‌ఖాన్‌ను వికెట్‌కీపర్‌గా వ్యవహరించాలని నిర్ణయించే ఛాన్స్ ఉంది. ఇంగ్లండ్ ఆటగాడు ఫిల్‌సాల్ట్‌కూడా జట్టులో ఉన్నాడు. కానీ గరిష్ఠంగా నలుగురు విదేశీయులుమాత్రమే 11 ప్లేయర్స్‌లో ఉండాలన్న నిబంధన కారణంగా తుదిజట్టులోకి తీసుకోడం సాధ్యంకాదు. జట్టుకాంబినేషన్‌కోసం సర్ఫరాజ్‌ఖాన్‌కు కీపర్‌బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉంది. జట్టుప్రస్తుతం దేశీయ వికెట్‌కీపర్ లేదా బలమైన బ్యాటర్‌కోసంచూస్తోందని డిసి యాజమాన్యంనుంచే వినిపిస్తోంది. ఇక ఢిల్లీకేపిటల్స్‌లో డేవిడ్‌వార్నర్, అన్రిచ్‌నోకియా, మిచెల్‌మార్ష్‌లున్నారు. ముస్తాఫిజుర్ రెహ్మాన్, రోవ్‌మన్‌పావెల్‌సైతం ఆకట్టుకుంటున్నారు. దీనితో సాల్ట్‌కు తుది జట్టులోరావాలంటే ఇతరుల ఫామ్‌పై ఆధారపడి ఉంటుంది.

# సిడ్నీగ్రౌండ్‌లో మహిళాక్రికెటర్ విగ్రహం ఆవిష్కరణ



**సిడ్నీ:** ప్రపంచ ప్రఖ్యాత సిడ్నీ క్రికెట్‌గ్రౌండ్ (ఎస్‌సిజి)లో ఒక మహిళా క్రికెటర్ నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటుచేసి ఆమెపై అభిమానులు తమ అభిమానం చాటుకున్నారు. ఆస్ట్రేలియా మాజీ సారథి, జట్టుకు రెండుప్రపంచకప్‌లు అందించిన బెలిండా క్లార్క్ విగ్రహాన్ని ఎస్‌సిజిలో గురువారం ఆవిష్కరించారు. ప్రస్తుతం ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా జట్లమధ్య టెస్టుమ్యాచ్‌జరుగుతోంది. ఈ మ్యాచ్‌రెండోరోజు ఆటమొదలవడానికిముందే ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆస్ట్రేలియా తరపున ఎన్నో మరపురాని ఇన్నింగ్స్ ఆడిన బెలిండా 1997, 2005లో ఆ జట్టుకు ప్రపంచకప్‌లు అందించింది. మహిళల క్రికెట్‌లో మొట్టమొదటి డబుల్‌సెంచరీ సాధించిన క్రికెటర్‌కూడా ఆమే. అందుకే ఆమెను గౌరవించాలని 2021లోనే అనుకున్నారట. అప్పుడే ఎస్‌సిజిలోప్రముఖ క్రికెటర్ విగ్రహం ఏర్పాటుచేస్తామనిప్రకటించారు. ముందురోజువరకూ ఆ విగ్రహం ఎవరిదన్న అంశం వెల్లడికాలేదు. ఇప్పటివరకూ 73 మంది పురుష క్రికెటర్ల విగ్రహాలు ఏర్పాటుచేసారు. బెలిండా విగ్రహంతో మొట్టమొదటిసారి ఆసీస్‌లో మహిళా క్రికెటర్లకు గౌరవం దక్కింది. ఆసీస్‌గ్రౌండ్‌లో ఫ్రెడ్ స్పోఫోర్త్, రిచీ బెనాడ్; స్టాన్ మెక్‌కేబ్, స్టీవ్ తదితరుల విగ్రహాల సరసన బెలిండా విగ్రహం ఏర్పాటుచేసారు. క్రికెట్ ఆస్ట్రేలియా చీఫ్ నిక్‌హాక్లీ మాట్లాడుతూ అరుదైన ఘట్టంగా వెల్లడించారు. ప్రస్తుతంతరం ఆటతీరుకు ఆమె స్ఫూర్తిని రగిలిస్తారని ఆశాభావం వ్యక్తంచేసారు.

# ఈక్విటీ సూచీలపై ఫెడ్‌రిజర్వు ఎఫెక్ట్

## రెండోరోజూ సెన్సెక్స్, నిఫ్టీలకు నష్టాలే

**ముంబై, జనవరి 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిసాయి. గురువారం ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి మళ్లాయి. చివరి గంటలో కొంత కోలుకున్నప్పటికీ లాభాల్లోకి మాత్రం రాలేకపోయాయి. ద్రవ్యోల్బణం తగ్గే వరకు రేట్లపెంపు కొనసాగుతుందని అమెరికా ఫెడరల్ రిజర్వ్ చేసిన ప్రకటన మార్కెట్లకు ప్రతికూలంగా మారింది. మరోవైపు బజాజ్ జంట షేర్లు, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ వంటి దిగ్గజ షేర్లు భారీగా నష్టపోవడం సూచీల సెంటిమెంటును దెబ్బ తీసింది. చివరికి సెన్సెక్స్ 304.18 పాయింట్లు క్షీణించి 60,353.27 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 50.80 పాయింట్లు క్షీణించి 17,992.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.46 వద్ద నిలిచింది. ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా, సన్‌ఫార్మా, ఎల్‌అండ్‌టి, టాటా స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు అత్యధికంగా పుంజుకున్నాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, టైటాన్ కంపెనీ, యాక్సిస్ బ్యాంకు, విప్రో, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టపోయాయి. జనరల్ అటామిక్స్‌తో భారత్ ఫోర్జ్ నాన్-బైండింగ్ అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకొంది. దీంతో భారత్ ఫోర్జ్ షేర్లు గురువారం 1.54శాతం పెరిగి రూ.874 వద్ద నిలిచింది. లిఖితాఇన్‌ఫ్రాకు రూ.457.39 కోట్లు విలువ చేసే ఆర్డర్ అందిన నేపథ్యంలో కంపెనీ షేరు గురువారం ఇంట్రాడేలో 5శాతం పుంజుకుంది. చివరికి 3.57 శాతం పెరిగి రూ.242.50 వద్ద నిలిచింది. న్యూట్రిషన్‌ల్యాబ్‌లో 19.8 శాతం వాటాల కొనుగోలును హిందుస్థాన్ యూనిలీవర్ పూర్తిచేసింది. దీంతో కంపెనీ షేరు రూ.30 పెరిగి రూ.2566.85 వద్ద నిలిచింది.



# అంబానీ ఆధిపత్యానికి అదానీ చెక్..రివర్స్ గేర్ ప్లాన్

**ముంబై, జనవరి 5:** కొత్త సంవత్సరం అంబానీకి ఝలక్ ఇచ్చే పనిలో పడ్డారు అదానీ. దీనికి తోడు ఈ రెండు వ్యాపార సామ్రాజ్యాలు డబుల్ ఇంజిన్ స్పీడ్‌తో తమ వ్యాపార విస్తరణ ప్రణాళికలను రచిస్తున్నాయి. అలా కొన్ని రంగంలో రెండు నేరుగా పోటీపడాల్సి వస్తోంది. ఈ సారి అదానీ వేస్తున్న రివర్స్‌గేర్ ప్లాన్ మాత్రం అంబానీకి పెద్ద షాక్ అనే చెప్పుకోవాలి. 5జి స్పెక్ట్రమ్ వేలంలో అదానీ గ్రూప్ పాల్గొన్న విషయం విదితమే. అప్పట్లో ఆయన కూడా టెలికం రంగంలోకి అడుగుపెట్టడానికి ఈ చర్యకు పాల్పడ్డారని అందరూ భావించారు. అయితే వీటికి చెక్ పెడుతూ తమ కంపెనీల అవసరాల కోసమే కొనుగోలు చేస్తున్నట్లు అదానీ గ్రూప్ వివరణ ఇచ్చింది. అయితే కంపెనీ మాత్రం దేశంలో టెలికం వ్యాపారాన్ని ప్రారంభించడానికి వీలైన లైసెన్సును కేంద్రం నుంచి పొందింది. అయితే కొత్త సంవత్సరంలో అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ ఎంటర్‌ప్రైజ్, వినియోగదారుల మొబైల్ 5జి సేవలు, వినియోగదారు యాప్‌లను విడుదల చేయాలని యోచిస్తున్నట్లు తెలిసింది. ఈ నిర్ణయం టెలికం పరిశ్రమను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇది పూర్తిస్థాయి అమలు, విస్తరణ జరిగితే టెలికం రంగంలో మరింత వేడిని, పోటీని పెంచుతుంది. పైగా ఈ రంగంలో దాదాపుగా ఏకచత్రాధిపత్యం వహిస్తున్న అంబానీ రిలయన్స్ జియో గట్టి పోటీని ఎదుర్కోవాల్సి ఉంటుంది. గత సంవత్సరం 5జి స్పెక్ట్రమ్ వేలం సమయంలో అదానీ, రిలయన్స్ జియో తరపున సహచర బిలియనీర్ ముఖేష్ అంబానీ ముఖాముఖీ తలపడ్డారు. అయితే ప్రస్తుతం మారుతున్న పరిస్థితులపై అంతర్జాతీయ రేటింగ్ సంస్థ గోల్డ్‌మన్ సాచ్ స్పందించింది. అదానీ టెలికం రంగంలోకి రారనే వాదనలపై సందేహాన్ని వ్యక్తం చేశారు. వినియోగదారు మొబైల్ సేవల్లోకి అదానీ ప్రవేశానికి ఇది తలుపులు తెరుస్తుందని తెలిపింది. కేవలం 5జి సేవలతో కొత్త నెట్‌వర్క్‌ను ప్రారంభించడం అదానీకి లాభదాయకంగా ఉండదని, ప్రస్తుతం 5జి సాంకేతిక టెలికం సేవలను ప్రజలకు చేరువ చేయడంలో అంబానీ జియో తలమునకలై ఉంది. పైగా అధిక విలువైన 5జి సేవలను అందించడానికి కంపెనీలు సిద్ధంగా ఉన్నా, అందుకు అవసరమైన కస్టమర్లకు పొందడంలో జియోతో సహా అన్ని టెలికం కంపెనీలు కష్టపడుతున్నాయి. ప్రస్తుతం అదానీ గ్రూప్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ సాంకేతికతలపై భారీగా పెట్టుబడులు పెడుతోంది. దీనికి తోడు ఇండస్ట్రియల్ క్లౌడ్ సామర్థ్యాలను నిర్మించడానికి డేటా సెంటర్లను విస్తరించాలని ప్రణాళికలు వేసింది.



# వాణిజ్యం

## ఉద్యోగార్థులకు బైడెన్ ప్రభుత్వం షాక్

**వాషింగ్టన్, జనవరి 5:** అమెరికాలో ఉద్యోగాలు చేయాలనుకునే వారికి బైడెన్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. హెచ్1బి, ఎల్1ఎ, ఎల్1బి వంటి నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాల పిటిషన్లు, అప్లికేషన్ల ఫీజులను భారీగా పెంచింది. ఈ మేరకు వీసా ఛార్జీల పెంపు ప్రతిపాదనను బైడెన్ ప్రభుత్వం విడుదల చేసింది. హెచ్1బి ప్రీ రిజిస్ట్రేషన్ ఫీజులు 10 డాలర్ల నుంచి ఏకంగా 215 డాలర్లకు పెరిగింది. హెచ్-1 వీసాలపై 460 డాలర్లుగా ఉన్న ఫీజ్‌ని 780 డాలర్లకు పెంచింది. ఇక ఎల్ వీసాల రుసుముని 460 డాలర్ల నుంచి 1,385 డాలర్లకు పెంచింది. ఇతరత్రా స్కిల్ బేస్డ్ ఉద్యోగాలు చేసే వారికి ఇచ్చే 0 కేటగిరీ వీసాలపైనా 129% మేర ఫీజు పెంచేసింది. అమెరికాలో పెట్టుబడులు పెట్టే వారికి ఇచ్చే ఈబీ-5 వీసా ఫీజును ఏకంగా 204 శాతం పెంచుతూ ప్రతిపాదించింది. పెంచిన ఫీజులపై ప్రజాభిప్రాయం కోసం 60 రోజుల గడువు ఇచ్చింది అక్కడి ప్రభుత్వం. అయితే కార్యకలాపాలు కొనసాగించాలంటే, నిర్వహణ ఖర్చులు భరించాలంటే ఈ మాత్రం ఫీజు పెంచకతప్పదని యుఎస్ సిటిజన్ షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీస్ ఏజెన్సీ పేర్కొంది. 2016 నుంచి ఈ ఛార్జీలను పెంచలేదని, చాలా రోజుల తర్వాత ధరల సమీక్ష అనంతరం ఈ ప్రతిపాదనలు చేసినట్లు ఏజెన్సీ పేర్కొంది. యుఎస్‌సిఐఎస్ కార్యకలాపాలకు అవసరమైన నిధుల్లో 96శాతం ఈ ఫీజుల ద్వారానే వస్తాయి. అయితే కరోనా కారణంగా గత మూడేళ్లలో ఈ ఆదాయం బాగా పడిపోయింది. తాజాగా ఫీజుల ప్రతిపాదన పెంపు వెనుక ఇది కూడా ఓ కారణంగా తెలుస్తోంది. పెంచిన ఫీజులన్నీ తమ ఉద్యోగులకు అమెరికాకు పెంపే కంపెనీలు, యజమాన్యాలు భరించేవే. అయితే వీసా ఫీజుల పెరుగుదలతో కంపెనీలు వాటి యజమానులు యుఎస్‌కు పంపే వారి విషయంలో ఆలోచన చేస్తాయని ఫలితంగా ఆ ఎఫెక్ట్ ఉద్యోగుల మీద పడే ఛాన్స్ ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.



# అమెజాన్‌లో 18వేల మందికి ఉద్వాసన!

**వాషింగ్టన్, జనవరి 5:** అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి, మరోవైపు ఆర్థికమాంద్యం భయాలు వెరసి కంపెనీలకు కునుకులేకుండా చేస్తోంది. దీంతో దిగ్గజ సంస్థలు కూడా లేఆఫ్‌ల మంత్రం అనుసరిస్తున్నాయి. ఇప్పటికే చాలా కంపెనీలు ఖర్చులు తగ్గించుకునే చర్యల్లో భాగంగా తమ సిబ్బందిని తగ్గించుకుంటూ పోతున్నాయి. ఈ జాబితాలో ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ కూడా చేరింది. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలు, కంపెనీ నష్టాలను తగ్గించుకునేందుకు సంస్థలోని 18వేల మది ఉద్యోగులను తొలగించనున్నట్లు అమెజాన్ ప్రకటించింది. గతంలో కూడా ఈ దిగ్గజ ఇ-కామర్స్ సంస్థ ఉద్యోగులను ఇంటికి సాగనంపిన సంగతి విదితమే. ఉద్యోగుల తొలగింపులు ఉంటాయని మేము నవంబర్‌లోనే ప్రకటించాము. ప్రస్తుతం 18వేల సిబ్బందిని తొలగించాలని ప్లాన్ చేస్తున్నామని సిఇఒ ఆండీ జాస్సీ ఒక ప్రకటనలో తెలిపారు. జాస్సీ మాట్లాడుతూ, ఈ ఉద్యోగాల తొలగింపు చాలా మందిని ప్రభావితం చేస్తాయని తెలుసు, కానీ కంపెనీ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ లేఆఫ్‌లు వల్ల ప్రభావితమైన వారికి సపోర్ట్ ఇచ్చేందుకు కంపెనీ సహకరిస్తుందన్నారు. వారి చెల్లింపులు, ఆరోగ్య బీమా ప్రయోజనాలు, వేరే కంపెనీలో ఉద్యోగం కోసం కావాల్సిన సపోర్ట్ వంటి ప్యాకేజీలను అందిస్తున్నామని చెప్పారు.

# బిర్యానీని టిఫిన్‌గా పేర్కొన్న చాట్‌జిపిటి..

## నాదెళ్ల అభ్యంతరంతో సారీ!

**బెంగళూరు, జనవరి 5:** కృత్రిమ మేధతో చాట్‌బాట్ చాట్‌జిపిటి మరోసారి వార్తల్లోకెక్కింది. మైక్రోసాఫ్ట్ సిఇఒ, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ సత్య నాదెళ్ల అడిగిన ఓ ప్రశ్నకు తప్పున సమాచారం ఇవ్వడం, దానిపట్ల ఆయన అభ్యంతరం చెప్పడంతో చివరికి సారీ చెప్పింది. అయితే చాట్‌జిపిటితో సంభాషణలో భాగంగా నాదెళ్ల దక్షిణ భారత్‌కు చెందిన ప్రముఖ అల్పాహారం గురించి ప్రశ్నించగా, ఇడ్లీ, దోశ వంటి పదార్థాలను చూపిస్తుందని ఆయన భావించారు. అయితే చాట్‌జిపిటి అనూహ్యంగా బిర్యానీని టిఫిన్గఆ పేర్కొనడంతో నాదెళ్ల అవాక్కయ్యారు. బిర్యానీని టిఫిన్‌గా పేర్కొనడం ద్వారా హైదరాబాద్‌కు చెందిన తన తెలివితేటలను అవమానించొద్దంటూ చాట్‌జిపిటికి నాదెళ్ల సూచించారు. ఆ తర్వాత ఈ విషయమై చాట్‌జిపిటి తనకు సారీ చెప్పినట్లు తెలిపారు. అనంతరం తన సంభాషణను కొనసాగించారు. ప్రస్తుతం భారత్ పర్యటనలో ఉన్న నాదెళ్ల బెంగళూరులో నిర్వహించిన టెక్నాలజీ సమ్మిట్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎఐ, క్లౌడ్‌పై మాట్లాడుతూ చాట్‌జిపిటిని ప్రస్తావించారు. భారత్‌లో పెట్టుబడులకు మైక్రోసాఫ్ట్ కట్టుబడి ఉందని తెలిపారు.



**న్యూఢిల్లీ, జనవరి 5:** రాబోయే మూడేళ్లలో భారత టైర్ల పరిశ్రమ రూ.లక్షల కోట్ల టర్నోవర్‌ను అధిగమిస్తుందని, ఇటీవల పరిశ్రమకు అందించిన కొత్త సామర్థ్యాల ద్వారా ఇది సాధ్యమవుతుందని ఆటోమోటివ్ టైర్ మానుఫాక్చరర్స్ అసోసియేషన్ తెలిపింది. గత మూడేళ్ల కాలంలో పరిశ్రమ రూ.35వేల కోట్ల పెట్టుబడులు పెట్టింది.

# రూ.లక్ష కోట్లకు టైర్ల పరిశ్రమ టర్నోవర్



రాబోయే సంవత్సరాల్లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందనున్న ఆర్థిక వ్యవస్థలో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు పరిశ్రమ కొత్త సామర్థ్యాలను జోడించనున్నట్లు పరిశ్రమ అసోసియేషన్ వెల్లడించింది. దేశంలో పుంజుకుంటున్న ఆర్థిక కార్యకలాపాలు, మౌలిక సదుపాయాల ద్వారా డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని ఎటిఎంఎ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో పరిశ్రమ ప్రస్తుతం ఉన్న రూ.75 వేల కోట్ల టర్నోవర్ నుంచి మూడేళ్లలో రూ.లక్షల కోట్లకు చేరుకుంటుందని ఎటిఎంఎ చైర్మన్ సతీశ్ శర్మ అన్నారు. దేశీయ వాహన పరిశ్రమలో ఇప్పటికే టైర్ల డిమాండ్ కరోనా ముందు స్థాయికి చేరుకుంది. ఇటీవల ఎస్‌యువి అమ్మకాలు ఊపందుకోవడంతో పరిశ్రమలో ప్రీమియమైజేషన్ వేగంగా జరుగుతోందని ఆయన వెల్లడించారు.

# ఆటోమొబైల్ రిటైల్ సేల్స్ అదుర్స్

**న్యూఢిల్లీ, జనవరి 5:** గతేడాది డిసెంబర్‌లో భారత వాహన పరిశ్రమ రిటైల్ విక్రయాలు 5శాతం క్షీణించాయని డీలర్ల సమాఖ్య ఫాడా గురువారం ప్రకటనలో తెలిపింది. యేడాదిప్రాతిపదికన మాత్రం రిటైల్ అమ్మకాలు పెరిగాయి. తాజా డేటాప్రకారం, గత నెలలో మొత్తం 16.2లక్షల యూనిట్ల అమ్మకాలు జరగ్గా, 2022 యేడాది మొత్తం అమ్మకాలు 15.28 శాతం పెరిగి 2.11 కోట్ల యూనిట్లకు చేరుకున్నాయని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్(ఫాడా) వెల్లడించింది. అంతకుముందు 2021లో మొత్తం 1.83 కోట్ల వాహనాలు విక్రయించబడ్డాయి. అయితే మొత్తం వాహనాల అమ్మకాలు కరోనా ముందు నాటి కంటే 10 శాతం తక్కువగానే ఉన్నాయని ఫాడా అధ్యక్షుడు మనీష్ రాజ్ అన్నారు. అధిక ద్రవ్యోల్బణం, యాజమాన్య ఖర్చులు పెరగడం, గ్రామీణ మార్కెట్ ఇంకా కోలుకోకపోవడం, ఈవీ అమ్మకాలు పెరగడం వల్ల 2022లో పరిశ్రమ ఎక్కువ సవాళ్లను ఎదుర్కొన్నదని ఆయన అభిప్రాయపడ్డారు. ద్విచక్ర వాహనాల రిటైల్ అమ్మకాలు 1.53 కోట్ల యూనిట్లతో 13.37 శాతం వృద్ధి చెందాయి. ప్యాసింజర్ వాహనాలు 16.35 శాతం పెరిగి 34,31,497 యూనిట్లతో ఇప్పటి వరకు అత్యధిక రిటైల్ అమ్మకాలను సాధించాయి. కమర్షియల్ వాహనాలు 31.97శాతం వృద్ధితో 8.65 లక్షల యూనిట్లు, ఈ విభాగంలో లైట్ సివి, భారీ సివి, బస్సులు, నిర్మాణ సామగ్రిత డిమాండ్‌తో పాటు ప్రభుత్వం మౌలిక రంగ అభివృద్ధికి మద్దతివ్వడంతో అధిక వృద్ధిని నమోదు చేసింది. త్రీవీలర్ వాహనాలు 71.47 శాతం పెరిగాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.